ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 50 పేజీలు: 10+4 వెల: 6.50


మానవ తప్పిదం, అవినీతి వల్లే
## మేడిగడ్డ కుంగుబాటు
**ధవళేశ్వరం ప్లాన్‌ను పరిశీలించిన నిపుణులు**

అంతా పెద్దలకు తెలిసే జరిగిందని ఎన్‌డిఎస్‌ఎ కమిటీ ముందు చెప్పిన మాజీ ఇఎన్‌సి మురళీధర రావు

7లో

## కొత్త గవర్నర్‌గా సిపి రాధాకృష్ణన్
**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన సిజె అలోక్ అరాధే**




బుధవారం రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారానంతరం నియామక పత్రాన్ని గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌కు అందజేస్తున్న హైకోర్టు సిజె అలోక్ అరాధే, చిత్రంలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం ఉదయం రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. >>2

## తొలి విడతకు నామినేషన్లు
**102 నియోజకవర్గాలలో ఏప్రిల్ 19న పోలింగ్**

**విడుదలైన నోటిఫికేషన్**



**న్యూఢిల్లీ, మార్చి 20:** సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడతలో భాగంగా 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ నియోజకవర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించేందుకు మార్చి 27 >>2

# ఇంకా అనిశ్చితిలోనే!

**కాంగ్రెస్ తుది జాబితా కోసం ఎదురుచూపు**

**4 స్థానాలే ఖరారు.. 13 చోట్ల ఎవరెవరు?**

**నాగర్ కర్నూల్‌లో మల్లు రవి వర్సెస్ సంపత్ కుమార్**

**ఆ టిక్కెట్ తనకే ఇవ్వాలని సోనియాకు సంపత్ లేఖ**



వివిధ రాష్ట్రాల ఎంపి అభ్యర్థుల ఖరారుకు బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి20:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిపేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం చేస్తున్న కసరత్తు ఇంకాపూర్తికాలేదు. గురువారం సీఈసీ మరోసారి సమావేశమై పెండింగ్‌లో ఉన్న నియోజకవర్గాల అభ్యర్థులపై తుది రూపు ఇచ్చే అవకాశం ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో ఏకాభిప్రాయం రాకపోవడంతో అభ్యర్థుల జాబితాను విడుదలను వాయిదా వేస్తూవస్తోంది. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 132మంది లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించింది. తాజాగా 8 రాష్ట్రాలకు సంబంధించి కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ల గురించి 50 మందితో కూడిన మూడో జాబితాను సిద్ధం చేసినప్పటికీ, వాటిని ఖరారు చేయడం లేదు. సిద్దమైన జాబితాలో తెలంగాణ అభ్యర్థుల పేర్లు కూడా ఉన్నప్పటికీ, అందులో 5,6 స్థానాలకే ఏకాభిప్రాయం కుదిరిందని అంటున్నారు. చేవెళ్ల-రంజిత్‌రెడ్డి, మల్కాజ్‌గిరి-సునీతా మహేందర్‌రెడ్డి, నిజామాబాద్-జీవన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్-మల్లు రవి లేదా సంతప్‌కుమార్, పెద్దపల్లి-గడ్డం వంశీ, ఆదిలాబాద్‌లో ఆదివాసీకే టికెట్ ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు సమాచారం. రిమ్స్‌లో డాక్టర్‌గా ఉన్న సుమలత పేరు దాదాపు ఒకే అయినట్లు సమాచారం. సికింద్రాబాద్ నుంచి >>2

**వైద్య, ఆరోగ్య శాఖలో 5348 పోస్టుల భర్తీకి**
## గ్రీన్ సిగ్నల్
**త్వరలో నోటిఫికేషన్**



**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య,ఆరోగ్య శాఖలో 5348 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో 1255, హెడ్‌ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్‌లో 3235 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫే ర్‌లో 575 పోస్టులు, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేష న్‌లో 11, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసి న్‌లో 34 ఉద్యోగాలు వైద్య, ఆరోగ్య శాఖలో భర్తీ కానున్నాయి. కాగా, వైద్య శాఖలో ఖాళీలను భర్తీ చేయడానికి ఆర్థిక శాఖ అనుమతి ఇస్తూ మార్చి 12న ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఉన్న 26 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 2021 అక్టోబర్ నుంచి ఖాళీగా ఉన్న 4356 పోస్టులను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయాలని ఆదేశించింది. అయితే, ఈ పోస్టుల భర్తీకి సంబంధించి ఇంకా నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంది.

**సార్వత్రిక ఎన్నికల తర్వాతే**
## ఎల్ఆర్ఎస్‌కు ఛాన్స్
2లో


## కాళేశ్వరంలో ప్రత్యామ్నాయం 'గేబియన్ బండ్'!

**కన్నెపల్లి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసే అవకాశం**

**గరిష్టంగా పడిపోతున్న నీటి నిల్వలు**

**మేడిగడ్డకు పరిష్కారం చూపకపోవడంతో సాగునీటి కోసం రైతుల పాట్లు**

**చిన్న కాళేశ్వరం- కన్నెపల్లి పంప్‌హౌజ్ మధ్య బండ్ నిర్మిస్తే ప్రాణహితకు మళ్లీ జలకళ**




**హైదరాబాద్,మార్చి 20,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో ప్రధానమైె మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి శిథిలమవడంతో తెలంగాణ వ్యాప్తంగా ఏర్పడిన కరువు ఛాయ నుంచి బయటపడేందుకు చిన్న కాళేశ్వరం పంపుహౌజ్ కన్నెపల్లి పంపుహౌజ్ మధ్య "గెబియన్" బండ్ నిర్మించి ప్రాణహిత నది జలాలు ఎల్లంపల్లికి తరలించే ప్రత్యామ్నయ అంశాలపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉంది. గోదావరినది ప్రవాహం అక్టోబర్ నుంచి క్రమంగా తగ్గిపోతుంది. ప్రాణహిత సంగమంకు ముందు గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులకు ప్రస్తుతం ఇన్‌ఫ్లోలేకపోవడంతో ఎస్సారెస్పీ మొదలు శ్రీపాద ఎల్లంపల్లి వరకు నీటి నిల్వలు పడిపోయాయి. శ్రీపాద ఎల్లంపల్లి గరిష్టసామర్థ్యం 20.17 టిఎంసి కాగా ఈ యేడాది ఫిబ్రవరి చివరి వారంలో >>2

## పంట నష్టంపై నేడు సర్వే
**అకాల వర్షం నుండి రైతులను ఆదుకుంటాం: మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల నుండి దెబ్బతిన్న ప్రతీ ఒక్క రైతును ఆదుకుంటామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హామీ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా పంట నష్టంపై ఈ నెల 21 నుండి సర్వే చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటకీ రైతుల పక్షపాతమేనన్నారు. రైతులను కష్టకాలంలో ఆదుకునేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయా కోసం ఉత్తుత్తి మాటలు, పథకాలు ప్రకటించదని చెప్పారు. సాగర్ నీళ్లు ముందటి >>2



## నాలుగో రోజు 7 గంటలు విచారణ
**లిక్కర్ స్కాంలో కవితను ప్రశ్నిస్తున్న ఇడి అధికారులు**

**అనంతరం ఆమెతో మాట్లాడిన కెటిఆర్, హరీష్**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఈడీ విచారణ బుధవారం నాడు నాలు గవ రోజుకు చేరింది. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లో కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. వెంటనే ఢిల్లీ తరలించిన ఈడీ అధికారులు మరుసటి రోజున ఈడీ కోర్టులో హాజరుపరిచి వారం రోజుల కస్టడీకి తీసుకోవడం విదితమే. ఆదివారం నుంచి కవితను ఈడీ అధికారులు విచారిస్తుండగా ఈ విచారణ ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగనుంది. కాగా నాలుగవ రోజు విచారణలో ఈడీ అధికారులు కవితనను లిక్కర్ స్కాంలో ఆప్ నేతలతో వున్న సంబంధంతో పాటు, ఇందులో చేతులుమారిన వంద కోట్ల రూపాయలకు, అక్రమాస్తులకు సంబంధించిన అంశాలపై ప్రశ్నించినట్లు సమాచారం. కాగా ఇవే ప్రశ్నలను ఈడీ అధికారులు రెండు రోజులుగా అడుతుతున్నా మళ్లీ వీటినే ప్రశ్నించడంపై కవిత అసహనం వ్యక్తం చేశారని సమాచారం. నాలుగవ రోజు కూడా సుమారు ఏడు గంటల పాటు కవితను ఈడీ అధి కారులు విచారించగా విచారణ తరువాత న్యాయవాదులతో పాటు >>2






న్యూఢిల్లీలోని భారత్ మండపంలో బుధవారం జరిగిన స్టార్ట్-ఆప్ మహాకుంభ్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ప్రధాని మోడీ, కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తదితరులు

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు

# నీటి కేటాయింపులకు యత్నం

### ట్రిబ్యునల్ తీర్పునకు 45 టిఎంసిల నీటి కేటాయింపు సంబంధంలేదంటున్న తెలంగాణ

**హైదరాబాద్, మార్చి20,ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ఇరిగేషన్ పథకం కు కృష్ణా జలవివాదల ట్రిబ్యునల్‌లతో సంబంధం లేకుండా 45 టిఎంసి నీటి కేటాయింపుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తున్నది. పట్టిసీమ,పోలవరం నుంచి గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు తరలిస్తున్నందున కృష్ణానది ఎగువన 45 టిఎంసిల నీటిని వాడుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. కెఆర్‌డబ్ల్యుటి తీర్పుతో సంబంధం లేకుండా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదటి దశ అనుమతులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖను కోరుతున్నది. 90 టిఎంసిల నికరజలాల కేటాయింపు నదిపరివాహక ప్రాంతాలకు సహజంగా ఉండే హక్కు ఆధారంగా ఎలాగు సంక్రమిస్తుందని అప్పటి వరకు గోదావరి జలాల వాడకం వల్ల ఎపికి కలిగే మిగులు జలాలు బదిలీచేయాలని సాంకేతిక అంశాన్ని తెరపైకి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. జనవరి 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రజలశక్తి మంత్రి గజేందర్ షెకావత్‌ను కలిసి పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం వల్ల నాగర్‌కర్నూల్,మహబూబ్‌నగర్,వికరాబాద్, నారాయణ్‌పేట్, రంగారెడ్డి,నల్లగొండ జిల్లాలోని 12లక్షల 30వేల ఎకరాలకు సాగునీరు, 1226గ్రామాలకు తాగునీరు లబ్ధి కలుగుతుందని ఈ ప్రాజెక్టుకు జాతీయహోదా కల్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. దీనికి కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ స్పందిస్తూ పిఆర్‌ఎల్ఐఎస్ కృష్ణాజలా వినియోగంపై ఆధారపడిన ప్రాజెక్టు కావడంతో కృష్ణాజలవివాదాల ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు ప్రస్తుతం ఆప్రాజెక్టుకు నీటి కేటాయింపులు కూడా లేవని పేర్కొంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఇంకా కొన్ని అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయి. బ్రిజెష్ ట్రిబ్యునల్ లో కేటాయించిన 811 టిఎంసి నికరన కృష్ణాజాలాలు తెలంగాణ ఎంపి పంపకానికి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో అనుమతులు లేని ప్రాజెక్టులకు నీటిని కేటాయింపులు ఉండవని పేర్కొంది. కేంద్ర జలసంఘంకు పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సమగ్ర ప్రణాళిక రిపోర్టు (డిపిఆర్) 90టిఎంసిల నీటి వినియోగం కోసం చేపట్టే నిర్మాణం సంబంధించిన అనుమతి కోసం తెలంగాణ ప్రభుత్వం గతంలోనే అభ్యర్థన పంపినది.అయినప్పటికి సబ్‌జుడీషీ పరిధిలోని అంశం పరిష్కారమయ్యాక ప్రధామంత్రి కృషి సించాయి యోజన ఎక్సెలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రామ్ అండ్ నేషనల్ ప్రాజెక్టు (పిఎంకెఎస్‌వై.ఏఐబిపి) సాయం చేస్తామని కేంద్రమంత్రి హామి ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఏపితో సంబంధం లేని రాష్ట్ర చిన్ననీటి వనరుల్లో మిగులు నీటిని తాగునీటి అవసరాలకోసం మొదటి దశ పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ఇరిగేషన్ స్కీమ్‌లో ఉపయోగించుకుంటామని ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా అవకాశం కల్పించాలని కేంద్రప్రభుత్వంకు పిఎం కె ఎస్‌వై.ఎఐబిపి ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్రప్రభుత్వ నీటి పారుదలశాఖ లేఖను రాసింది.

# ఇంకా అనిశ్చితిలోనే!

>> దానం నాగేందర్ పోటీ చేసే అవకాశం ఉంది. తాజాగా కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో కర్నాటక, తెలంగాణ,గుజరాత్, మధ్యప్రదేశ్, చండిఘడ్, సిక్కిం,వెస్ట్‌బెంగాల్,అండమాన్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల లోక్‌సభ అభ్యర్థులపై కసరత్తు చేశారు. తెలంగాణ 17లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా తొలి జాబితాలో నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. మిగతా 13 లోక్‌సభ నియోజకవర్గాలలో అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇందులో 5,6 స్థానాలకే ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ఉన్న సిఎం రేవంత్‌రెడ్డి అభ్యర్థిత్వాలపై ప్రతిపాదనలతో కూడిన నివేదికను పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి అందజేసినట్లు సమాచారం. భువనగిరి, ఖమ్మం, వరంగల్, నాగర్‌కర్నూల్,పెద్దపల్లి నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపికపై తీవ్రంగా చర్చ జరిగినట్లు తెలిసింది. కాగా, నాగర్‌కర్నూల్ లోక్‌సభ సీటు వ్యవహారంలో ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి లేఖ రాశారు. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున మల్లు రవి,సంపత్‌కుమార్‌లు టిక్కెట్ ఆశిస్తున్నారు. ఎవరికి వారు సీటు కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో సంపత్‌కుమార్ లేఖ రాశారు. తాను 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం నమ్మకంగా పని చేస్తున్నానని పేర్కొన్నారు. కానీ టిక్కెట్ విషయంలో తనకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానంలో మాదిగల ఓట్లు ఎక్కువగా ఉన్నాయని... మాలల ఓట్లు తక్కువగా ఉంటాయని తెలిపారు. కాబట్టి తనకు టిక్కెట్ ఇవ్వాలని కోరారు. అంతేగాక మల్లు రవికి ప్రభుత్వ అధికార ప్రతినిధి పదవి ఇచ్చారని, కేబినెట్ హోదా కూడా కల్పించారని గుర్తు చేశారు. ఈసారి తనకు లోక్‌సభ టిక్కెట్ ఇవ్వాలని కోరారు. నాగర్‌కర్నూల్ నుంచి సీఈసీ ఒకే పేరును ప్రతిపాదించినట్లు తెలిసిందని. అది కూడా మల్లు రవి పేరును ప్రతిపాదించారని తెలిపారు. సీఈసీ సభ్యులు అసలు ఒకే పేరును ఎలా ప్రతిపాదిస్తారని కూడా సోనియాగాంధీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. నాలుగుసార్లు ఓడిపోయిన నాయకుడిని ప్రతిపాదించడం సరికాదన్నారు. నాగర్‌కర్నూల్ నుంచి తానే సరైన అభ్యర్థిని తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# ప్రత్యామ్నాయం 'గేబియన్ బండ్'!

>> లో 10.50 టిఎంసిలు నీరు మాత్రమే అందులో ఉంది.ప్రస్తుతం 8టిఎంసిల నీరు ఉంటుందని నీటిపారుదలశాఖ అధికారుల గణాంకాలు వివరిస్తున్నాయి. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఉండే శ్రీపాద ఎల్లంపలి ప్రాజెక్టులో గత ఏడాది మార్చి 3వ వారం నిండు కుండలా 19 టిఎంసి నీటితో జలకళ సంతరించుకొంది.ప్రాణహితలో ఎల్లకాలం నీరు పారడం వల్ల గత సంవత్సరం మేడిగడ్డ నుంచి నీటిని కన్నెపల్లి పంపునుంచి ఎత్తి పోయడంతో శ్రీపాద ఎల్లంపల్లితో పాటు కాళేశ్వరం నీటి ఆధారంగా కట్టిన మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ, అమర్లబండ, కచ్చాపూర్ తిమ్మక్కపల్లి, ఇస్సాయిపేట, గండమల్ల, బస్వాపురం మల్కపేట,భూంపల్లి, గుజ్జకటేవాడి కొండం చెరువు నీరు పుష్కలంగా ఉండటంతో కరువుపీడిత ప్రాంతాలు కూడా వేసవిలో పచ్చగా ఉండేవి. మేడిగడ్డ బ్యారేజి గత సంవత్సరం అక్టోబర్ మాసంలో కుంగడంతో అందులో నీటిని ఎన్‌డిఎస్‌ఏ సలహా మేరకు విడిచిపెట్టారు. అన్నారం బ్యారేజికి బుంగపడటంతో సరస్వతి,పార్వతి బ్యారేజినీళ్ళుకూడా వదిలివేశారు. తెలంగాణ వ్యాప్తంగా తాగునీటికి సాగునీటికి ఇబ్బంది నెలకొంది. మేడిగడ్డ బ్యారేజి మరమ్మతు విషయంలో జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎస్‌ఏ) ఏర్పాటు చేసిన కమిటీ విచారణలకు మాత్రమే పరిమితవడంతో క్షేత్రస్థాయిలో ప్రజలు రైతులు మాత్రం నీళ్ళ కోసం పాట్లు పడుతున్నారు. తెలంగాణ ప్రజల ఘోషను చూసిన రిటైర్డు ఇంజనీర్లు కొందరు కన్నెపల్లి పంపుహౌజ్ నుంచి ప్రాణహిత ప్రవాహంను శ్రీపాద ఎల్లంపల్లికి తరలించే ప్రత్యామ్న అవకాశాలపై దృష్టిసారించాలని సలహా ఇస్తున్నారు..చిన్నకాళేశ్వరం పంపుహౌజ్- కన్నెపల్లి పంపుహౌజ్ మధ్య "గేబియన్" బండ్‌నిర్మిస్తే ప్రాణహిత నీటిని నిలువరించి ఎల్లంపల్లికి జలకళ తీసుకొని రావొచ్చు.మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి 93.5మీటర్ల ఎత్తులో మినిమమ్ డ్రా డెడ్‌లెవల్ ఉంది. మేడిగడ్డకు 9కిమి దూరంలో గేబియన్ బండ్ నిర్మిస్తే ప్రాణహిత ప్రవాహంను 94.5 మిటర్ల ఎత్తులో నిలుపుకొని కన్నెపల్లి నుంచి అన్నారం బ్యారేజికి రెండు రోజులకు ఒక టిఎంసి చొప్పున ఎత్తిపోసే అవకాశం ఉంది. అన్నారం బ్యారేజి నుంచి నుంచి సుందిళ్ళకు ఎత్తిపోసి, సుందిళ్ళనుంచి ఎల్లంపల్లికి నీటిని తీసుకొని వచ్చి మధ్యమానేరు దిగువమానేరు రిజర్వాయర్ ద్వారా నీటిని తెలంగాణ వ్యాప్తంగా ప్రవహింపచేసి ఈ వేసవిలో దాహార్తిని తాత్కాలికంగా తీర్చుకొనే అవకాశం ఉందని ఇంజనీరు నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కాళేశ్వరం అందకపోవడంతో హైదరాబాద్‌లాంటి సిటీలో కూడా మహబూబ్‌నగర్ నుంచి రోజు నీటి ట్యాంకర్లు రావాల్సిన దుస్థితి నెలకొంది.

**గేబియర్‌బండ్ పెద్ద ఇనుప పంజరం**

గెబియర్‌బండ్‌ను మిలటరీలో ఇంజనీర్లు ఎక్కువగా ఉపయోగిస్తారు.ప్రస్తుతం ప్రాణహిత నదిపై పది నుంచి 15కోట్లు వెచ్చించి ఇనుపతీగలతో పంజరం వలే కట్టి అందులో కాంక్రిట్,రాళ్ళు ఇసుకమట్టి వేసి దీనిని నిర్మించితే ప్రతి రెండు మూడు రోజులకు టిఎంసి నీటిని తరలించే అవకాశం ఉంటుందని ఇంజనీర్లు అంటున్నారు. గేబియన్ కట్టడం 19వశతాబ్దంలో ప్రవాహాలకు అడ్డంగా ఒడ్లువేసి అవి కోతకు గురికాకుండా నీటిస్థిరీకరణచేసేవారు. ఇవి వరద నియంత్రణకు తాత్కాలిక వరదగోడలుగా కూడా ఉపయోగపడేవి. గేబియన్ ఆయుర్ధాం పంజరంలో ఉపయోగించిన ఇనుపరాడ్ తీగల గట్టితనంపై ఆధారపడి ఉంటుంది. పంజరం వైర్ బలహీనమైతే ఈ కట్టడం కూడా బలహీనపడే అవకాశం ఉంటుంది. గాల్వనైజ్ స్టీల్‌వైర్ సర్వసాధారణంగా ఉపయోగిస్తారు పివిసి పూత, స్టెయిన్‌లెస్‌స్టీల్ వైర్ కూడా ఉపయోగిస్తారు.గాల్వనైజ్ గేబియన్ 60సంవత్సరాలు కూడా ఉండే అవకాశం ఉంది. కొంతమంది ఇంజనీర్లు ప్రభాతవార్తతో మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధంలో గాల్వనైజ్ నిర్మాణాలు చేయగా అవి నేటికి స్థిరంగా ఉన్నాయని తెలిపారు. ఏదీ ఏమైనా తాత్కాలికంగా మేడిగడ్డను ఉపయోగంలోకి తీసుకొస్తే వేసవి తాగునీటి ఇబ్బంది నుంచి గట్టెక్కగలం అంతే కాదు వచ్చే ఖరీఫ్ కూడా రైతులకు ఇబ్బంది ఉండదు. ప్రభుత్వం నీటిపారుదల అధికారులు ఇప్పటికైనా ఇలాంటి ప్రత్యామ్నయ ఆలోచన చేయాలి. జూలై రెండో వారం వరకు గోదావరికి వరద వచ్చేఅవకాశంలేదు. దీనితో ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి,కడెం ప్రాజెక్టులు వట్టిపోయి తెలంగాణ ప్రజలకే కాదు మూగజీవాలకు ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంది.

# సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఎల్‌ఆర్‌ఎస్‌కు ఛాన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి20:** రాష్ట్రంలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్) నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు మార్గదర్శకాలు జారీ కాకపోవడంతో ఇప్పుడు సాధ్యం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. మార్చి 31లోగా క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని స్వయంగా సిఎం రేవంత్‌రెడ్డి గడిచిన నెలలో అధికారులకు ఆదేశాలిచ్చారు. తక్కువ వ్యవధిలో పూర్తి చేయాలంటే గతంలో జారీ చేసిన మార్గదర్శకాలను మార్చాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకియను కుదిస్తూ ముసాయిదాను రూపొందించి తెలంగాణ సర్కార్‌కి పంపారు. వీటిపై ఉత్తర్వుల జారీలో జాప్యం జరిగింది. ఈలోగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. క్రమబద్ధీకరణ ప్రక్రియకు 2020 నుంచి అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకున్న తర్వాతనే నిర్వహించాలన్న సూచనలను సైతం అధికారులు పరిశీలించినప్పటికీ ముందడుగు వేసేందుకు తర్జనభర్జన పడుతున్నారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకోవాల్సిన అత్యవసర వ్యవహారం కాదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతానికి ఈ ప్రక్రియ నిర్వహించటం సాధ్యం కాదని వివరించారు. రాష్ట్రంలో జూన్ తొలివారం వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఆ తర్వాతనే ఈ అంశం మళ్లీ తెరమీదకు వచ్చే అవకాశం ఉంది.

# నాలుగో రోజు 7 గంటలు విచారణ

>> కుటుంబ సభ్యులతో ములాఖత్‌కు అవకాశం కల్పించారు. బుధవారం నాటి ములాఖత్‌లో కెటిఆర్, హరీష్ రావు, న్యాయవాదులు పాల్గొన్నారు. గంట పాటు ఈ ములాఖత్ జరిగింది.

**ఈడీ విచారణకు హాజరైన కవిత సహాయకులు**

ఇదిలావుండగా కవిత సహాయకులు రాజేష్, రోహిత్ రావులు బుధవారం నాడు ఈడీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. కవితను అరెస్టు చేసే సమయం లో రాజేష్, రోహిత్‌ల ఫోన్లను సీజ్ చేసిన ఈడీ అధికారులు వీరిని సోమవారం నాడు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినా వారు ఆ రోజున కాకుండా బుధవారం నాడు హాజరయ్యారు. వీరిని ఆరు గంటల పాటు ఈడీ అధికారులు విచారించారని సమాచారం. లిక్కర్ స్కాంలో కవిత పాత్ర గురించి వీరిద్దరిని ఈడీ అధికారులు పలుమార్లు ప్రశ్నించినట్లు తెలిసింది. వీరిని సాక్షులుగానే ఈడీ అధికారులు పరిగణించి విచారించారని సమాచారం. కాగా ఇదే కేసులో కవిత భర్త అనిల్ కుమార్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చినా ఆయన ఇంతవరకు హాజరు కాలేదు.

**కవిత పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు**

మరోవైపు తన అరెస్టు అక్రమమని కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం నాడు సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించింది. ఈడీ అధికారులు తనపై అన్యాయమైన నేరాలు మోపి, చట్ట విరుద్ధంగా అరెస్టు చేశారని కవిత మంగళవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఇదే విషయమై మొదట దాఖలు చేసిన ఒక పిటిషన్‌ను ఉపసంహరించుకుని తరువాత మరో పిటిషన్‌ను దాఖలు చేయడం విదితమే. కవిత తరఫున ఈ పిటిషన్‌ను ఆమె న్యాయవాది దాఖలు చేయగా దీనిని బుధవారం మధ్యాహ్నం సుప్రీం ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

# కొత్త గవర్నర్‌గా సిపి రాధాకృష్ణన్

>> ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్... అదనంగా తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయన్ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు హాజరయ్యారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్... తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు బిజెపి తరఫున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు.

2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ చైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు బిజెపి సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

రెండు చోట్లా పూర్తి స్థాయి గవర్నర్లను నియమించే వరకు సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్,తమిళిసై సౌందరరాజన్‌తో ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్... ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం.



బుధవారం రాజ్‌భవన్‌లో కొత్త గవర్నర్‌గా ప్రమాణం చేసిన సిపి రాధాకృష్ణన్‌తో సిఎం రేవంత్, మంత్రులు

## వారం - వర్జ్యం

తేదీ: 21-03-2024,గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి తె 4:45 , ఆశ్లేష రా 1:26
వ,మ 12:55 -2:42,
దు:ఉ 10:22 - 11:10, 2) మ 3:12-4:00,
శుభసమయం-లేదు ,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:సోదరుల నుంచి శుభవార్తలుఅందుకుంటారు.నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.

**వృషభ**:వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు.

**మిథునం**: నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. పరీక్షల్లో విజయం.

**కర్కాటకం**: దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**సింహం**: కొత్త మిత్రులను కలిసి సమాచారం అందుకుంటారు. అనారోగ్య సమస్యలు వస్తాయి.

**కన్య**: ఇంటాబయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. ప్రయాణాలలో అసౌకర్యం.

**తుల** : రాజకీయ పైరవీలు లభిస్తాయి. ముఖ్య పనులలో విజయం సాధిస్తారు .

**వృశ్చికం**:ఉద్యోగస్తులకు అనుకూల మార్పులు. పనులలో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు.

**ధనుస్సు**: ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**మకరం** :పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి.

**కుంభం**:ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**మీనం**: వివాదాలకు దూరంగా వుండటం అన్ని విధాలా మంచిది. నేత్రవ్యాధులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తొలి విడతకు నామినేషన్లు

>> గడువు. 28న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈ నెల 30వ తేదీలోగా ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 19న ఈ నియోజకవర్గాల్లో తొలి విడత పోలింగ్ జరగనుంది. ఎన్నికలు జరగనున్న వాటిలో తమిళనాడులోని 39, రాజస్థాన్‌లోని 12, ఉత్తరప్రదేశ్‌లోని 8, మధ్యప్రదేశ్‌లోని 6, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అస్సాంలలోని అయిదేసి, బీహార్‌లోని 4, పశ్చిమబెంగాల్‌లోని 3, అరుణాచల్‌ప్రదేశ్, మణిపుర్, మేఘాలయాల్లో రెండేసి, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కో లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడత పూర్తి అయినా మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ ఆరవ తేదీతోనే ముగుస్తుంది.

## పంట నష్టంపై నేడు సర్వే

>> పంటకే ఇవ్వలేని దుస్థితికి గత ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. రెండవ విడత రుణ మాఫీ 19,600 కోట్ల రూపాయలకు గాను కేవలం 9,500 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేసి మమ అనిపించారని, ఈ రోజు వారంతా మొసలి కన్నీరు కార్చుతున్నారని వ్యాఖ్యానించారు. పదేళ్లలో ఏనాడూ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వని వాళ్లు ఇవాళ విడ్డూరంగా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. కేవలం ఎన్నికలకు ముందు రూ.150 కోట్లు మాత్రమే పరిహారంగా ఇచ్చారని, రెండో మారు జీవోమాత్రమే ఇచ్చి చేతులు దులుపేసుకున్నారని ఆరోపించారు. మూడోసారి కనీసం పంట నష్టాన్ని కూడా అంచనా వేయలేని దుయ్యబట్టారు. గత మే నెల వరకు కూడా రైతుబంధు నిధులు జమ చేసిన నేతలు... ఇవాళ తమను తప్పుబట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి తుమ్మల అభ్యంతరం వ్యక్తం చేశారు.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 172590
2nd Prize Rs.7000/- 81050
3rd Prize Rs.3500/-
24284 28398 38318 39209 39478
47376 57855 65721 80496 96327
4th Prize Rs.200/-
0062 1067 2828 2901 6507 7794 8932
9843 9926 9949
5th Prize Rs.100/-
1473 3468 3543 5923 6628 7019 7665
8341 8595 9976
6th Prize Rs.50/-
0180 1672 3068 4966 6162 7564 9187
0262 1756 3368 5187 6280 7580 9258
0478 1879 3673 5439 6607 7582 9311
0516 1906 3701 5516 6623 7753 9397
0518 1934 3966 5534 6627 7787 9538
0582 2221 4076 5545 6631 7856 9707
0790 2376 4256 5604 6653 8087 9746
0811 2380 4417 5816 6655 8187 9760
0815 2462 4422 5833 6962 8215 9777
0993 2489 4534 5880 7024 8719 9861
1284 2522 4612 5898 7132 8859
1377 2730 4634 5929 7136 8887
1507 2742 4646 6069 7389 8977
1614 2749 4804 6100 7463 9028
1645 2975 4917 6130 7556 9099

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 664745
2nd Prize Rs.7000/- 62718
3rd Prize Rs.3500/-
15501 33241 40963 42310 51625
71825 72421 83760 83872 86398
4th Prize Rs.200/-
1119 1499 2944 3686 5508 5734 6046
7800 8550 8836
5th Prize Rs.100/-
0244 0892 1571 4103 4871 6229 7997
8498 8973 9673
6th Prize Rs.50/-
0284 1071 2411 4065 6024 7503 8416
0309 1078 2553 4082 6035 7616 8417
0333 1277 2599 4211 6053 7703 8487
0335 1339 2601 4501 6239 7742 8546
0447 1427 2623 4503 6366 7750 8966
0451 1461 2714 4801 6465 7759 9060
0612 1485 3068 4817 6569 7871 9387
0691 1532 3400 4926 6705 7879 9493
0749 1754 3454 5022 6723 7959 9592
0768 1761 3488 5081 6839 7963 9654
0785 1872 3516 5613 6950 8010
0838 1902 3575 5658 7060 8140
0868 2061 3647 5730 7117 8174
0908 2223 3928 5790 7188 8193
1058 2243 3971 5875 7384 8304

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 195326
2nd Prize Rs.7000/- 68372
3rd Prize Rs.3500/-
06297 23633 31983 33093 35998
39542 41625 45229 72334 91591
4th Prize Rs.200/-
0661 2273 2815 2861 3003 3403 5376
5878 7164 7681
5th Prize Rs.100/-
0800 0947 2022 5064 6018 7749 8790
9067 9543 9631
6th Prize Rs.50/-
0297 1350 2883 4130 6126 7272 9093
0343 1362 2920 4136 6232 7452 9192
0345 1478 2982 4298 6322 7789 9220
0350 1502 2993 4526 6519 7894 9336
0382 1923 3285 4764 6612 8079 9395
0444 2020 3351 4775 6615 8283 9425
0555 2101 3376 4804 6649 8312 9549
0703 2249 3453 5325 6772 8403 9678
0716 2250 3463 5458 6825 8494 9813
0878 2570 3539 5517 6899 8568 9993
0913 2649 3767 5632 6918 8585
0952 2692 3990 5670 6956 8602
1191 2769 4034 5945 7175 8609
1253 2803 4088 5984 7243 8720
1285 2838 4114 6022 7260 8916

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 837812
2nd Prize Rs.7000/- 12175
3rd Prize Rs.3500/-
00267 03064 04117 10592 24433
34495 40182 59583 72422 80389
4th Prize Rs.200/-
4534 5191 6065 6321 6970 7540 7609
7883 8052 9901
5th Prize Rs.100/-
0394 2611 2911 3785 4123 6330 6844
8245 8954 9939
6th Prize Rs.50/-
0106 1654 3011 4671 6220 7322 8346
0190 1763 3055 4719 6278 7368 8487
0523 1973 3148 4732 6292 7391 8816
0615 2027 3171 4739 6467 7407 8818
0678 2043 3310 4861 6567 7569 9239
0679 2215 3342 4883 6745 7624 9515
0720 2293 3554 5245 6800 7719 9566
0725 2342 3706 5295 6823 7776 9577
0771 2358 3934 5348 6861 7810 9593
0913 2402 4090 5533 6910 8065 9632
1017 2575 4206 5587 7032 8076
1024 2649 4296 5601 7061 8081
1218 2742 4383 5672 7166 8096
1278 2910 4400 5691 7193 8303
1547 2941 4417 6112 7220 8316

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 525654
2nd Prize Rs.7000/- 99495
3rd Prize Rs.3500/-
06898 13824 29821 41004 45267
52624 65444 66846 71476 73103
4th Prize Rs.200/-
0697 1736 2214 3204 3271 5656 6931
7150 9747 9885
5th Prize Rs.100/-
1216 1434 2871 3583 3825 4023 5084
7305 9602 9906
6th Prize Rs.50/-
0077 1420 2948 4527 5806 7094 9032
0079 1613 3009 4554 5819 7251 9069
0129 1768 3017 4564 6063 7347 9093
0177 2101 3276 4570 6071 7366 9173
0184 2260 3437 4581 6121 7786 9355
0190 2285 3551 4727 6161 7867 9379
0214 2409 3684 5072 6198 8127 9545
0741 2517 3731 5187 6298 8162 9597
0765 2535 3828 5377 6316 8179 9668
0803 2537 3838 5479 6438 8598 9901
0893 2552 4199 5494 6472 8685
0904 2592 4244 5570 6593 8691
0955 2640 4271 5587 6671 8959
0982 2794 4339 5783 6780 8965
1157 2864 4451 5797 6787 9012

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 417411
2nd Prize Rs.7000/- 99831
3rd Prize Rs.3500/-
05248 11852 54848 60202 70491
71442 78453 87122 97790 99421
4th Prize Rs.200/-
0329 0569 0912 1870 4600 5031 6397
6726 8511 9031
5th Prize Rs.100/-
1066 2149 2270 6494 6757 7019 9555
9595 9692 9808
6th Prize Rs.50/-
0299 1862 3706 4822 6526 8060 9465
0426 1863 3843 5378 6612 8064 9495
0583 2037 3871 5451 6649 8150 9530
0596 2106 4042 5573 6842 8243 9576
0633 2109 4057 5675 6913 8279 9653
0641 2161 4136 5677 6972 8397 9693
0726 2390 4141 5836 7234 8446 9786
0917 2435 4192 5886 7329 8524 9903
1043 2992 4427 6023 7341 8560 9908
1128 3044 4484 6069 7420 8872 9947
1166 3062 4547 6071 7500 8953
1455 3190 4704 6308 7577 8991
1642 3317 4706 6358 7695 9041
1666 3398 4723 6423 7707 9089
1733 3446 4727 6502 8052 9095

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 341114
2nd Prize Rs.7000/- 19193
3rd Prize Rs.3500/-
10339 10420 13872 25098 27456
35999 42817 59633 74278 75216
4th Prize Rs.200/-
0551 1257 2295 3748 3784 3914 4997
7179 8021 8920
5th Prize Rs.100/-
2671 2737 3869 4724 6124 6481 7184
7485 8011 9690
6th Prize Rs.50/-
0167 1782 3086 4474 5659 6939 8843
0268 1790 3223 4506 5843 7097 9099
0342 1836 3392 4658 5857 7190 9273
0537 1896 3407 4667 5892 7384 9526
0734 2159 3562 4682 6000 7395 9582
0973 2217 3609 4777 6014 7398 9740
1171 2235 3727 4935 6209 7614 9804
1190 2315 3803 5007 6295 7624 9871
1200 2341 3847 5301 6609 7679 9888
1217 2345 3948 5306 6626 7802 9924
1432 2555 3994 5318 6764 7963
1464 2633 4218 5391 6783 8344
1617 2636 4251 5426 6881 8367
1654 2835 4333 5632 6896 8392
1695 3085 4407 5644 6921 8637

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 241276
2nd Prize Rs.7000/- 00615
3rd Prize Rs.3500/-
05536 13796 24156 37179 37894
49252 59344 73445 77598 87245
4th Prize Rs.200/-
0087 1879 1906 4061 4522 5517 7053
7054 8079 8772
5th Prize Rs.100/-
1194 1314 2418 2542 2790 6128 6504
7970 8067 8500
6th Prize Rs.50/-
0197 1555 3666 5394 7059 8552 9652
0330 1660 3884 5451 7100 8598 9748
0426 1688 3907 5472 7105 8634 9778
0533 1784 3956 5519 7118 8703 9830
0791 2194 4155 5527 7226 8733 9859
0890 2406 4258 5579 7247 8748 9895
0922 2499 4454 5663 7265 8819 9904
0923 2510 4537 5792 7372 8905 9914
1048 2539 4539 5910 7459 8916 9950
1083 2558 4867 6030 7943 8957 9997
1095 2819 5189 6058 8168 9005
1140 2835 5304 6422 8220 9010
1393 3184 5325 6662 8468 9065
1401 3213 5332 6980 8499 9213
1430 3349 5368 7009 8551 9567

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 744903
2nd Prize Rs.7000/- 34915
3rd Prize Rs.3500/-
01952 14234 18353 34306 36135
37208 53083 59370 63750 86838
4th Prize Rs.200/-
1911 3278 3306 3610 4420 4651 4669
7063 7866 8422
5th Prize Rs.100/-
1683 2590 3146 3625 4698 7040 7406
7543 8953 9467
6th Prize Rs.50/-
0092 1356 3551 5125 6146 7650 8986
0192 1445 3583 5161 6167 7678 9088
0251 1498 3612 5383 6353 7721 9089
0274 1666 3633 5396 6518 8186 9256
0338 2148 3638 5469 6608 8198 9426
0380 2331 3688 5505 6698 8252 9502
0643 2468 3983 5514 6705 8286 9520
1012 2720 4078 5545 6726 8368 9526
1108 2790 4147 5564 6784 8377 9730
1117 2945 4340 5567 6822 8487 9960
1185 2955 4410 5577 6897 8604
1187 2968 4656 5834 6965 8786
1237 2979 4820 5846 7190 8823
1256 3260 5011 5995 7304 8889
1261 3534 5058 6124 7566 8970

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 843857
2nd Prize Rs.7000/- 73866
3rd Prize Rs.3500/-
12912 16481 17553 27306 42889
74600 75318 78667 85230 87170
4th Prize Rs.200/-
2543 2771 3321 4400 5120 5130 6344
6756 7080 9112
5th Prize Rs.100/-
2195 4207 4420 5102 6390 6517 8094
8865 9194 9575
6th Prize Rs.50/-
0035 0991 1931 3130 5312 7093 9332
0039 1000 2240 3235 5427 7169 9361
0085 1053 2454 3288 5647 7171 9454
0110 1069 2482 3414 5670 7177 9477
0128 1123 2486 3958 5701 7404 9597
0421 1182 2550 4015 5733 8001 9598
0496 1280 2553 4016 6313 8056 9743
0511 1376 2615 4045 6401 8242 9752
0536 1462 2629 4230 6499 8437 9877
0540 1591 2670 4459 6858 8560 9901
0619 1633 2740 4471 6881 8914
0703 1750 2782 4479 6929 9042
0733 1763 2919 4645 6985 9113
0771 1816 3065 4884 6991 9229
0820 1832 3100 5152 7008 9315

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:20/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 831238
2nd Prize Rs.7000/- 42899
3rd Prize Rs.3500/-
18512 29421 31769 53517 53805
64960 75504 86254 97238 97503
4th Prize Rs.200/-
1119 2489 2974 4415 4787 5691 5850
5944 6540 7533
5th Prize Rs.100/-
0750 3241 3763 7451 8538 8696 8881
9097 9141 9780
6th Prize Rs.50/-
0084 1514 3118 4249 5790 7239 9119
0186 1617 3150 4308 5846 7251 9261
0220 1889 3170 4427 6365 7265 9361
0264 1995 3249 4603 6376 7301 9436
0344 2311 3349 4746 6425 7364 9541
0719 2370 3421 4881 6464 7592 9609
0725 2372 3478 4884 6467 7616 9658
0799 2394 3481 5008 6519 7864 9907
0965 2628 3541 5092 6712 8034 9913
1068 2757 3551 5255 6745 8380 9924
1076 2796 3673 5307 6754 8476
1141 2798 3747 5387 6852 8607
1194 2806 3806 5399 6935 8753
1331 2937 4047 5778 7022 8817
1493 2973 4080 5781 7099 9043

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 139103
2nd Prize Rs.7000/- 74107
3rd Prize Rs.3500/-
17546 28850 39762 41207 52246
63206 63769 74532 85904 96309
4th Prize Rs.200/-
1914 3605 4703 5905 6530 7392 7494
7938 9200 9719
5th Prize Rs.100/-
2974 3858 4750 6266 6610 7748 9071
9739 9957 9998
6th Prize Rs.50/-
0001 1199 3244 4169 6161 7588 8884
0032 1249 3484 4380 6232 7686 8888
0080 1518 3510 4439 6330 7822 9014
0095 1897 3559 4578 6339 7934 9033
0294 1984 3637 4708 6502 8076 9053
0322 2082 3686 4894 6670 8219 9233
0327 2130 3740 4931 6675 8352 9354
0367 2224 3849 5054 6693 8508 9370
0439 2276 3894 5302 6848 8572 9669
0724 2367 3989 5320 6866 8621 9909
0814 2402 4022 5485 6907 8630
0820 2548 4064 5629 6950 8749
0902 2554 4108 5975 7147 8831
0981 2657 4138 6027 7337 8870
1102 2961 4156 6091 7587 8871

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. అభిషేక్ బోయినపల్లికి మధ్యంతర బెయిల్

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడు, హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అభిషేక్ బోయినపల్లికి సుప్రీం కోర్టు బుధవారం ఐదు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తన భార్య అనారోగ్యంతో బాధపడుతున్నందున వైద్యం అందించేందుకు బెయిల్ కావాలని అభిషేక్ బోయినపల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం ఐదు వారాల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే ఇదే సమయంలో షరతులను కూడా విధించింది, ఈషరతులను ట్రయల్ కోర్టు ఖరారు చేస్తుందని ధర్మాసనం పేర్కొంది. మధ్యంతర బెయిల్‌పొందిన అభిషేక్ తన పాస్‌పోర్టును కోర్టుకు స్వాధీనం చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. 2022 నవంబర్ నెలలో అభిషేక్‌ను లిక్కర్ స్కాంలో సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లో రిమాండు ఖైదీగా వున్నారు.

## తెలంగాణ డిఎంఇ వాణి నియామకం రద్దు

### మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విద్య ఇన్‌చార్జి డైరెక్టర్ డా.వాణి నియామకాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా విధులు నిర్వర్తిస్తున్న తెలంగాణ వైద్య విద్య ఇన్‌చార్జి డైరెక్టర్‌గా డా.వాణిని గత నెలలో ప్రభుత్వం నియమించింది. అయితే, ఆమె నియామకాన్ని సవాల్ చేస్తూ ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. నరేందర్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. డీఎంఈ పోస్టులో తనకంటే జూనియర్‌ను నియమించారనీ, ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. నరేందర్ వాదనలను పరిగణనలోనికి తీసుకున్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం డీఎంఈగా వాణి నియామకాన్ని సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌చార్జి ప్రాతిపదికన కాకుండా అదనపు బాధ్యతలు లేదా శాశ్వత ప్రాతిపదికన డీఎంఈ నియామకం చేపట్టాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆదేశించింది. ఇదిలా ఉండగా, వైద్య విద్యాశాఖ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా వాణిని ప్రభుత్వం గత నెలలో నియమించింది. అంతకు ముందు డీఎంఈగా డా.త్రివేణి కొనసాగారు.

## మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు హైకోర్టులో వాదనలు పూర్తి తీర్పు వాయిదా

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై ఆ విభాగం మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు అలి యాస్ ప్రణీత్ కుమార్ విచారణ బుధవారం నాడు నాలుగవ రోజుకు చేరింది. గత ఆదివారం నాడు ప్రణీత్‌రావును కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు ఎస్ఐబిలో జరిగిన విధ్వంసకాండపై విచారణ జరుపుతున్నారు. గత డిసెంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తరువాత ప్రణీత్‌రావు ఈ ధ్వంస రచనకు పాల్పడడం తెలిసిందే.కాల్ డేటా, హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశాక వాటిని వికారాబాద్ అడవుల్లో పడవేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు అవి పోలీసులకు లభించలేదు. వీటి కోసం గాలిస్తున్న పోలీసులు ఇదే సమయంలో ఎస్ఐబిలో జరిగిన విధ్వంసంలో ఎవరి హస్తం వుందనే దానిపైనా విచారించసాగారు. ఇప్పటి వరకు ఈ గోల్‌మాల్‌లో ఓ ఎంపితో పాటు మరో ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల పాత్ర వుందని విచారణాధికారులు గుర్తించడం విదితమే. ఇందులో ఇద్దరు ఇన్ స్పెక్టర్లను విచా రించసాగారు. ప్రణీత్‌రావును బుధవారం నాడు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లోనే వుంచి విచారించారు. ఈ విచారణకు పశ్చిమ మండల డిసిపివిజయ్‌కుమార్‌స్వయంగా పర్యవేక్షించారు.

**ప్రణీత్‌రావు పిటిషన్‌పై ముగిసిన వాదనలు...తీర్పు రిజర్వ్:** ఇదిలావుండగా తన అరెస్టుతో పాటు పోలీసు కస్టడీ అక్రమమని హైకోర్టులో ప్రణీత్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం వాదనలు ముగిశాయి.దీనిపై అటు ప్రణీత్ రావు ఇటు ప్రభుత్వం తరపు న్యాయవాదుల మధ్య సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ప్రణీత్‌రావును అక్రమంగా అరెస్టుచేశారని ఆయనతరపు న్యాయవాది వాదించగా ఇదంతా అబద్ధమని, అంతా చట్టప్రకారమే జరిగిందని ప్రభుత్వ న్యాయవాది అన్నారు.ఇరువర్గాల వాదనల తరు వాత దీనిపై తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది.

## కవిత బయటకు రావాలంటే ఆమె భర్త ఇడికి సహకరించాలి: అరవింద్

**హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత త్వరగా బయటకు రావాలంటే ఆమె భర్త అనిల్ ఈడికి సహకరించాలన్నారు. ఈడి విచారణకు పిలిస్తే హాజరు కాకుండా అనిల్ తప్పించుకుని తిరుగుతున్నారన్నారు. బిఆర్ఎస్, బిజెపి మధ్య ఒప్పందం లేదని, ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో తేలిపోయిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఐదు సంవత్సరాల కొనసాగాలని కోరుకుంటున్నానని, ఆరు గ్యారెంటీలు అమలు చేశాకనే సిఎం పీఠాన్ని వదలాలని అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యత తనదేనన్నారు.

### హైదరాబాద్‌లో విదేశీ టెలిఫోన్ కాల్స్ గోల్‌మాల్

# గుట్టురట్టు చేసిన టాస్క్‌ఫోర్స్, టెలికాం శాఖ



విదేశీ టెలిఫోన్ కాల్స్ గోల్‌మాల్ వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ రావు తదితరులున్నారు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో విదేశీ టెలిఫోన్ కాల్స్ గోల్‌మాల్ వ్యవహారం మరోసారి బయట పడింది. గల్ఫ్ దేశాలలో వుండే వ్యక్తులు హైద రాబాద్‌లోని తమ వారితో గంటల తరబడి మాట్లాడేందుకు ఈ గోల్‌మాల్ రాకెట్ ఉపయోగపడుతుంది. ఇంతకు ముందు పలుమార్లు ఈ తరహా అక్రమాలు బట్టబయ లవగా తాజాగా సంతోష్‌నగర్, బాలాపూర్ కేంద్రంగా ఇద్దరు వ్యక్తులు దీనిని కొనసాగిస్తుండగా టాస్క్‌ఫోర్స్, టెలికాం శాఖ సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ స ందర్భంగా ఈ అక్రమాలు సాగేందుకు అవసరమయ్యే సామాగ్రిని పెద్ద ఎత్తున జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని యాకూత్‌పురాకు చెందిన హిదాయత్ అలీ (40), బోరబండకు చెందిన ముజహీద్ అహ్మద్ (40)లు కంప్యూటర్ల విని యోగంలో మంచి పరిజ్ఞానం కలిగివున్నారు.

ముఖ్యంగా టెలికాం రంగంలో వాడే సాధనాల వాడకం గురించి వీరికి మంచి అనుభవం వుంది. వీటినే పెట్టుబడిగా పెట్టిన ఇద్దరు నేరగాళ్లు కొన్నిరకాల ఉపకరణాలను వాడి విదేశాల నుంచి ముఖ్యంగా గల్ఫ్‌లోని ఖతర్, సౌదీ అరేబియా, దుబాయ్ తదితర ప్రాంతాలలో నివసించే వారు హైద రాబాద్‌లో వుండే తమ కుటుంబీకులతో గంటల తరబడి మాట్లాడేం దుకు వీరిద్దరు అవకాశం కల్పిస్తారు. ఇందుకుగానూ ఆయా దేశాల నుంచి ఇక్కడకు వచ్చే అంతర్జాతీ య ఫోన్ కాల్స్‌ను తమ వద్ద వుండే ఉపకరణాల ద్వారా లోకల్ కాల్స్‌గా మార్చి ఎవరికి తెలియకుండా చూడసాగారు. దీనివల్ల టెలికాం శాఖకు కోట్లాది రూపాయల న ష్టం వాటిల్లుతుండగా ఒకరకంగా ఇది జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోంది. ఈ తరహా రాకెట్‌ను గుర్తించడం టెలికాం శాఖకు కూడా కొంత కష్టంగా మారడంతో నే రగాళ్ల దందా ధూంధాంగా కొనసాగుతోంది. కాగా ఇటీవల హైదరాబాద్‌కు వచ్చే అంతర్జాతీయ కాల్స్‌పై టెలికాం శాఖ నిఘా వుంచగా తేడా కనిపించింది. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసుల సహాయంతో రంగంలో దిగి మంగళవారం రాత్రి దీనిని రట్టుచేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేరగా ళ్లను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి ఎనిమిది సెల్‌ఫోన్లు, 12 సిఎం కార్డులు వుంచేందుకు వాడే రెండు బాక్స్‌లు, మూడు రూటర్లు, ఆరు లాప్‌టాప్‌లు. రెండు హార్డ్ డిస్క్‌లు, 204 బిఎస్ఎన్ఎల్ సిం కార్డులు, నాలుగు మానిటర్లు, 10 పవర్ కేబుళ్లు, 50 రాజ్ కేబుళ్లు, మూడు ఇన్వర్టర్ బ్యాటరీలు, ఇంకొంత సామాగ్రిని జప్తు చేశారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ రావుతో పాటు టెలికాం అధికారులు పాల్గొన్నారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ కోసం సంతోష్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

# పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంట నష్టంపై ఏదీ?

### ట్వీట్ ద్వారా సిఎం రేవంత్‌పై కెటిఆర్ ప్రశ్నల వర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20:** రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎక్స్ వేదికగా సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని, వడగళ్ల ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప... గల్లీలో రైతు కన్నీళ్లు కనపించవా? వాళ్ల ఆర్తనాదాలు వివనపించవా? ఎన్నికల గోల తప్ప... ఎన్నో కష్టాలు పడుతున్న శ్రామికులపై కనికరం లేదా? సీట్లు, ఓట్ల పంచాయతీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా? ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా? పార్టీ ఫిరాయింపుపై ఉన్న దృష్టి... పంటనష్టంపై లేదెందుకు? దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా? హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు... రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా... సాగునీరు ఇవ్వడం చేతకాలేదు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా? అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుంది'అని కెటిఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగారూ రైతులంటే మీకు ఎందుకింత చిన్నచూపు? నిన్న పంటలు ఎండిపోతున్నా పట్టించుకోలేదు. నేడు వడగండ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదు. ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదిక్షణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా? అన్నదాతల ఆర్తనాదాలు వినిపించవా? ఎన్నికల గోల తప్ప... ఎన్నో కష్టాలు పడుతున్న రైతులపై కనికరం లేదా? సీట్లు,ఓట్ల పంచాయతీ తప్ప... అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా? ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# సద్గురు జగ్గీవాసుదేవ్‌కు బ్రెయిన్‌సర్జరీ



**న్యూఢిల్లీ, మార్చి 20:** ఇషా ఫౌండేషన్ అధిపతి సద్గురు జగ్గీవాసుదేవ్‌కు అత్యవసరంగా మెదడుకు సంబంధించి శస్త్రచికిత్స జరిగింది. ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో ఆయన్ను చేర్పించిన ఫౌండేషన్ ఆయనకు అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో వెంటనే చేసారు. మెదడులో వాపు, రక్తస్రావం అవుతుండటాన్ని గుర్తించిన వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స చేసారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నట్లు తెలిపారు. జగ్గీబాబా ఆసుపత్రిలో చేరారని తెలిసిన వెంటనే ఆయన అభిమానులు, ప్రముఖులు, సెలబ్రిటీలు సైతం ఆసుపత్రికి చేరుకుని ఆయన ఆరోగ్యంపై వాకబుచేసారు.సద్గురుబాబా వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు వెల్లువలా వచ్చాయి. ఆసుపత్రి వార్డునుంచే తన సోషల్‌మీడియా ఖాతానుంచి సద్గురు సందేశం ఇచ్చారు. సద్గురు పాక్షికంగా స్పృహలోకి వచ్చారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం కుదుటపడుతోందని ఆయన్ను చూసినవారు సోషల్‌మీడియాలో వెల్లడించారు. అపోలో ఆసుపత్రి న్యూరోసర్జన్లు ఆయన మెదడులో అవసరమైన చోట చిన్న పాటి కోతపెట్టి శస్త్రచికిత్సను పూర్తిచేసారు. ప్రస్తుతం నేను ఆసుపత్రిలోనే ఉన్నానని, శస్త్రచికిత్స జరిగిన దెబ్బతిన్న బ్రెయిన్‌తో ఆసుపత్రి బెడ్‌పై ఉన్నా అని చెపుతున్నట్లుగా సందేశం ఒకటి వెలువడింది. ఆసుపత్రి న్యూరాలజిస్టు వినీత్ సూరి బుధవారం ఆయన ఆరోగ్యంపై ట్వీట్‌చేసారు. నాలుగు వారాలుగా సద్గురు తలనొప్పితో బాధపడుతున్నారు. అయినా మహాశివరాత్రి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మార్చి 15 తర్వాత తలనొప్పి మరింత తీవ్రమయింది. ఆదివారం ఉదయం ఆసుపత్రికి వచ్చారు. వైద్యపరీక్షలునిర్వహించి మెదడులో రక్తస్రావం జరిగిందని గుర్తించాం. మా వైద్యబృందం వెంటనే శస్త్రచికిత్స చేసింది. ఊహించినదానికంటే వేగంగా కోలుకుంటున్నారని, త్వరలోనే సాధారణ జీవితానికి వస్తారని వివరించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగ్గీవాసుదేవ్‌కు ప్రధాని నరేంద్రమోడీ ఫోన్‌చేసారు. ఆయనతో మాట్లాడి ఆరోగ్యపరిస్థితిని వాకబుచేసారు. ఈ విషయాన్ని ప్రధాని తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. జగ్గీవాసుదేవ్ ఆరోగ్యంగా ఉండాలని, సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు.

# యాసంగి ధాన్యం ఏప్రిల్ నుంచి కొనుగోలు

### ఈ సీజనులో 1.25 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి

### రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు

### 7,200కు పైగా కేంద్రాల ఏర్పాటు

### నేడు ఆర్థిక, వ్యవసాయ, పౌరసరఫరాలు భేటీ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి పంట మరికొద్ది రోజుల్లో రైతుల చేతుల్లోకి రానుంది. యాసంగిలో రాష్ట్రం మొత్తం మీద 50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. తద్వారా మొత్తం 1.25 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. మరోపక్క రాష్ట్రంలో ఇప్పటికే కొన్ని జిల్లాల్లో యాసంగి వరి కోతలు మొదలయ్యాయి. నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో వరి చేల కోతలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఈ యాసంగి మార్కెటింగ్ సీజనులో ధాన్యం కొనుగోలు విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతీ ఏటా ప్రభుత్వం ఐకేపీ తదితర కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తోంది. ఈ సారి కూడా అదే విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ఏప్రిల్ మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలియవచ్చింది. కాగా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 7 వేల 200కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తొలుత వరి కోతలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తదుపరి విడతల వారీగా మిగిలిన వాటిని రైతులకు అందుబాటులోకి తీసుకు రానున్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గోనె సంచులు, రవాణా తదితర వాటిని అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. వేసవి దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణపై ఈ నెల 21వ తేదీన ఆర్థిక, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలు భేటీ కానున్నాయి. ఇందులో ప్రధానంగా ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమయ్యే నిధుల సమీకరణ, గన్నీ బ్యాగుల సేకరణ, రైస్ మిల్లర్లతో ఒప్పందం వంటి వాటితో సహా ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థలాల ఏర్పాటు, ట్రాన్స్‌పోర్టు తదితర అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు.

# బిజెపిలో చేరిన తమిళిసై

### తూత్తుకుడి లేదా చెన్నై సెంట్రల్‌నుంచి లోక్‌సభకు పోటీ?



**చెన్నై,మార్చి 20:** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. బుధవారం కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి రాష్ట్ర అద్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో ఆమె బిజెపిలో చేరారు. తమిళ్‌సైకి కిషన్‌రెడ్డికమలం కండువా కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. దాదాపు 20 ఏళ్లకుపైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న తమిళిసై బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంటు స్థానంనుంచి పోటీచేసి ఓడిపోయారు. అనంతరం ఆమెను కేంద్రం తెలంగాణ గవర్నర్‌గా నియమించింది. 2019 సెప్టెంబరు 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలుచేపట్టారు. ప్రత్యక్ష రాజకీయాలంటేనే ఇష్టమున్న ఆమె లోక్‌సభ ఎన్నికలకు ముందు గవర్నర్‌పదవికి రాజీనామాచేసారు. ప్రజాసేవకోసం తిరిగి వెళుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఆమె తిరిగి బిజెపిలోచేరారు. తమిళనాడులోని చెన్నైర సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపిస్థానంనుంచి పోటీచేసే ఛాన్స్ ఉన్నట్లు బిజెపి నేతలు చెపుతున్నారు. సాధారణంగా రాజకీయాల నుంచి తప్పుకున్నవారు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి,గవర్నర్ లాంటి రాజ్యాంగబద్ధమైన పదవుల్లో నియమితులు అవుతారు. ఆ పదవిపూర్తయిన తర్వాతక్రమంగా రాజకీయాలనుంచి తప్పుకుంటారు. కానీ ఇప్పటివరకూ తెలంగాణకు గవర్నర్‌గా, పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న 62 ఏళ్ల తమిళిసై సౌందరరాజన్ పదవీకాలం పూర్తికాకముందే రాజీనామాచేసారు. ఆవెంటనే బిజెపి కండువా కప్పుకోవడంతోనే కొన్నిరోజులుగా వస్తున్న ఊహాగానాలకు తెరపడింది.

గతంలో తమిళనాడు బిజెపిఅధ్యక్షురాలిగాపనిచేసిన తమిళిసై సౌందరరాజన్‌ను ఆపార్టీ తెలంగాణకు రెండవ గవర్నర్‌గా నియమించింది. తాజాగా ఆమె పదవులకు రాజీనామాచేసి తిరిగి కమలం గూటికిచేరడంతో ఎన్నికల్లో పోటీకి ఆసక్తిచూపిస్తున్నారు. గతంలోకూడా ఇద్దరు ప్రముఖులు గవర్నర్లుగా పనిచేసి పదవీవిరమణచేసిన తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. వారే అరుణచాల్ ప్రదేశ మాజీ గవర్నర్ ఆర్మీమాజీ చీఫ్ జనరల్ జోగిందర్ జశ్వంత్‌సింగ్ కూడా అలాగే వచ్చారు. కేరళ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా పనిచేసిన కుమ్మనం రాజశేఖరన్‌కూడా గవర్నర్ పదవికి రాజీనామాచేసి ఎన్నికల్లో పోటీచేసారు. 2019 లోక్‌సభ ఎన్నికల వేళ మిజోరమ్ గవర్నర్‌గా ఉన్న రాజశేఖరన్ ఎన్నికలకు కొద్దిరోజుల ముందే రాజీనామా చేసారు.




# అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి కిడ్నాప్

### ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

### 1200 డాలర్లు డిమాండ్ చేస్తూ కిడ్నాపర్ల ఫోన్ కాల్స్

**హైదరాబాద్ (నాచారం), మార్చి 20 ప్రభాతవార్త:** అమెరికాలో ఇటీవల తెలుగు విద్యార్థుల హత్యలు, కిడ్నాప్‌లు ఎక్కువవు తున్నాయి. తాజాగా మరో తెలుగు విద్యార్థి కిడ్నాప్‌కు గురయ్యాడు. అమె రికాలో మాస్టర్స్ చదువుతున్న హైదరాబాద్‌లోని నాచారం ఓల్డ్ విలేజ్ అంబేద్కర్ నగర్‌కు చెందిన అబ్దుల్ మహ్మద్ (25) కిడ్నాప్‌కు గరయ్యాడు. ఈ ఘటనతో విద్యార్థి తల్లి,తండ్రులు తీవ్ర ఆందోళనకు చెందుతున్నారు. క్లీవ్‌ల్యాండ్ డ్‌లోడ్రగ్స్ ముఠానే ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్లు తెలిసింది. ఓహియా స్టేట్ లోని క్లేవ్ ల్యాండ్ యూనివర్సిటీలో అబ్దుల్ మహ్మద్ ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ(ఐటీ)లో మాస్టర్స్ డిగ్రి చదువుతున్నాడు. ఇదిలా ఉండగా ఈ నెల 7 నుంచి ఆయన ఆచూకి లేక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గుర‌వుతున్నాడు. ఈ క్రమంలో నాచారంలో ఉండే అబ్దుల్ మహ్మద్ తండ్రి ఎండి.సలీమ్‌కు కిడ్నాపర్ల నుంచి గుర్తు తెలి యని వ్యక్తుల నుంచి ఫోన్ వచ్చిందని, అబ్దుల్‌ను తాము కిడ్నాప్ చేశామని అతనిని విడుదల చేయాలంటే 1200 డాలర్లు డిమాండ్ చేసినట్లు బాదితుడి తండ్రి సలీమ్ పేర్కొన్నాడు. 1200వందల డాలర్లు పంపిస్తే అతనిని సురక్షి తంగా విడుదల చేస్తామని బెదిరించినట్లు సలీమ్ తెలిపాడు. లేదంటే అబ్దుల్ కిడ్నీ అమ్మేస్తామని బెదిరించి నట్లు తెలిసింది. దీంతో వారు ఆందోళనతో అమెరికా లోని క్లీవ్ ల్యాండ్ డివిజన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదే విధంగా మార్చి18న చికాగో లోని భారత కాన్సులేట్‌ను కూడా ఆశ్రయించారు. తనతో ఈ నెల 7న చివరి సారిగా అబ్దుల్ ఫోన్‌లో మాట్లాడటం జరిగిందని తల్లి అబ్దుల్ అబేదా, తండ్రి సలీమ్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుడు క్షేమంగా వచ్చేవి దంగా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. మరో వైపు క్లీవ్ ల్యాండ్ పోలీసులు అబ్దుల్ మహ్మద్ అదృశ్యంపై కేసు నమోదుచేసి లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

# వెలువడిన టెట్ సమగ్ర నోటిఫికేషన్

### రాత్రి 9గంటల తరువాత అప్‌లోడ్ చేసిన పాఠశాల విద్య శాఖ

### 27 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను బుధవారం రాత్రి 9 గంటల తరువాత పాఠశాల విద్య శాఖ అప్‌లోడ్ చేసింది. ఈ నెల 14న నోటిఫికేషన్ జారీ చేసిన పాఠశాల విద్య కమిషనర్ 20న(బుధవారం) సమగ్ర నోటిఫికేషన్‌ను అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు. ఈ నేప థ్యంలోనే బుధవారంరాత్రి టీఎస్ టెట్-2024 సమగ్ర నోటిఫికేషన్‌ను అందుబాటులోకి తెచ్చారు.పాఠశాల విద్య అధికారిక వెబ్‌సైట్‌లో టీఎస్ టెట్-2024 సమగ్ర నోటిఫికేషన్ అప్‌లోడ్ చేశారు. టీఎస్ టెట్-2024కి సంబంధించిన పూర్తి వివరాలు పాఠశాల విద్య శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. దరఖాస్తులను ఈ నెల 27నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పరీక్షను సీబీటీ విధానంలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఇక పరీక్షలను మే 20నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL — II AT HYDERBAD

I A. Nos.556 & 557 OF 2024
IN
0.A No.2936 OF 2017

Between : Stressed Assets Stabilization Fund,5th Floor, IDBI Tower, WTC Complex, Cufe Parade, Mumbai — 400 005,
Rep. by its Assistant General Manager. Petitioner / Applicant Bank

And...

1) M/s.Galada Power & Telecommunication Limited,
Rep. by its Managing Director & Others. Respondents / Defendants

SUBSTITUTED SERVICE OF NOTICE
UNDER RULE 23 (viii) OF DRT (PROCEDURE) RULES, 1993

To,
R-8) Smt.Snehalata Galada, W/o.D.C. Galad, R/o.Plot No.427,Road No.20, Jubilee Hills, Hyderabad — 500 033.
R-9) Sri Shail Galada, S/o.D.C. Galada, R/o.Plot No.427, Road No.20, Jubilee Hills, Hyderabad — 500 033.
R-10) Sri Shashi Galada, S/o.D.C. Galada, R/o.Plot No.427, Road No.20, Jubilee Hills, Hyderabad - 500 033.

Whereas, the Petitioner filed IA No.556/2017 seeking to set aside the abatement and I.A No.557/2024 seeking to bring Respondents No.8 to 10 as Legal Heirs of deceased Defendant No.2 on record in 0.A.No.2936/2017. The Notices sent in the above IAs have been returned undelivered and hence the Hon'ble Tribunal ordered paper publication in "Vaartha" Telugu Daily News Paper, Hyderabad Edition and posted the case to 3.5.2024.
Given under my hand and the seal of this Tribunal on this day of March, 2024.

Assistant Registrar
Debts Recovery Tribunal -II, 1st Floor ,Triveni complex,Abids Hyderabad

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

నం.Pub/8/ప్రకటన ఏజన్సీలను జాబితాలో చేర్పుకు /2024
తేది: 20.03.2024
SCR-2024 పై 'ప్రకటన ఏజన్సీల యొక్క జాబితాలో చేర్పు కొరకు' నోటీసు

PUB/0296

దక్షిణ మధ్య రైల్వే (SCR) దాని అడ్వర్‌టైజింగ్/పబ్లిసిటీ అవసరాల నిమిత్తం ప్రకటనల ఏజన్సీల యొక్క జాబితాలో వాటి చేర్పుకు ఉద్దేశించింది. ఆ ప్రకారం SCR కు అడ్వర్‌టైజింగ్ ఏజన్సీల ఎమ్‌ప్యానల్‌మెంట్ కొరకు దరఖాస్తులు కోరుతోంది. జాబితాలో చేరిన తేది నుండి ప్రకటనల ఏజన్సీలుగా ఎంపికైన ప్యానల్‌కు రెండు సంవత్సరాలు చెల్లుబాటు ఉంటుంది. ఎమ్‌ప్యానల్‌మెంట్ అయిన అడ్వెర్‌టైజింగ్ ఏజన్సీలు (ఎ) సృజనాత్మక పబ్లిసిటీ క్యాంపైన్‌లు (బి) వివిధ వార్తా పత్రికలు/ప్రచురణలకు భారత దేశ మంతటా వేర్వేరు ప్రదేశాలలో వివిధ భాషలలో DAVP రేట్‌లతో ప్రకటనల విడుదల (డిస్‌ప్లే మరియు టెండర్ ప్రకటనలు) (సి) ఇందులో జతపరిచిన నియమ నిబంధనల డాక్యుమెంట్‌లో నిర్దేశించబడిన ఇతర అనుబంధ సర్వీసులు సంబంధించిన రైల్వే పనులకు చెందిన విధులు నిర్వర్తించవలసి వుంటుంది.

అడ్వెర్‌టైజింగ్ ఏజన్సీల దరఖాస్తుదారుడు అన్ని అర్హతా ప్రమణాలను నెరవేర్చగలగడానికి అవసరమైన ధృవీకరణ డాక్యుమెంట్‌లను దరఖాస్తుతో మరియు 2024-దక్షిణ మధ్య రైల్వే ప్రకటన ఏజన్సీల ఎమ్ ప్యానల్‌మెంట్‌కు నిర్దేశించబడిన నియమ నిబంధనల ప్రకారం మూల్యాంకన కొరకు సృజన కల్పనాత్మకతలు మరియు ప్రదర్శనలు దాఖలు చేయవలెను.

దక్షిణ మధ్య రైల్వే-2024కు అడ్వర్‌టైజ్‌మెంట్ ఏజన్సీల ఎమ్‌ప్యానల్‌మెంట్‌కు నియమ నిబంధనల డాక్యుమెంట్ జతపరిచిన కవరింగ్ లెటర్‌తో సహా దక్షిణ మధ్య రైల్వే అధికారయుత వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in నుండి డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

18% GST తో దరఖాస్తు ధర రూ.5,900/- (రూపాయలు అయిదు వేల తొమ్మిది వందలు మాత్రమే) మరియు ఆ సొమ్ము నాన్-రిఫండబుల్ అయివున్నది. దరఖాస్తు ఫారం ధరను షెడ్యూల్డ్/నేషనలైజ్డ్ బ్యాంక్ నుండి ప్రిన్సిపల్, ఫైనాన్షియల్ అడ్వైజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికిందరాబాద్ పేరిట తీసిన బ్యాంక్ డ్రాఫ్ట్ రూపేణా దరఖాస్తుతో తప్పక దాఖలు చేయవలెను. విఫలమయినట్లయితే దరఖాస్తు మొత్తానికి తిరస్కరించబడుతుంది.

దరఖాస్తు ఏజన్సీలు బయానా (EMD) రూ.1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, పేరిట ఏ షెడ్యూల్డ్/జాతీయ బ్యాంక్ ద్వారా తీసిన డ్రాఫ్ట్ రూపేణా సికింద్రాబాద్‌లో చెల్లింపుపొందడానికి వీలుగా తప్పనిసరిగా డిపాజిట్‌గా సమర్పించవలెను. లేదా నగదును క్యాష్ కార్యాలయంలో అందచేయవచ్చును. దరఖాస్తుకు ఒరిజినల్ సొమ్ము రసీదు తప్పక జతపరచవలెను. విఫలమైతే దరఖాస్తు మొత్తానికి తిరసరించబడుతుంది.

చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, సౌత్ సెంట్రల్ రైల్వే, 3వ అంతస్తు, రైల్ నిలయం, సికిందరాబాద్-500025 వారికి చిరునామాకు సీల్డ్ కవర్‌లో 2024 దక్షిణ మధ్య రైల్వే అడ్వెర్‌టైజింగ్ ఏజన్సీల ఎమ్‌ప్యానల్‌మెంట్ కొరకు నిర్దేశించబడిన డాక్యుమెంట్ నియమ నిబంధనలకు అవసరమైన సపోర్టింగ్ నిరూపణల డాక్యుమెంట్‌తో సహా నిర్దేశిత నమూనాలో సక్రమంగా నింపబడిన దరఖాస్తును దాఖలు చేయవలెను.

గమనిక: చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, సౌత్ సెంట్రల్ రైల్వే, 3వ అంతస్తు, రైల్ నిలయం, సికిందరాబాద్ 500025 యొక్క కార్యాలయం వద్ద ఏర్పాటు చేయబడిన దరఖాస్తుల బాక్స్‌లో 15.04.2024న 14.30గం. వరకు అన్ని విధాల పూర్తి చేయబడిన దరఖాస్తులను వేయవచ్చును.

ముఖ్యమైన తేదీలు మరియు సమయాలు ఈ క్రింది విధంగా

| | |
|---|---|
| ప్రి-బిడ్ సమావేశం | 08.04.2024న 15.00గం. CPRO యొక్క కార్యాలయం వద్ద |
| SCR యొక్క అధికారయుత వెబ్‌సైట్ అనగా www.scr.indianrailways.gov.in నుండి దరఖాస్తు ఫారం డౌన్‌లోడింగ్ కొరకు చివరి తేది | 15.04.2024 10.00గం. వరకు |
| దరఖాను స్వీకరణకు తేదీ మరియు సమయం | 15.04.2024 14.30గం.వరకు |
| దరఖాస్తుల బాక్స్ తెరచు తేదీ, సమయం | 15.04.2024న 15.00గం. |

నిర్దేశిత తేదీ, సమయం దాటిన తర్వాత అందిన దరఖాస్తులు అంగీకరించబడవు. ఏది ఏమైనా ఎటువంటి ఆలస్యానికి దక్షిణ మధ్య రైల్వే బాధ్యత వహించదు.

A0375 చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి, దక్షిణ మధ్య రైల్వే.


చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.

-సెక్కర్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలోఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే అన్నంపెట్టే రైతన్నలు ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగి కృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందలుకాదు వేల సంఖ్యలో ఆత్మాహుతైపోతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుసంక్షేమమే తమ ధ్యేయమని, అందుకు శాయశక్తుల కృషి చేస్తున్నామని ఆయా రాష్ట్రాల పెద్దలు, అటు కేంద్రపెద్దలు ఎన్నిమార్లు ప్రకటించినా మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలంగాణలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా లాంటిపథకాలు ప్రవేశపెట్టడంతో రైతులకు కొంత ఊరట కలిగించినమాట వాస్తవమే. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాటిని పేరుమార్చో మరోరకంగానో కొనసాగించడమే కాదు మరింతగా పెంచి అందిస్తామని హామీలిచ్చారు. రైతు భరోసా కింద ఐదు ఎకరాల లోపు ఉన్నవారికి డబ్బు బ్యాంకుల్లో వేసే కార్యక్రమం ప్రారంభించారు. రుణమాఫీ ఈ కసరత్తు చేస్తున్నట్లు చెపుతున్నారు. ఇప్పుడే కాదు అంతకుముందు ప్రభుత్వాలు కూడా స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద వేలాది కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చారు. అయినా రైతుల పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా రోజురోజుకూ మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగం ఒక పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఇప్పుడు తాజాగా తలతాకట్టుపెట్టి శక్తికి మించిన అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి శ్రమంతా చేసిన తర్వాత తీరా నోటికి అందే సమయంలో గత మూడురోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు తుడిచిపెట్టుకొని పోవడంతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పిట్టల్లా రాలిపోతున్నారు. ఒకవైపు అప్పుల భారం, మరోవైపు పంటల పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆదిలాబాద్, హన్మకొండ జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత శనివారం నుండి మొదలైన అకాల వర్షాలు రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. వడగండ్లతో కూడిన వర్షాల వల్ల దాదాపు యాభైవేల ఎకరాలకుపైగా నోటికి అందనున్న పంటను ధ్వంసం చేశాయి. నష్టం వందకోట్లపైనే ఉండొచ్చని అధికార వర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇక మామిడి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. యేడాదంతా కష్టపడి శ్రమంతా చేసి పెట్టుబడి అంతా పెట్టి మరో రెండు నెలల్లో పండ్లు చేతికి అందుకోనున్న దశలో ఈ అకాల వర్షాలతో పూతలు, పిందెలు, మరికొన్ని చోట్లకాయలు కూడా భారీగా రాలిపోయాయి. మార్చి మూడో వారంలోనే ఈపరిస్థితి ఉంటే ఏప్రిల్, మేలో ఎలా ఉంటుందోననే ఆందోళన రైతుల్లోనెలకొన్నది. వారిలో ఆత్మ స్థైర్యం కలిగించాల్సిన అవసరం ఉన్నది. నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన తరుణమిది. ఇలాంటి సమయంలో సబ్సిడీలు, మాఫీలు ఇచ్చి రైతులను భిక్షగాళ్లుగా మారుస్తున్నారని కొందరు విమర్శలు చేసేవారు ఉన్నారు. ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేయడానికి కూడా వెనుకాడడం లేదు. కానీ ఒక్కవిషయం దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద ఎన్నిలక్షల కోట్లు మాఫీలు ఇస్తున్నారో, సబ్సిడీలు అందచేస్తున్నారో పెద్దలకు తెలియంది కాదు. ఖాయిలాపడ్డ పరిశ్రమల యాజమాన్యాలకు ఎంతటి చేయూతనిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అలా ఇవ్వడం తప్పని చెప్పడం లేదు. అదే సిద్ధాంతాన్ని ఇక్కడ కూడా వర్తింప చేయడం ధర్మసమ్మతం. వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉందనే విషయం వాస్తవం. జపాన్, అమెరికా వంటి దేశాలు అత్యంత ప్రోత్సాహకాలు ప్రకటించి రైతును ఆదుకుంటున్న విషయం అందరికి తెలిసిందే. ఒక పక్క అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్పత్తుల్లో నిమగ్నమవుతుంటే మనదేశంలో అంతంత మాత్రం ప్రోత్సాహకాలతో కాలం చెల్లిన పద్ధతులతో పోటీపడాలని ఆశించడం ఎంత సమంజసమో ఆలోచించాలి. ప్రధానంగా ప్రకృతి కన్నెర్ర చేసినా తట్టుకొని అన్నదాతలు బయటపడగలుగుతున్నారు. కానీ తోటి మనిషి చేస్తున్న దగా నుంచి కోలుకోలేకపోతున్నాడు. ముఖ్యంగా వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకం కావడంతో విత్తిన తర్వాత మొలకెత్తకపోవడం, మొలిచినా తీరా పంట దిగుబడులు రావాల్సిన సమయంలో కాపు లేకపోవడంతో రైతులు కృంగిపోతున్నారు. ఏమి చేయాలో తెలియడం లేదు. ఎవరికి ఫిర్యాదు చేయాలో వారికి అర్థం కాదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. రైతుల్లో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతున్నది. ఇది ఏమాత్రం దేశానికి క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత నాయకులందరిపైన ఉంది.

కోపం పట్టుపురుగు లాంటిది. ఆకులా మనల్ని తిన్న తర్వాతనే ఆవేశమనే దారాన్ని బయటకు కక్కుతుంది.



ఫ్రాంక్లిన్

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### మాతృభాషనే అమలు చేయాలి

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. అందుకు అనుగుణంగా వచ్చేవిద్యాసంవత్సరం నుంచేఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించడానికి, ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యా బోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎసి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### టెట్ తెలుగు పేపర్ మూడు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్ లోపాలను సవరించాలని డిఈడి, బిఈడి, అభ్యర్థులకు న్యాయంచేయాలి. టెట్ పేపర్ రెండు తెలుగు భాషా పండితులకు సంబంధంలేని సోషల్ సబ్జెక్టు టెట్‌లో 60మార్కులు ఉండటం వల్ల చాలా నష్టపోతున్నారు. ప్రతిసారి టెట్‌విషయంలో నష్టం జరుగుతుంది. భాషా పండితులకోసం స్పెషల్ టెట్ తెలుగు పేపర్ మూడు నిర్వహించాలి. పేపర్ 1 నుంచి 8వ తరగతిలోపు పేపర్ 2లో 10వ తరగతి లోపు ఉండేలా చూడాలి. టెట్ లోపాలు సవరించి న్యాయం చేయాలి.

-దేవులపల్లి రమేశ్, హైదరాబాద్

### బృహత్తరమైన తీర్పు

సుప్రీంకోర్టు బృహత్తరమైన తీర్పును వెలువరించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వివిధ పార్టీలకు సంబంధించిన బాండ్ల వివరాలు పేర్లతో సహా బయటపెట్టాలి అని చెప్పడమే ఆ మహత్తర తీర్పుకు కారణం. అయితే మేము చెప్పేవరకు ఆ పని చేయరా అంటూ కోర్టు కొంత అసహనం వ్యక్తం చేయడం ఇక్కడ గమనించదగ్గ అంశం.

-భారత అవినాష్, జనగామ

### ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికలకోడ్ నియమాలు ఉల్లంఘించినందుకు కొన్ని చోట్ల విఆర్వోలను, వాలంటీర్లను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి. మధ్యాహ్న భోజన పథకం కొరకు పంపిణీ చేసే గ్రుడ్లపై నిర్దిష్ట దశ రంగు కోడ్ మాత్రమే ఆమోదించబడుతుంది. ఎలాంటి స్టాంప్ ఉండకూడదు. చిక్కీలుఇప్పటికే పంపిణీ చేయబడినందున, రేపర్ లేకుండా చిక్కీలు పిల్లలకు పంపిణీ చేయాలి. తొలగించబడిన చిక్కీరేపర్‌లను సేకరించిసురక్షితంగా పారవేయాలి. అలాగే బియ్యం సంచులను, రాగి, బెల్లం పొడులు కవర్లను సురక్షితంగా పారవేయాలి. పాఠశాలలో వివిధ పథకాలకి సంబంధించిన పోస్టర్స్ తొలగించాలి. టాబ్‌ల స్టిక్కర్లు తొలగించాలి. ఎన్నికల నియమావళి ఉన్నంతవరకు విద్యార్థులు బెల్టులు ధరించరాదని తెలపాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఒకే దేశం ఒకే ఎన్నిక

ఒకేదేశం ఒకే ఎన్నిక ద్వారా జమిలిఎన్నికలు జరపాలనుకోవడం అభినందించదగ్గదే. అయితే వివిధ రాష్ట్రాల్లో విస్తీర్ణం, ఓటర్లు తక్కువగా ఉన్నా చట్టసభ స్థానాలు ఎక్కువగా ఉన్నాయి. వివిధ కులాల రిజర్వేషన్ల శాతం, ప్రభుత్వ ఉద్యోగుల నియామకం, పదవీ విరమణ వయస్సు, కరవు భత్యం, కిస్తీలు, విద్యుత్, రవాణా చార్జీలు, ఉన్నత విద్యాభ్యాస రుసుములు వంటి ఎన్నో రాష్ట్రానికి, రాష్ట్రానికి పొంతన లేకుండా ఉన్నాయి. ఒకే కులం ఓ రాష్ట్రంలో ఉన్నత, పక్క రాష్ట్రంలో వెనుకబడిన లేదా మరో వర్గం పరిధిలో ఉండడంతో సామాజిక సమతుల్యం బీటలు వారుతున్నాయి. వ్యత్యాసాలన్నీ సరిచేసి ఒకే ప్రజా, ఒకే దేశం ప్రజా హక్కులను పరిగణనలోకి తీసుకొని జమిలి ఎన్నికలపై నిర్ణయం ప్రకటిస్తే బాగుంటుంది.

–యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### మంచినీళ్ల అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిటకోట్ల రూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్లవ్యాపారం నడుస్తుంది

-కె.సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం ఎంతో కీలకం

*ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాన మంత్రితో కూడిన ముగ్గురు సభ్యులలో ఇరువురు అధికార పార్టీకి చెందినవారు కావడం వల్ల కమిషనర్ల ఎంపికలో ఏదైనా పక్షపాతం కనిపించినా నియమితులైన అధికారులు చిత్తశుద్ధి కలిగినవారైతే ఎటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకానికి నిర్దిష్టమైన విధానం లేకపోయినా ఎన్నికల కమిషనర్లుగా పని చేసినవారు ఎన్నో ప్రజామోదమైన సంస్కరణలను అమలు చేశారు. 1990నుంచి 1996 సంవత్సరం వరకు భారత ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన టి.ఎన్.శేషన్ రాజకీయ పార్టీలను, ఆ పార్టీలనేతలకు సింహస్వప్నమయ్యారు. కొత్త నియమితులైన కమిషనర్లు త్వరలో జరగనున్న జనరల్ ఎలక్షన్‌ను సజావుగా సమర్థంగా నిర్వహిస్తారని ఆశిద్దాం.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ప్రజాస్వామ్యంలో ప్రజలేప్రభువులు. ప్రజలు తమ సర్వసత్తాక హక్కును ఎన్నికలసమయంలో ప్రజా ప్రతినిధులకు దకలు చేస్తారు. ఎన్నికల ప్రక్రియను నిర్వహించే బాధ్యత ఎన్నికల సంఘానిది. ప్రజాస్వామ్యం పరిరక్షించడంలో ఎన్నికల సంఘం పాత్ర చాలా కీలకమైనది. ప్రజల మనోభావాలకు అనుగుణమైన ప్రభుత్వం ఏర్పడాలంటే ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించాలి. ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం లేకుండాపోతుంది. అయితే ప్రస్తుతంఎన్నికల సంఘం కమిషనర్ల ఎంపిక విధానం పట్ల విమర్శలు వస్తున్నాయి. విమర్శలు పట్టించుకోకుండానే ప్రధానమంత్రిమోడీ ఖాళీగా ఉన్న రెండు ఎన్నికల కమిషనర్ల పోస్టులలో జ్ఞానేష్ కుమార్, సుబ్బీర్ సింగ్ అనే ఉన్నతాధికారులను నియమించినట్టు ప్రకటించారు. భారత రాజ్యాంగంలోని 324 ఆర్టికల్ లో ఎన్నికల సంఘం ఏర్పాటుకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఈ ఆర్టికల్ 324లో ఎన్నికల సంఘం స్వతంత్ర, నిష్పక్షపాత పనితీరును పరిరక్షించడానికి నిర్ధారించే నిబంధనలను నిర్దేశించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు పదవీకాలానికి భద్రత కల్పిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించాలంటే ఎటువంటి పద్ధతులను అవలంభిస్తారో ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలన్నా అదే పద్ధతులను పాటించాల్సి ఉంటుంది. మరో మాటలో చెప్పాలంటే, నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత కారణంగా, ప్రత్యేక మెజారిటీతో పార్లమెంటు ఉభయ సభలు చేసిన తీర్మానం ఆధారంగా మాత్రమే రాష్ట్రపతి అతన్ని తొలగించడం సాధ్యం అవుతుంది. 1950 జనవరి 25న రాజ్యాంగం ప్రకారం భారత ఎన్నికల సంఘం ఏర్పడింది. ఇది శాశ్వత రాజ్యాంగ సంస్థ. 1990వ సంవత్సరం వరకు ఎన్నికల కమిషనర్‌గా ఒకే వ్యక్తి బాధ్యతలు నిర్వహించినప్పటికీ ఎన్నికల కమిషన్‌గా ఒకసారి నియమితులైన తర్వాత తన సర్వీసులను ఎవరి దయాదక్షిణ్యాలపై ఆధారపడకుండా నిష్పాక్షికంగా నిర్వహించడానికి ఈ ఏర్పాటు చేశారు. మొదట్లో ఒక కమిషనరు ఉండేవాడు. 1989 అక్టోబరు 16న మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించారు. అయితే అది కేవలం 1990 జనవరి 1వరకు మాత్రమే కొనసాగింది. మళ్లీ 1993 అక్టోబరు 1న ఈ నియమకాలు జరిగాయి. అప్పటి నుండి ముగ్గురు సభ్యుల కమిషను బాధ్యతలు నిర్వహిస్తూ వస్తూంది. రాష్ట్రాలకు చెందిన ఎన్నికల కమిషనర్లను ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫార్సుపై తప్ప ఇతర విధానాల ద్వారా తొలగించలేరు. అయితే 324 ఆర్టికల్‌లో రాజ్యాంగం ఎన్నికల కమిషన్ సభ్యుల అర్హతలను (చట్టపరమైన విద్యా, పరిపాలనా, లేదా న్యాయపరమైన) విధానాన్ని నిర్దేశించలేదు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను పార్లమెంటుకు అప్పగించింది. 1990వ సంవత్సరం వరకు ఎన్నికల సంఘం ప్రధాన అధికారిని పార్లమెంటు సూచన మేరకు భారత రాష్ట్రపతి నియమిస్తూ వచ్చారు. ప్రధాన మంత్రి అధ్యక్షతతో కూడిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ




మూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు లేదా అత్యధిక సభ్యులు కలిగిన ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యుడుతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల అధికారి, ఇతరు ఇరువురు సభ్యులను ఎంపిక చేస్తే వారిని రాష్ట్రపతి నియమించే విధంగా ఉండాలంటూ ఎన్నికల సంస్కరణలలో భాగంగా 1990 దినేష్ గోస్వామి కమిషన్, 2015వ సంవత్సరంలో లా కమిషన్‌ల సూచన చేసింది. ఎన్నికల కమిషన్‌కు చెందిన చీఫ్ ఎలక్షన్ కమిషన్, ఎలక్షన్ కమిషనర్లను కొలిజియం విధానంలో నియమించాలని కోరుతూ 2015వ సంవత్సరంలో అనూప్ బరన్‌వాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సంస్కరణ కమిషన్లు చేసిన సూచన ఆర్టికల్ 142కు అనుకూలంగా ఉందా? లేదా? అని సుప్రీంకోర్టు పరిశీలించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతోకీలకమైన చీఫ్‌ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకం గౌరవంగా ఉండాలని వ్యాఖ్యానించింది. అందువల్ల ఎలక్షన్ కమిషనర్లకు సంబంధించి పార్లమెంటులో నిర్దిష్టమైన చట్టం చేయాలని, అంతవరకు సంస్కరణ కమిషన్‌ల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లుకు డిసెంబరు 12వ తేదీన రాజ్యసభ ఆమోదం తెలుపగా, శీతాకాలం సమావేశాలలోనే లోక్‌సభ ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లులో 1990లో దినేష్ గోస్వామి కమిషన్, 2015వ సంవత్సరంలో లా కమిషన్‌లు సూచినట్టుగా ఎలక్షన్ కమిషన్ నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సభ్యునిగా పేర్కొనకుండా ప్రధాన మంత్రి సూచించిన కేంద్రమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ప్రధానమంత్రి అధ్యక్షునిగా పేర్కొన్నారు. నియామక కమిటీలో ప్రధాన న్యాయమూర్తికి స్థానం కలిపించకపోవడమే కాకుండా ప్రధాన మంత్రి సూచించిన మరో కేంద్ర మంత్రి సభ్యునిగా నియమించడం వల్ల ఎలక్షన్ కమిషనర్ల నియామకంలో అధికారపార్టీ పక్షపాతం చూపించే అవకాశం ఉంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ముందు కేంద్ర న్యాయశాఖ మంత్రితో కూడిన సెర్చ్‌కమిటీ ఎన్నికల కమిషనర్లుగా నియమించడానికి అర్హతకలిగిన అధికారుల జాబితాలను రూపొందిస్తుంది. ఆ జాబితాను ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీకి సమర్పిస్తుంది. ప్రస్తుతం ఖాళీలను పూర్తి చేయడానికి సెర్చ్ కమిటీ 200 మంది అధికారుల దరఖాస్తులు పరిశీలించిన తర్వాత పంపిన అయిదుగురు అధికారులలో ఇరువుని ప్రధాన మంత్రి కమిటీ ఎంపిక చేసింది. అయితే ఆరోపణలను పట్టించుకోకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇరువురు సెక్రటరీ స్థాయి అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తూ మార్చి 14వ తేదీఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాన మంత్రితో కూడిన ముగ్గురు సభ్యులలో ఇరువురు అధికార పార్టీకి చెందిన వారు కావడం వల్ల కమిషనర్ల ఎంపికలో ఏదైనా పక్షపాతం కనిపించినా నియమితులైన అధికారులు చిత్తశుద్ధి కలిగినవారైతే ఎటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకానికి నిర్దిష్టమైన విధానంలేకపోయినా ఎన్నికల కమిషనర్లుగా పని చేసినవారు ఎన్నో ప్రజామోదమైన సంస్కరణలను అమలు చేశారు. 1990నుంచి 1996 సంవత్సరం వరకు భారత ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన టి.ఎన్.శేషన్ రాజకీయ పార్టీలను, ఆ పార్టీలనేతలకు సింహస్వప్నంమయ్యారు. కొత్త నియమితులైన కమిషనర్లు త్వరలో జరగనున్న జనరల్ ఎలక్షన్‌ను సజావుగాసమర్థంగా నిర్వహిస్తారని ఆశిద్దాం. ●

# గాజాలో తరుముకొస్తున్న కరవును ఆపేదెలా?

డి.జె.మోహన రావు

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ 2024 మార్చి 18న విడుదల చేసిన నివేదిక ప్రకారం గాజాలో మారణహోమం ఆగకపోతే మే నెల 2024 నాటికి పాలస్తీనా లోని గాజా ఉత్తర ప్రాంతం కరవుకోరల్లో చిక్కుకుంటుందని అలాగే మిగిలిన ప్రాంతం కూడా ప్రమాదకరంగా మారబోతుందని హెచ్చరించింది. కరవు పరిస్థితులను గుర్తించడంలో మిలియన్ల మంది ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ప్రతిస్పందనను తెలియచేయడంలో ఐపిసి కీలకపాత్ర పోషిస్తుంది. ఐపిసి ప్రకటన గాజా ప్రజలు ఎదుర్కొంటున్న భయంకరమైన పరిస్థితిని ఎత్తిచూపింది. సంక్షోభానికి ముందు గాజాలో జనాభాకు సరిపోయినంత ఆహారం ఉండేది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో 0.8శాతం మంది మాత్రమే తీవ్రమైన పోషకాహార లోపంతో ఉండేవారు. ఉత్తర ప్రాంతాలలో ఈ ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 12.4 శాతం, 16.5శాతం మధ్య ఉంది. ఇప్పుడు ప్రజలు చనిపోతున్నారు. ఇంకా చాలామంది అనారోగ్యంతో ఉన్నారు. బయట నుండి ఎక్కువ ఆహారాన్ని అనుమతించకపోతే మిలియన్ మందికిపైగా ప్రజలు ఆకలి విపత్తు ఎదుర్కొంటారు. గాజాలో సగం మంది సుమారు 10లక్షల ప్రజలు ఆహార భద్రతను కలిగిలేరు. ఉత్తర భాగం జనాభాలో 70 శాతం అంటే సుమారు 2,10,000 మంది కరవు విపత్తులో భాగం అవుతారు. మానవతా సంస్థలు పంపించే ఆహారంతో కూడిన ట్రక్కులను గాజాలోనికి పంపించకుండా మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్ దళాలు ఈ విపత్తుకు కారకులవుతారు. ఇప్పటికీ ఈ ప్రాంతాలలో సరిపడినంత తాగునీరు లభ్యం కావడంలేదు. పిల్లలు తినడానికి పెద్దలు తమ భోజనాన్ని తగ్గిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి వేలాది మంది జీవితాలు, ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలను



చూపుతుంది. తీవ్రమైన పోషకాహార లోపం వలనఇతరేతర అంటువ్యాధులు సోకి పిల్లలు మరణిస్తున్నారు. పరిశుభ్రత, పారిశుధ్య సేవల లోపం దీర్ఘకాలిక ప్రభావాలు చూపిపిల్లలు మొత్తం ఎదుగుదలను నిరోధిస్తుంది. కరవు పరిస్థితుల్లో గాజా ప్రాంతంలో ప్రాణాలను రక్షించే శస్త్రచికిత్సలు లేకపోవడం, అవయవాలను కోల్పోయే జనాలు, కేన్సర్ డయాబెటిస్‌తో బాధపడుతున్న రోగులు, జన్మనిచ్చిన తల్లులు, నవజాత శిశువులు, అందరూ ఆకలితో బాధపడటం దానిని వెంటాడే వ్యాధుల నుండి కోలుకోవడానికి ప్రయత్నించడం కరవు పరిస్థితుల్లో కలగొచ్చు. కరవు రాకుండా ఉండాలంటే ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాలి. గాజాలోని అన్ని కీలకమైన ఆస్పత్రులలో మరింత పోషకాహారం, స్థిరీకరణ కేంద్రాలను జోడించాల్సిన అవసరం ఉంది. స్థానికంగా పోషకాహార లోపాన్ని నివారించడానికి స్వచ్ఛంద కమ్యూనిటీలకు మద్దతు అవసరం. గాజా స్ట్రిప్‌కు మానవతావాద అందుబాటు పునరుద్ధరించేందుకు కృషిచేయాలి. ఆహారం, నీరు, మందులు, పౌరులకు రక్షణ, అలాగే ఆరోగ్యం, నీరు, పారిశుధ్య సేవలు, విద్యుత్, డీజిల్ ఇతర ఇంధనాలు పునరుద్ధరించడానికి అందించడానికి అన్ని ప్రయత్నాలుచేయాలి. ఆహారం, మందులు, స్పెషలిస్ట్ న్యూట్రిషన్ ఉత్పత్తులు, ఇంధనం ఇతర అవసరాలకు మాత్రమే పరిమితం కాకుండా తగినన్ని సహాయ వస్తువుల నిరంతర సరఫరానిమొత్తం గాజాస్ట్రిప్‌లో రోడ్డుమార్గంలో ప్రవేశించడానికి తరలించడానికి అనుమతించబడాలి. అవసరమైన వస్తువుల పరిణామానికి అనుగుణంగా వాణిజ్య వస్తువుల ట్రాఫిక్‌ను కూడా పూర్తిగా పునరుద్ధరించాలి. చిన్న పిల్లలకు, గర్భిణీ, పాలిచ్చే స్త్రీలకు, దీర్ఘకాలికంగాఅనారోగ్యంతో ఉన్నవారికి, వృద్ధులకు కాంప్లిమెంటరీ ఫుడ్స్ మైక్రోన్యూట్రియెంట్ సప్లిమెంట్లను అందించాలి. సాధ్యమయ్యే చోట మార్కెట్ సదుపాయాలు కల్పించాలి. హార్టికల్చర్, చేపలు పట్టడం వంటి ఆహార ఉత్పత్తివ్యవస్థలను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలి. అన్నింటికీ మించి యుద్ధం ఆగడానికి ఐక్యరాజ్యసమితితోపాటు ప్రాపంచిక దేశాలు ప్రయత్నించాలి. ●

# మానవ మనుగడ అడవుల సంరక్షణతోనే

డాక్టర్ పి.ఎస్.చారి

భూమిపై జీవన చక్రాన్ని సమతుల్యం చేయడానికి అడవుల విలువలు, ప్రాముఖ్యత సహకారం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ 1971 నుండి అంతర్జాతీయ అటవీ దినోత్సవం అడవుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి జరుపుకుంటారు. భూమి, భౌగోళిక ప్రాంతంలో 4.06 బిలియన్ హెక్టార్లు (31 శాతం) అడవులు ఉన్నాయి. అంతర్జాతీయ అటవీ దినోత్సవం 2024 నినాదం 'అడవులు ఆవిష్కరణ, మెరుగైన ప్రపంచానికి కొత్త పరిష్కారాలు' అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి కొత్త సాంకేతిక పురోగతులు అవసరం. ప్రతి అంతర్జాతీయ అటవీ దినోత్సవం నాడు చెట్ల పెంపకం ప్రచారాల వంటి అడవులు చెట్లతో కూడిన కార్యకలాపాలను నిర్వహించడానికి స్థానిక, జాతీయ, అంతర్జాతీయ ప్రయత్నాలను చేపట్టడానికి దేశాలు ప్రోత్సహించబడతాయి. అడవులు మనకు ఆక్సిజన్, ఆశ్రయం, ఉద్యోగాలు, నీరు, పోషణ, ఇంధనాన్ని అందిస్తాయి. చాలా మంది ప్రజలు అడవులపై ఆధారపడి ఉన్నందున, సొంత భవిష్యత్తును కూడా నిర్ణయించవచ్చు. అడవులు భూమి ఆక్సిజన్‌లో దాదాపు 28శాతం ఉత్పత్తి చేస్తాయి. వర్షపాతాన్ని ప్రోత్సహించడం, శబ్దకాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం, భారీ గాలుల నుండి గాలి అవరోధంగా పని చేయడం, తేమను అందించడం ఉష్ణోగ్రతలను తగ్గించడం మొదలైనవాటి ద్వారా పర్యావరణాన్ని రక్షించడంలో అడవులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అడవులు లేకపోతే మనకు స్వచ్ఛమైన గాలి ఉండదు. తాగునీరు, జీవించడానికి అవసరమైన చాలా ఆహారం ఉండదు. అందుకే వాటికి రుణపడి ఉంటాం. ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ ఫారెస్టర్స్ అనేది యునైటెడ్ నేషన్స్ ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రధాన ప్రచురణ 2022లో ప్రపంచంలో మొత్తం అటవీ ప్రాంతంలో 420 మిలియన్ హెక్టార్లను కోల్పోయిందని నివేదించింది. అటవీ నిర్మూలన కారణంగా గత 30 ఏళ్లలో అటవీ నిర్మూలన రేటు క్షీణిస్తున్నప్పటికీ, 2015, 2020 మధ్య ప్రతి సంవత్సరం 10 మిలియన్ హెక్టార్లు అడవులుపోతున్నాయి. ఇది అడవులలో నివసించే 68శాతం క్షీరద జాతులు, 75శాతం పక్షి జాతులు, 80 శాతం ఉభయచర జాతులకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. అటవీ నిర్మూలన నుండి అటవీ జీవవైవిధ్యం ముప్పులో ఉంది. 1960 నుండి నివేదించబడిన30 శాతం కొత్త వ్యాధులకు అటవీ నిర్మూలన భూవినియోగ మార్పులే కారణమని నివేదిక పేర్కొంది. ఆహారం కోసం ప్రపంచ డిమాండ్ ఇప్పుడు 2050 మధ్య 50 శాతం పెరుగుతుంది. భద్రత, ఆహార స్థిరత్వాన్ని పెంచడానికి మరిన్ని పంటలు అవసరం. అటవీ నిర్మూలనను నివారించడానికి అటవీ అనుకూల వ్యవసాయ విధానాలు దీనికి అవసరం. ప్రపంచంలోని 33 శాతం కంటే ఎక్కువ అతి పెద్ద నగరాలకు అడవులు తాగునీటిని అందచేస్తున్నాయి. గ్రామీణ, పట్టణ, ఆరోగ్యం అభివృద్ధికి అవసరమైన వనరుల నాణ్యత అటవీ నిర్వహణతో ముడిపడి ఉంది. ప్రపం



చంలోని పునరుత్పాదక శక్తిలో 40శాతం అడవులు అందచేస్తున్నాయి. అందువల్ల అడవుల క్షీణతను తగ్గించడానికి మొక్కల ఇంధనాన్ని మరింత స్థిరమైన పద్ధతిలో పొందడం అవసరం. మంచి అటవీ నిర్వహణ వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రకృతి వైపరీత్యాలకు, గ్లోబల్ వార్మింగ్‌ను ఎదుర్కోవడానికి ప్రపంచ చర్యలమద్దతు పొందడం అవసరం. అటవీ నిర్మూలనకు ప్రత్యక్ష కారణాలు వ్యవసాయ విస్తరణ, కలప వెలికితీత, రోడ్డు నిర్మాణం, పట్టణీకరణ వంటి మౌలిక సదుపాయాల విస్తరణ. వాణిజ్య లేదా పారిశ్రామిక వ్యవసాయం, పెరిగిన జనాభా, మైనింగ్, అటవీ ప్రాంతాలను నరికివేయడం మొదలైనవి. వాతావరణంలో మార్పుకూడా అడవులను కోల్పోవడం. ప్రకృతి వైపరీత్యాలు, అస్థిరమైన అటవీ నిర్వహణ వంటి వాటికి ప్రధాన సహజ కారణాలలో ఒకటి. అటవీ నిర్మూలన కారణంగా వివిధ జంతు వృక్ష జాతుల నివాసాలను కోల్పోవడం. పర్యావరణ అసమతుల్యత, తీవ్రమైన వాతావరణ మార్పులు, నేల నాణ్యత తగ్గడం, నీటి చక్రం చెదిరిపోవడం జరుగుతాయి. 2030 నాటికి హరిత పునరుద్ధరణను సాధించడానికి పర్యావరణ సంక్షోభాలను పరిష్కరించడానికి, క్షీణించిన భూములను పునరుద్ధరించడం, వ్యవసాయ అటవీ విస్తరణ, అడవులను స్థిరంగా ఉపయోగించడం, స్థిరమైన అటవీ సంరక్షణకు మద్దతివ్వడానికి 140 కంటే ఎక్కువ దేశాలు ప్రతిజ్ఞ చేసిన ప్రకటన కీలకం. ఈ క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచంలో అడవుల పెంపకాన్ని సాధించడంలో సహాయపడటానికి అదనంగా 19 బిలియన్ డాలర్లు కేటాయించబడ్డాయి. ఇందులో భాగంగాభారత జాతీయ అటవీ విధానం 1988 ప్రధానలక్ష్యం పర్యావరణ స్థిరత్వం, పర్యావరణ సమతుల్యతతో సహా పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడం. ఇది అన్ని జీవ రూపాలు, మానవులు, జంతువులు, వృక్షాల జీవనోపాధికి కీలకం. మొత్తం భూభాగంలో మూడింట ఒకవంతు అటవీ విస్తీర్ణంలో ఉండాలి. భూమి నేల కోత, క్షీణత నివారించడానికి పర్వత కొండప్రాంతాలలో మూడింట రెండువంతుల విస్తీర్ణం అటవీ విస్తీర్ణంలో నిర్వహించబడుతుంది. ఈ విధానం అడవుల పెంపకం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించింది. ఈ విధానం ప్రకారం ఏటవాలులు, అసమాన భూభాగాలు, సరస్సుల పరీవాహక ప్రాంతాలు, నదులు, రిజర్వాయర్‌లు, తేమతో కూడిన వర్షారణ్యాలు, ఇతర సున్నితమైన ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులకు పూర్తిగా రక్షణ కల్పించాలి. అటువంటి ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చేయాలి. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని మార్గదర్శకాలను అందించాలి. వ్యవసాయాన్ని మార్చే పద్ధతిని తగ్గించడాన్ని సామాజిక అటవీ, శక్తితోటల ద్వారా భర్తీ చేయాలి. వనరుల పరిరక్షణ, రక్షణ సమర్థవంతమైన వినియోగం గురించి అవగాహన కల్పించేందుకు అటవీ విద్య, పరిశోధనలు నిర్వహించబడాలి. పథకం కింద చేపట్టిన వ్యూహాల ప్రభావవంతమైన పనితీరు కోసం సరైన చట్టాన్ని రూపొందించి, పాలసీని అమలు చేయాలి. ప్రత్యేక నిర్వహణ పద్ధతులను అనుసరించడం ద్వారా అడవి మంటలకు దారితీసే కార్యకలాపాలను నియంత్రించడం, మేత నియంత్రించడం చేయాలి. 1988 అటవీ విధానాన్ని ప్రవేశపెట్టడంతో చెట్లవిస్తీర్ణం, అటవీ విస్తీర్ణం, భౌగోళిక ప్రాంతంలో 20శాతం నుండి 25శాతానికి పెరిగింది. ప్రపంచంలో ఎక్కడైనా అడవుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు, అడవులను రక్షించేందుకు ప్రజలసహకారం అవసరం. ●

# అత్యంత సంతోషకరమైన దేశాలివే..

## 126వ స్థానంలో భారత్



**న్యూయార్క్, మార్చి 20:** ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల్లో ఫిన్లాండ్ మరోసారి అగ్రభాగాన నిలిచింది. ఏడు దఫాలుగా అదే స్థానంలో కొనసాగుతుండడం విశేషం. 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవ'మైన బుధవారం మార్చి 20న యుఎన్ ఆధారిత సంస్థ తాజా ర్యాంకులను విడుదల చేసింది. ప్రపంచంలోని 143కి పైగా దేశాల ప్రజల మనోభావాలను తెలుసుకుని దీన్ని రూపొందించారు. సంతోష సూచీల్లో నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్ మొదటి స్థానం, డెన్మార్క్ రెండవ స్థానం, ఐస్‌లాండ్ మూడవ స్థానంలో వరుసగా తొలి మూడు ర్యాంకులను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో నిలిచింది. చైనా 60వ స్థానం, నేపాల్ 93వ స్థానం, పాకిస్థాన్ 108వ స్థానం, మయన్మార్ 118వ స్థానాల్లో నిలిచాయి. అయితే ఈ విషయంలో మనకన్నా మెరుగైన స్థితిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది. తాలిబన్ల పాలనలోకి వెళ్లిన తర్వాత తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న అఫ్గానిస్థాన్ ఈ జాబితాలో అట్టడుగున నిలిచింది.

ఆత్మ సంతృప్తి, తలసరి జిడిపి, సామాజిక మద్దతు, జీవన కాలం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతివంటి అంశాల ఆధారంగా ఈ జాబితాను రూపొందిస్తారు. దాదాపు దశాబ్దకాలంలో అమెరికా, జర్మనీ మొదటిసారిగా తొలి 20 స్థానాల నుంచి ఈ యేడాది కిందకు దిగజారాయి. కోస్టారికా, కువైట్ తొలిసారి టాప్-20లోకి చేరాయి. వరుసగా 12, 13 స్థానాలు దక్కించుకున్నాయి. తొలి పది దేశాల్లో పెద్ద దేశమేదీ లేదని నివేదిక తెలిపింది. తొలి పదింటిలో 1.5కోట్ల కంటే ఎక్కువ జనాభా కలిగినవి నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా మాత్రమే. టాప్-20లో కెనడా, యూకే మాత్రమే మూడు కోట్ల కంటే అధిక జనాభా ఉన్న దేశాలు. 2006-10 నుంచి అఫ్గానిస్థాన్, లెబనాన్, జోర్డాన్ ప్రజలు సంతోషాన్ని గణనీయంగా కోల్పోయినట్లు నివేదిక తెలిపింది. సెర్బియా, బల్గేరియా, లాత్వియా వంటి దేశాల్లో పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. పెద్ద వారితో పోలిస్తే తక్కువ వయసు వారే ఆనందంగా ఉన్నట్లు ఈ యేడాది నివేదిక పేర్కొంది.

అయితే ప్రపంచవ్యాప్తంగా ఇది ఒకేరకంగా లేదని తెలిపింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో 30 యేళ్ల కంటే తక్కువ వయసున్న వారిలో సంతోషం గణనీయంగా తగ్గింది. అక్కడి పెద్దలే ఆనందంగా ఉన్నట్లు తేలింది. మధ్య, తూర్పు ఐరోపాలో మాత్రం అన్ని వయసుల వారిలో సంతోషం పెరిగినట్లు వెల్లడించింది. పశ్చిమ ఐరోపాలో అందరూ ఒకేరకమైన ఆనంద స్థాయులను అనుభవిస్తున్నట్లు తేలింది. సంతోషకర స్థాయిలో అసమానత ఒక్క ఐరోపా మినహా ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని, ఇది ఆందోళన కలిగించే విషయమని నివేదిక అభిప్రాయపడింది.

**ఫిన్లాండ్ ప్రజల సంతోషానికి కారణాలివే..**

ఫిన్లాండ్ ప్రజలు ఆనందంగా ఉండడానికి ప్రకృతితో దగ్గరి సంబంధం, ఆరోగ్యకరమైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్ కారణమని యూనివర్సిటీ ఆఫ్ హెల్సింకీ పరిశోధకురాలు జెన్నిఫర్ డీ పావోలా తెలిపారు. 'జీవితంలో విజయం' అనే అంశంపై అక్కడి ప్రజలకు మెరుగైన అవగాహన ఉందని పేర్కొన్నారు. అమెరికా వంటి దేశాల్లో ఆర్థిక ఎదుగుదలను జీవితంలో విజయానికి ముడిపెడతారని, ఫిన్లాండ్‌లో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయని వివరించారు. ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం, చాలా తక్కువ స్థాయిలో అవినీతి, ఉచిత ఆరోగ్య సంరక్షణ, విద్య కూడా వారి సంతోషకరమైన జీవితానికి మరికొన్ని కారణాలుగా పేర్కొన్నారు.



# రాజకీయాల్లో స్టార్టప్‌లను పదేపదే లాంచ్‌చేయాలి..!

## రాహుల్‌పై ప్రధానిమోడీ సెటైర్లు

**న్యూఢిల్లీ, మార్చి 20:** ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పార్టీ, రాహుల్‌గాంధీలపై సెటైర్లు ఎక్కువ పేలుస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్‌పనిచేయకపోతే ఇతర మార్గాల్లోకివెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా రాజకీయాల్లో కొందరిని పదేపదే లాంచ్‌చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌పై సెటైర్లువేసారు. స్టార్టప్ మహాకుంభ్‌లో ఆయన మాట్లాడుతూ స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని రాజకీయాల్లో ఆసంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని అన్నారు. కొందరినయితే పదేపదే లాంచ్‌చేయాల్సి ఉంటుందని ఎద్దేవాచేసారు. తాము మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని, ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తామని స్పష్టం చేసారు. 2014లో మనదేశంలో 100 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని కానీ ఇపుడు 1.25 లక్షల రిజిస్టర్డ్‌స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. 12 లక్షలమంది యువత నేరుగా వాటితో అనుబంధం కలిగి ఉన్నారన్నారు. ఈరోజు భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్దస్టార్టప్ ఎకోసిస్టమ్‌గా అవతరించిందని, మనవద్ద 100కుపైగా యూనికార్న్‌లు ఉన్నాయని అన్నారు. ఇండియన్ స్టార్టప్స్ 12 వేలకంటే ఎక్కువ పేటెంట్లను దాఖలుచేసాయని, అయితే పేటెంట్ల ప్రాముఖ్యతను గ్రహించనివారు ఇంకా చాలా మంది ఉన్నారన్నారు.

ప్రపంచం వేగంగా దూసుకుపోతున్న తరుణంలో పేటెంట్‌లకోసం దాఖలుచేయాలని పారిశ్రామికవేత్తలను ఆవిష్కర్తలను సూచించారు. ఒకప్పుడు చదువుకుంటే ఉద్యోగం వచ్చేదని, ప్రభుత్వ ఉద్యోగం ఉంటే స్థిరపడొచ్చని అనుకునేవారని కానీ ఇపుడు ఆ మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయిందని ప్రధాని అన్నారు. అంతకుముందు ఆవిష్కర్తలు నిధులగురించి ఆందోళన చెందేవారని ఫైనాన్సింగ్ ఉన్నవారు మాత్రమే వ్యాపారం చేయగలరని నమ్మేవారని కానీ స్టార్టప్ సంస్కృతి ఆ ఆలోచనా విధానాన్ని విచ్ఛిన్నంచేసిందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశ యువత తమ సత్తా నిరూపిస్తోందని అన్నారు. ఇండియన్‌స్టార్టప్స్ స్పేస్ వంటి కీలకరంగాల్లోకూడా తమ పనితనం చాటుతున్నాయని, ఇప్పటికే కొన్ని స్టార్టప్‌లు స్పేస్ షటిల్‌నుప్రారంభించాయనిమోడీ ప్రశంసించారు.



# 22 వరకు హెచ్ 1బి వీసా దరఖాస్తు గడువు

**వాషింగ్టన్, మార్చి 20:** విదేశీ వృత్తి నిపుణులు 2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్ 1బి వీసా దరఖాస్తు పెట్టుకోవడానికి ఈ నెల 22తో గడువు ముగుస్తుంది. భారతీయ సాంకేతిక నిపుణుల్లో విపరీతమైన గిరాకీ ఉన్న ఈ వీసా కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 6న మొదలైంది. విదేశీ ఉద్యోగులు అమెరికాలో పనిచేయడానికి అనుమతించే హెచ్ 1 బి వీసా కోసం ఐ129 ఫారంను, ప్రీమియం ప్రాసెసింగ్‌కు ఐ907 ఫారంను నింపవలసి ఉంటుంది. ఇవి రెండూ మైయు. ఎస్.సి.ఐ.ఎస్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. హెచ్1బి క్యాప్ పిటిషన్లకు ఆన్‌లైన్‌లో ఫారాల దాఖలు ప్రక్రియ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. ప్రతి యేటా 65,000 హెచ్1 బి వీసాలను మంజూరు చేస్తారు. దీన్నే హెచ్ 1 బి క్యాప్ అంటారు. మరో 20,000వీసాలను అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన వారికి కేటాయిస్తారు. హెచ్1బి వీసాలలో అత్యధికం భారతీయ, చైనా టెక్ నిపుణులకే అందుతున్నాయి.

# 'ఉచిత హామీలు' విచారణకు అంగీకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, మార్చి 20:** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్నతీరుపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైన రోజు కీలక పరిణామం చోటు చేసుకుంది ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్న తీరుపై దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించేంకదు భారత సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. త్వరలోనే దీన్ని లిస్ట్ చేస్తామని పేర్కొంది. ఉచిత హామీలు ప్రకటించే పార్టీల గుర్తుతు, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేందుకు ఎన్నికల సంఘం తన అధికారాలను ఉపయోగించేలా ఆదేశించాలని పిటిషన్ సుప్రీం కోరుటనకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానాలపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది లోక్‌సభ ఎన్నికల కంఏట మందు దీనిపై విచారణ జరపాలని పిటిషన్‌తరఫున హాజరైన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా చేసిన విజ్ఞప్తిని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఇది ముఖ్యమైన అంశం. దీనిని రేపు బోర్డు ముందు ఉంచుతాం' త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది.

రాజకీయ పార్టీలు ఇచ్చే వాగ్దానాలపె చర్యలు తీసుకునేలా ఈసీని ఆదేశం చాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ సుప్రీం కోర్టులో పిల్ దాఖలుచేశారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పథకాలపై రాజకీయ పార్టీలు ఇచ్చే అసంబద్ధ హామీలు ఓటర్లను ప్రభావితం చేస్తాయన్నారు. ఇవి నిష్పక్షపాతం ఎన్నికల ప్రక్రియ ఆటంకం కలిగిస్తాయన్నారు. రాజకీయ లబ్ధి పొందే ఉద్దేశంతో ఇచ్చే ఇటువంటి ప్రజాకర్షణీయ చర్యలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని, వీటిపై నిషేధ విధించాలని అందులో పేర్కొన్నారు. వీటిపై ఎన్నికల సంఘం తగు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని పిటిషన్ కోరారు.

# రామనవమి అల్లర్లలో మరో 11 మందిని అరెస్టుచేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, మార్చి 20:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగాజరిగిన అల్లర్లకు సంబంధించి దర్యాప్తుచేపట్టిన ఎన్ఐఎ 11 మందిని అరెస్టుచేసింది. ఇప్పటికే ఈకేసులో గతనెల 26వ తేదీ 16 మందిని అరెస్టుచేసింది. గత ఏడాది మార్చినెలలోజరిగిన రామనవమి వేడుకల్లో భారీ ఎత్తున హింస ప్రజ్వరిల్లింది. దీనిపై దర్యాప్తుచేపట్టిన ఎన్ఐఎ ఆరుకేసులు నమోదుచేసింది. ప్రత్యేకించి ఒక కులానికిచెందిన వారిని టార్గెట్‌చేస్తూ అల్లర్లుజరిగాయని, రామనవమి రోజున శిభ్‌పూర్‌లో జరిగిన ర్యాలీ నిర్వహిస్తుండగా ఈ అల్లర్లు చెలరేగినిట్లు హౌరా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. విచారణల్లో ఎన్ఐఎ నిందితులను వీడియో ఫుటేజిద్వారా గుర్తించి వివిధప్రాంతాల్లో ఉన్న వారందరినీ అరెస్టులుచేసింది.

షమీమ్ అహ్మద్, బల్వంత్‌సింగ్, మెహూద్ ఆలమ్, మేఫూజ్ ఆలం, షంషాద్ ఆలమ్, డేనిష్; మహ్మద్ ఆలీ., సూరజ్, సలిమ్‌జావేద్, సర్ఫరాజ్ ఆలమ్, లాలన్, ఫిరోజ్‌ఖాన్, ఎండి సమీర్ అన్సారి, షంషాద్ హుస్సేన్‌ఖ,షంసాద్ ఆలీ అలియాస్ రాజా వంటి వారున్నారని ఎన్ఐఎ ప్రకటించింది. వీరంతాకూడా శిభ్‌పూర్‌కు చెందినవారేనని, ప్రాథమికంగా ఈకేసును పశ్చిమబెంగాల్ పోలీసులు 36 మందిపై నమోదుచేసారు. పిఎంబస్తీలో చెలరేగిన ఈ అల్లర్లకు సంబంధించి హౌరాపోలీసులు కేసు నమోదుచేసారు. కోల్‌కత్తా హైకోర్టు గత ఏడాది ఏప్రిల్‌నెలలో అన్ని కేసులను ఎన్ఐఎకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

# 'నో రోడ్, నో ఓట్'..

## రోడ్డు వేయకపోతే ఓట్లు వేయమంతే!: వివిఐపి సిట్‌లో ఓ విలేజ్ నిరసన

**లక్నో, మార్చి 20:** ఇంకొన్ని రోజుల్లో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు జరగనున్న క్రమంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అమేథీ లోక్‌సభ నియోజకవర్గంలోని జామో బ్లాక్ పరిధిలోని పురే అల్పి తివారీ అనే కుగ్రామం ప్రజలు తమ గ్రామానికి రోడ్డు వేయాలని నిరసనకు దిగారు. గ్రామం వెలుపల స్థానికులు నినాదాలు చేస్తూ వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరిస్తూ రోడ్డు వేయకపోతే ఓట్లు వేయబోమని బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. వివిఐపి నియోజకవర్గంగా పరిగణించే అమేథీ 2019లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ గెలిచే వరకు నెహ్రూ, గాంధీ కుటుంబం ప్రాతినిధ్యం వహించింది. గ్రామస్తుల నిరసన గురించి సమాచారం అందిందని తదుపరి విచారణ తర్వాత సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గౌరీగంజ్ ఎస్‌డిఎం దిగ్విజయ్ సింగ్ వెల్లడించినట్లు ఒక వార్తా సంస్థ తెలిపింది. ఆ కుగ్రామానికి చెందిన ఓం ప్రకాష్ ఓఝూ అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా తమ గ్రామ దుస్థితిని తెలియజేశారు. గ్రామాన్ని సమీప ప్రాంతాలకు కలుపుతున్న ఏడు చిన్న అస్తవ్యస్తమైన రోడ్లు ఉన్నప్పటికీ సరైన రోడ్లు లేకపోవడాన్ని ఎత్తిచూపారు. గ్రామానికి సరైనరోడ్డు లేకపోవటంతో గ్రామానికి చెందిన యువతీ యువకుల వివాహాలు వేరే చోట చేయాల్సి వస్తోందని, వర్షం పడితే బైక్‌లు కదిలే పరిస్థితి లేదని వాపోయాడు.

# నన్ను క్షమించండి..నా మాటలు వెనక్కి తీసుకుంటున్నా: కేంద్రమంత్రి

**బెంగళూరు, మార్చి 20:** రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో నిందితుడికి సంబంధించిన ప్రాంతం గురించి కేంద్రమంత్రి శోభా కరంద్లాజే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో మంత్రి క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్టు పెట్టారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. నిందితుడు మల్నాడు వాసి అని, గతంలో తమిళనాడులోని కృష్ణగిరి అటవీ ప్రాంతంలో ఆయుధాలను వినియోగించడంలో ఇచ్చే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నాడని ప్రాథమికంగా తేలింది. దాంతో మంత్రి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అనుసరిస్తోన్న బుజ్జగింపు రాజకీయాలే కారణమంటూ విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమెపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తన వ్యాఖ్యలు దుమారం రేపడంతో సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె క్షమాపణలు తెలియచేశారు. 'నేను చేసిన వ్యాఖ్యలు ఏ ఒక్క వర్గాన్ని ఉద్దేశించినవి కాదని తమిళనాడు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నాను. కృష్ణగిరిలో శిక్షణ పొందిన నిందితుడిని ఉద్దేశించే నేను మాట్లాడాను. అయితే నా మాటలు కొందరిని బాధించాయని అర్థమైంది. అందుకు క్షమాపణలు తెలియచేస్తున్నాను. నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను' అని ఆమె పోస్టు పెట్టారు. ఈ నెల ఒకటో తేదీన బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న రామేశ్వరం కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడిన విషయం విదితమే.



# చైనాలో ఘోర బస్సు ప్రమాదం

## 14 మంది మృతి

**బీజింగ్, మార్చి 20:** చైనాలో ఘోర బస్సు ప్రమాదం సంభవించింది. ఉత్తర చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎక్స్‌ప్రెస్‌వే టన్నెల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పదిమందికిపైగా మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. స్థానిక మీడియా వెల్లడించిన ప్రకారం హుబేయ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 51 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టన్నెల్‌ను ఢీకొట్టడంతో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 37 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రత్యర్థులపై 'ప్రైవేట్ కన్ను!'

**న్యూఢిల్లీ, మార్చి 20:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో దేశవ్యాప్తంగా రాజకీయ వేడి రాజుకుంది. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు, టికెట్లు కోరుతున్న ఆశావహులు వారి ప్రత్యర్థులు, సహచరుల కదలికలపై దృష్టి పెడుతున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు కూడా ఇతర పార్టీల వ్యూహాలను పసిగట్టేందు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుంటున్నాయి. దీంతో ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీలకు భారీ గిరాకీ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ ఫిరాయింపులు, క్యాంపులు మార్చడం వంటి వ్యవహారాల నేపథ్యంలో కీలక సమాచారాన్ని ప్రత్యర్థులకు అందించే అవకాశం ఉన్న వారిపై నిఘా ఉంచే పనిని డిటెక్టివ్ ఏజెన్సీలకు రాజకీయ పార్టీలు అప్పగిసున్నాయట. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఎవరు పార్టీలు మారే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తించడం వీరి పని. అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు ఎంత ఖర్చు చేసేందుకైనా రాజకీయ పార్టీలు వెనుకాడటం లేదని నిఘా సంస్థలు చెప్పడం గమనార్హం. ప్రత్యర్థుల అవినీతి, నేర చరిత్ర, కుంభకోణాలు, అక్రమ సంబంధాలు, వీడియో సంబంధిత సమాచారం.

అనుసంచాల్సిన వ్యూహాలే ప్రధాన అంశాలుగా డిటెక్టివ్‌లను నియమించుకుంటున్నారు. ప్రత్యర్థులతో తమ సహాయకులు, సిబ్బంది కుమ్మక్కు అవుతున్నారా? అనే విషయాన్ని ముందుగానే పసిగట్టేందుకు రాజకీయ నాయకులు, అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. అభ్యర్థుల జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశకు గురైన వారితో పాటు, సీటు పొందిన వారు తమ ప్రత్యర్థుల బలాలను తెలుసుకునేందుకు డిటెక్టివ్‌లను సంప్రదిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పనిచేసే జిడిఎక్స్ డిటెక్టివ్స్ లిమిటెడ్ ఎండి మహేశ్ చంద్ర శర్మ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నిఘా అనేది ఎంతోకాలంగా ఉందన్నారు. ప్రత్యర్థుల సమాచారమే కాకుండా అభ్యర్థుల బలాలు, ఎన్నికల్లో విజయం సాధిస్తే పదవులు నిర్వర్తించే సామర్థ్యాలపై నివేదికలు రూపొందించాలని కోరుతున్నట్లు చెప్పారు. అభ్యర్థులే కాకుండా పార్టీలకు నగదు, మద్యం ఎక్కడ నుంచి వస్తోంది? వాటిని ఎక్కడ నిలువ చేస్తారు? వంటివి కనిపెట్టే పనులను డిటెక్టివ్‌లకు అప్పగిస్తారన్నారు. ప్రత్యర్థుల ప్రజాదరణతో పోలిస్తే తమ అభ్యర్థి బలాబలాలు, రాజకీయాల్లో కొత్త ముఖాలను దించే అంశంపైనా తమను సంప్రదిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పనిచేసే మరో డిటెక్టివ్ ఏజెన్సీ ఎండి పేర్కొన్నారు. సమగ్ర సర్వేల ద్వారా ఎన్నికల ఫలితాలను కూడా అంచనా వేయడం మరో ముఖ్య అంశమన్నారు. ఇలా ఎన్నికల ప్రచార సమయంలో డిటెక్టివ్‌ల పాత్ర ఇటీవల గణనీయంగా పెరిగిందని తెలిపారు.




# స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి వరుణ్ గాంధీ!

**లక్నో, మార్చి 20:** దేశంలో ఎన్నికల హడావిడీ ఉంది. లోక్‌సభతోపాటు పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక, ప్రచారాలపై దృష్టి సారించాయి. దీంతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తమకు టికెట్ దక్కుతుందని గంపెడు ఆశలు పెట్టుకున్న వారికి సీటు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్ర్యగా లేదా వేరే పార్టీ తీర్థం పుచ్చుకొనైనా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఈ క్రమంలో బిజెపి నేత వరుణ్ గాంధీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్ నుంచి బిజెపి లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. అయితే కొంతకాలంగా వరుణ్ కాషాయ పార్టీ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి టికెట్ ఇచ్చేందుకు సుముఖంగా లేనట్లు ప్రచారం నడుస్తోంది. పిలిభిత్ స్థానం నుంచి బిజెపి తకు టిక్కెట్ ఇవ్వకపోతే స్వతంత్ర్య అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిలిబిత్ స్థానానికి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన ప్రతినిధులు ఢిల్లీ నుంచి యూపీకి ఇప్పటికే తీసుకొచ్చారని పేర్కొన్నాయి. ఫిలిబిత్ స్థానానికి బిజెపి ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఉత్తరప్రదేశ్ బీజేపీ ఇప్పటికే పలువురు అభ్యర్థులను ప్రకటించింది. అంబేద్కర్ నగర్ నుంచి బీఎస్పీ మాజీ ఎంపీ రితేష్ పాండేని పోటీకి దించగా.. హేమమాలిని, రవి కిషన్, అజయ్ మిశ్రాతేని, మహేష్ శర్మ, ఎస్‌పీఎస్ బాఘెల్, సాక్షి మహారాజ్‌లను తమ స్థానాల నుంచి మరోసారి అవకాశం ఇచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి నుంచి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నోనుంచి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అమేథీ నుంచి పోటీ చేయనున్నారు. కాగా, ఉత్తర ప్రదేశ్‌నుంచి బిజెపి ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలపై పలు సందర్భాల్లో తన అసమ్మతి గళాన్ని వినిపిస్తూ వస్తున్నారు.

# కల్తీమద్యం సేవించి నలుగురు మృతి

**చండీగఢ్, మార్చి 20:** పంజాబ్ రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం వ్యవహారం కలకలం రేపింది. సంగ్రూర్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు పోలీసులు వివరాలు వెల్లడించారు. దిర్బా పోలీసుస్టేషన్ పరిధిలోని గుజ్రాన్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 2023లో సంగ్రూర్‌లో నకిలీ మద్యం తాగి ముగ్గురు వ్యక్తులు మరణించారు అదే విధంగా 2020 ఆగస్టులో రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో లూథియానాకు చెందిన ఓ దుకాణం తయారు చేసిన మద్యం తాగి కనీసం 112 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుకు జీవిత ఖైదు



**ముంబయి,మార్చి 20:** నకిలీ ఎన్ కౌంటర్‌కేసులో మహారాష్ట్రకు చెందిన మాజీ పోలీసు అధికారి ప్రదీప్ శర్మకు జీవితఖైదు పడింది. 2006లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ చోటారాజన్ అనుచరుడు రామ్‌నారాయణ్ గుప్తాను ప్రదీప్ కాల్చి చంపిన కేసులో ఆయనకు ఈ శిక్ష ఖరారు చేశారు. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా వంద మందకి పైగా గ్యాంగ్‌స్టర్లను మట్టుపెట్టి, ఇప్పుడు దోషిగా మిగిలారు. ఇంతకీ ఎవరీ ప్రదీప్‌శర్మ? ప్రదీప్ శర్మ 1983లో పోలీసు ఉద్యోగంలో చేరారు. ముంబయి అండర్ వరల్డ్ డాన్ చోటా రాజన్, ఇతర గ్యాంగ్‌స్టర్లకు చుక్కలు చూపించారు. ఒకే ఏడాదిలో రాజన్ అనుచరుడు వినోద్ మట్కర్, దావూద్ ఇబ్రహీంకు చెందిన డి.కంపెనీ గ్యాంగ్‌స్టర్ సాదిక్ కాలియాను ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపారు. 2003లో తిరిగి బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో 2010లో ఆయన్ను అరెస్టు చేశారు. ఆ ఎన్‌కౌంటర్‌లో రామ్‌నారాయణ్ గుప్తా అలియాస్ లఖన్ భయ్యా మృతి చెందారు. ఈ కేసును విచారించి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. నాలుగు సంవత్సరాల శిక్షఅనంతరం 2013లో బయటకు వచ్చారు. 2019లో తన పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసిన ఆయన శివసేనలో చేరారు. తర్వాత పార్టీ అసెంబ్లీలో పోటీ చేసి, ఓటమని చవిచూశారు. ఇదిలా ఉండగా మూడేళ్ల క్రితం దక్షిణ ముంబయిలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఇంటికి సమీపాన పేలుడు పదార్థాన్ని గుర్తించిన ఘటన సంచలనం సృష్టించింది. ఆ వాహన యజమానిగా చెబుతున్న హిరేన్ మన్‌సుఖ్ శవమై కనిపించాడు. ఈ కేసుల విచారణ సమయంలో ప్రదీప్ పేరు వెలుగులోకి వచ్చింది. వీటికి సంబంధించి 2021లో జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. ఒటిటి సిరిస్ ముంబయి మాఫియా పోలీస్ వర్సెస్ అండర్ వరల్డ్ తో 2023లో ఆయన పేరు మరోసారి తెరపైకి వచ్చింది. శర్మ, ఆయన బృందం ముంబయిలో డి-కంపెనీని ఎలా అణచివేసిందో అందులో చూపించారు. అందులో ప్రదీప్ శర్మ పాత్రలో ఆయనే నటించడం విశేషం. తాజాగా రామ్‌నారాయణ్ గుప్తా ఎన్‌కౌంటర్ కేసులో దోషిగా నిర్ధారించిన బాంబేహైకోర్టు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. మూడువారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. అలాగే ప్రదీప్ నిర్దోషిగా ప్రకటిస్తూ 2013లో కింద కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు తప్పు పట్టింది. ఇదే కేసుకు సంబంధించిన పోలీసు సిబ్బందితో సమారు 13 మందికి జీవిత ఖైదీ విధిస్తూ కింద కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. మరో ఆరుగురికి ఆ శిక్షను రద్దు చేసి నిర్దోషులుగా ప్రకటించింది.



తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ దంపతులు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో బుధవారం పూజలు నిర్వహించిన దృశ్యం

## భాగ్యలక్ష్మీ ఆలయంలో పూజలు నిర్వహించిన నూతన గవర్నర్

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ కుటుంబ సమేతంగా బుధవారం చార్మినార్ శ్రీ భ్యాగలక్ష్మి మందిరాన్ని సందర్శించారు.గవర్నర్ సీ.పీ. రాధాకృష్ణన్‌కు మందిరం ట్రస్టీ శశికళ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.రాష్ట్ర గవర్నర్ రాధా కృష్ణన్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొందారు.రాష్ట్ర గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరానికి విచ్చేసిన సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మంత్రి

### ప్రారంభోత్సవంలో సినీనటుల సందడి



బీహెచ్ఈఎల్ వద్ద సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**రామచంద్రాపురం, మార్చి 20, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం బీహెచ్ఈఎల్ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన 31వ సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చైర్మన్ మాఊరి వెంకటరమణ, సినీ నటులు తనికెళ్ల భరణి, రామ్ పోతినేనిలతో కలిసి ప్రారంభించారు. షాపింగ్ మాల్ మొత్తం మంత్రి కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన చీరలకు, దస్తువులకు చిరునామా సీఎంఆర్ షాపింగ్ మాల్ అన్నారు. షాపింగ్ మాల్ చైర్మన్ మాఊరి వెంకటరమణ మాట్లాడుతూ మా బ్రాంచిలు పట్టణ ప్రాంతాల్లో 30 ఉన్నాయని, రామచంద్రాపుంరలో 31వ శాఖ అన్నారు. పట్టణ ప్రజలతో పాటు గ్రామాల్లో ఉండే ప్రజలకు సైతం ఫ్యాషన్ రంగాన్ని అందించేందుకు బీహెచ్ఈఎల్ వద్ద మాల్‌ను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. షాపింగ్ మాల్‌లో ఫ్యాషన్ డ్రెస్సింగ్‌లు ప్రజలు కోరుకునే అభిరుచికి అనుగుణంగా ఉంటాయన్నారు. కాస్మోటిక్, జ్యువలరీ, వివిధ రకాల చీరలు, కిడ్స్‌వేర్, మేన్స్‌వేర్, ఆయా బ్రాండ్లతో అందుబాటులో ఉంటాయన్నారు. షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేసినందుకు సినీ నటులు తనికెళ్ల భరణి, రామ్‌పోతినేనిలు చైర్మన్ వెంకటరమణ, కుటుంబ సభ్యలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి సినీ నటులు వస్తున్నట్లు తెలుసుకున్న ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రారంభోత్సవంలో పాల్గొని సినీ నటులను చూసి సంబరపడ్డారు. కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, టి పిసిసి నరపదాన కార్యదర్శి జె జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయనాలతో మామిడికాయలను మగ్గిస్తున్న వైనం

### టాస్క్‌ఫోర్స్, బల్దియా అధికారుల దాడుల్లో భారీగా విషపూరిత రసాయనాలు జప్తు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** మామిడి పళ్ల సీజన్ రావడంతో జంట నగరాలలో వీటికి డిమాండ్ పెరిగింది. ఇదే సమయంలో రంజాన్ మాసం కూడా తోడ వడంతో మరింత డిమాండ్ పెరిగింది. అయితే ఇదే సమయంలో కొందరు వ్యాపారులు మామిడి కాయలను విషపూరిత రసాయనాలతో పళ్ల అయ్యేలా చేస్తున్న వైనాన్ని టాస్క్‌ఫోర్స్, బల్దియా అధికారులు రట్టుచేశారు. నగరంలోని ఐదు ప్రాంతాలలో చిన్నపాటి గోదాముల్లో మామిడి కాయలను నిలువ వుంచి వాటి మధ్యన విషపూరిత రసాయనాలను వుంచి కాయలను పళ్లగా మార్చుతున్నారు. ఇలా చేయడం వల్ల మామిడి కాయలు తమ సహజత్వాన్ని కోల్పోయి విషపూరితంగా మారుతున్నాయి. దీనివల్ల వీటిని తినేవారు కూడా అనారోగ్యం పాలవుతున్నారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు, బల్దియా ఫుడ్ సేఫ్టీ అధికారులు హబీబ్‌నగర్, సుల్తాన్ బజార్, అఫ్జల్‌గంజ్, చాదర్‌ఘాట్, భవానినగర్ ప్రాంతంలో గల గోదాములపై దాడులు చేసి 13 లక్షల రూపాయల విలువచేసే మామిడి పళ్లతో పాటు పెద్ద ఎత్తున విషపూరిత రసాయనాలను జప్తు చేశారు. ఈ సందర్భంగా రామేశ్వర్ (60), ఇర్ఫాన్ ఖాన్ (35), మహమ్మద్ హుస్సేన్ (47), సయ్యద్ జహీర్ (36), స య్యద్ మస్తాన్ (34), సయ్యద్ అస్లాం (32), సయ్యద్ సాదుల్లా (32) అనే వ్యక్తులను అరెస్టు చేశారు. పట్టుబడ్డ విషపూరిత రసాయనాలతో మామిడి పళ్లను, రసాయనాలను ఆయా ప్రాంతాల పోలీసులకు అప్పగించారు. ఈ తరహా చర్యలు ప్రజారోగ్యానికి హానికరమని టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ తెలిపారు. వీటిని ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఈ విషయంలో జాగ్రత్తగా వుండాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ వెబ్ సైట్‌లో తెలంగాణ చరిత్ర పేజీ మాయం

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:**ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్‌లో తెలంగాణ చరిత్రకు సంబంధించిన పేజీ మాయమైంది. వెబ్ సైట్‌లో బుధవారం నుండి ఇది ఓపెన్ కావడం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ చరిత్రని తొలగించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో పాటుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి సంబం ధించిన వీడియోలను కూడా తొలగించడం చర్చ నీయాంశమైంది.

## రైతు బంధు నిధుల స్వాహాలో వ్యవసాయ అధికారిపై వేటు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రైతు బంధు నిధుల స్వాహా వ్యవహారంలో వ్యవసాయశాఖ అధికారిపై వేటువేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలోని బలిగేర రైతు బంధు నిధులను పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు రావడంతో దానిపై విచారణ చేశారు. గట్టు వ్యవసాయశాఖఅధికారి ఈ నిధులను స్వాహా చేసినట్లుగుర్తించారు. దీంతో ఆయన్ను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం ఆయన మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరుగా పనిచేస్తున్నారు. కాగా వనపర్తి జిల్లాలో వ్యవసాయ సహాయ అధికారిగా పనిచేస్తున్న మరో అధికారి విద్యార్హత ధృవపత్రాలు నకిలీవని తేల్చినట్లు సమాచారం. ఈయనపై ఇప్పటికే పోలీసులు కేసు నమెదు చేశారు.

# పాలీసెట్ పరీక్ష వాయిదా

### మే 17కి బదులుగా 24న నిర్వహణ
### ఏప్రిల్ 22వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
### అపరాధ రుసుంతో ఏప్రిల్ 24 వరకు అవకాశం
### పాలీసెట్ కన్వీనర్ శ్రీనాథ్

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 పరీక్ష తేదిని మార్చుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తొలుత ప్రకటించినట్టుగా మే 17కి బదులుగా మే 24న నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో పరీక్ష తేదిలో మార్పు చేసినట్టు పాలీసెట్-2024 కన్వీనర్ డాక్టర్ శ్రీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలీసెట్-2024 నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 14న కన్వీనర్ డాక్టర్ శ్రీనాథ్ జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు నాన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అగ్రికల్చర్ యూనివర్సిటీలోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, హార్టీకల్చర్ యూనివర్సిటీలోని హార్టీకల్చర్ డిప్లమా కోర్సుల్లో అలాగే పశువైద్య యూనివర్సిటీలోని యానిమల్ హజ్బెండరీ అండ్ ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్-2024ని నిర్వహించనున్నారు.

పాలీసెట్ దరఖాస్తులను ఫిబ్రవరి 15 నుంచే ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 22 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు. అపరాధ రుసుం రూ. 100తో ఏప్రిల్ 24న స్వీకరిసామన్నారు. రూ. 300 తత్కాల్ రుసుంతో ఏప్రిల్ 26 వరకు స్వీకరించనున్నారు. పరీక్షను మే 24న నిర్వహించనున్నారు.

## సింగరేణి మాజీ సిఎండి శ్రీధర్‌కు షాక్ ఇచ్చిన కేంద్రం

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** సింగరేణి మాజీ సిఎండి ఎన్ శ్రీధర్‌కు కేంద్రం షాక్ ఇచ్చింది. జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండిసి) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్‌గా ఎన్ శ్రీధర్ నియామక ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. గత ఏడాది మార్చి 18వ తేదీన పబ్లిక్ ఎంటర్ ప్రైసెస్ సెలక్షన్ బోర్డు (పిఈఎస్‌బీ) ఖనిజాభివృద్ధి సంస్థ సిఎండి పోస్టుల కోసం ఏడు మందిని ఇంటర్వ్యూ చేసింది. అప్పట్లో వీరిలో సింగరేణి సిఎండిగా ఉన్న శ్రీధర్‌ను సెలక్షన్ బోర్డు ఎన్ఎండిసి సిఎండి పోస్టుకు ఎంపిక చేసింది. అయితే శ్రీధర్‌పై వివిధ అవినీతికి సంబంధించిన ఫిర్యాదులు చేరడంతో కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఎన్ఎండిసి సిఎండిగా శ్రీధర్ నియామక ప్రక్రియను అడ్డుకున్నట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు చేసిన ప్రతిపాదనను అపాయింట్మెంట్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ తిరస్కరించింది. ఎన్ఎండిసి కొత్త సిఎండి పోస్టుకు ఎంపిక నిమిత్తం మరల ప్రక్రియను ప్రారంభించాలని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆదేశించినట్లు సమాచారం.

## 17 పార్లమెంటు స్థానాలకు ఓబిసి మోర్చా ఇంచార్జ్‌ల నియామకం

**హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలకు సంబంధించి 17 స్థానాలకు ఓబిసి మోర్చా ఇంచార్జ్‌లను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనందర్‌గౌడ్ నియమించారు. ఈ మేరకు రాష్ట్ర సెక్రటరీ ఉమాశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. 17 పార్లమెంటు స్థానాలకు ఓబిసి మోర్చా ఇంచార్జ్‌లతో పాటు జోనల్ ఇంచార్జ్‌లను నియమించారు. ఆదిలాబాద్, పెద్దపల్లి, వరంగల్, ఖమ్మం, భువనగిరికి సంజయ్, మల్కాజిగిరి, మెదక్, జహీరాబాద్, నిజామబాద్, కరీంనగర్,చేవెళ్లలకు దివాకర్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్గొండ, మహబూబ్‌నగర్, నల్గొండ, మహబుబాబాద్ ఈశ్వరప్ప, సికింద్రాబాద్, హైదరాబాద్ సదానందన్ ముదిరాజ్‌లను నియమించారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ టోకెన్స్‌ను రిలీజ్ చేయాలి

### ప్రభుత్వ సలహాదారు వేం నరేందరెడ్డికి టీపీడీఎంఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురీ యింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేటు డిగ్రీ,పీజీ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేశ్వర్, కోశాధికారి శంకర్, వైస్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి బుధవారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. సానులకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పెండింగ్ టోకెన్స్ క్లియర్ చేయిస్తానని హామీ ఇచ్చారని అసోసియేషన్ నేతలు తెలిపారు.

## నారాయణకు అస్వస్థత

### రెండు వారాలు విశ్రాంతి తీసుకోవాలన్న వైద్యులు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అనారోగ్యానికి గురయ్యారు. రెండు వారాలపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ నెల 16వ తేదిన కామారెడ్డిలో జరిగిన వివాహానికి హాజరైన సందర్భంలో వివాహ వేదిక ఎక్కుతూ నారాయణ జారీ పడ్డారు. అనంతరం విశాఖపట్నం మరియు చెన్నైలో జరిగిన పార్టీ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ సందర్భంలో నొప్పి ఎక్కువ కావడంతో డాక్టర్లను సంప్రదించారు. దాంతో రిబ్ ఎముక విరిగినట్టు నిర్ధారించిన డాక్టర్లు రెండు వారాలపాటు విశ్రాంతి అవసరమని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో నారాయణ విశ్రాంతి తీసుకుంటున్నట్టు పార్టీ వర్గాలు ప్రకటించాయి.

## పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

### ఎకరాకు 25 వేల ఆర్థిక సాయం అందించాలి
### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్
### రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంట నష్టపోయిన పొలాల పరిశీలన



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళ రైతును ఓదార్చుతున్న బండి సంజయ్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 20, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను పూర్తిగా ఆదుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల చొప్పున తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్, గంభీరావుపేట, తంగళపల్లి మండలాలలో పంట నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టంతో రోదించిన రైతులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంటల భీమా పథకం, రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఏ రైతుకూడ లాభం కోసం వ్యవసాయం చేసే పరిస్థితి లేదన్నారు. చేసిన అప్పులు తీర్చడం కోసం వ్యవసాయం చేస్తున్నా రని తెలిపారు. అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తరువాత మరోమాట మాట్లాడ డం రాజకీయ పార్టీలకు అలవాటైపోయిందని విమర్శించారు. గతంలో సిఎంగా ఉన్నపుడు కెసిఆర్ చొప్పదండి నియోజకవర్గంలో పర్యటించి ఎకరాకు 10 వేల సాయం వెంటనే విడుదల చేస్తు న్నట్లు ప్రకటించినప్పటికి పైసాసాయం చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మట్టా వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## భువనగిరి లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్నాం

### కాంగ్రెస్ మాకు బలమున్న మూడు స్థానాల్లో ఎక్కడైనా పోటీ చేయాలని సూచిస్తే తాము సిద్ధం
### కలసి పని చేద్దామని బిఆర్ఎస్ ప్రతిపాదిస్తే పార్టీలో చర్చించి నిర్ణయిస్తాం
### సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్టు సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య తెలిపారు. భువనగిరి నుంచి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జహంగీర్‌ను ఎంపిక చేసినట్టు చెప్పారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం మంగళవారం జరుగగా. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, టి జ్యోతి భువనగిరి లోక్‌సభ అభ్యర్థి ఎండీ జహంగీర్‌తో కలిసి బుధవారం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి వంద రోజుల పాలన, పార్లమెంట్ ఎన్నికలోలన పార్టీ వైఖరిపై చర్చించినట్టు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల్లో కొన్నింటిని అమలు చేసిందని మిగిలిన వాటిని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీవోను సవరించాలన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణ చేయడానికి ఎవరికీ అభ్యంతరం లేదని.. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి ప్రభుత్వానికి ఆదాయం వస్తే సంతోషమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కులాల ప్రాతిపదికన కార్పొరేషన్ల ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ నుంచి తమకు ఎటువంటి పొత్తుల ప్రతిపాదనలు రాలేదని వీరయ్య తెలిపారు. బీజేపీని వ్యతిరేకించే పార్టీలతో జాతీయస్థాయిలో ఇండియా కూటి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలోనూ బీజేపీని ఓడించే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి పనిచేస్తే బీజేపీ ఓడిపోతుందని వీరయ్య తెలిపారు. తమకు ఖమ్మం, భువనగిరి, మహబూబాబాద్, నల్లగొండలో బలముందని చెప్పారు. భువనగిరి కాకుండా మిగిలిన మూడుచోట్ల కాంగ్రెస్‌పార్టీ పోటీ చేయాలని ప్రతిపాదిస్తే పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు వీరయ్య తెలిపారు. ఒకవేళ కలిసి పనిచేద్దామని బీఆర్ఎస్ నుంచి ప్రతిపాదన వస్తే ఏమీ చేయాలనే అంశంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. భువనగిరి లోక్‌సభకి పోటీచేసే అభ్యర్థి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ భువనిగిరి నుంచి పోటీ చేయడానికి అవకాశం కల్పించిన పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.

భువనగిరి చారిత్రక నియోజకవర్గమని, సాయుధరైతాంగా పోరాటం జరిగిందని.. ఎంతో మంది అమరులయ్యారని గుర్తు చేశారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకి ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## బాలికపై అత్యాచారం..రేపిస్టుకు 20యేళ్ల కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఏడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ 20 ఏళ్ల రేపిస్టుకు నాంపల్లి 12వ స్పెషల్ సెషన్స్ జడ్జి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేల జరిమానా, బాధితురాలికి మరో నాలుగు లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు. మహిళా భద్రతా విభాగం డిసిపి కవిత దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. సైఫాబాద్ పరిధిలో 2021 నవంబర్ 21వ తేదీన ఈ ఘటన జరిగింది. వితంతువు అయిన ఓ మహిళకు ఇద్దరు పిల్లలు వుండగా అందులో ఏడేళ్ల బాలిక పెద్దది. 2021 నవంబర్ 21వ తేదీన ఆ మహిళ కుటుంబ పోషణకు వేరే వారి ఇంట్లో పనికివెళ్లగా ఇంట్లో ఒంటరిగా వున్న ఏడే ళ్ల బాలికపై గాలి తరుణ్ (20) అనే యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని మరో వ్యక్తి గమనించి, రేపిస్టును నాలుగుతన్ని పోలీసులకు అప్పగించాడు. అనంతరం బాలిక తల్లి ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టి నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు. అప్పటి నుంచి నిందితుడు జైల్లో వు న్నాడు. కాగా ఈ కేసును విచారించిన నాంపల్లి 12వ స్పెషల్ సెషన్స్ జడ్జి అనిత నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. దీంతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి వుంటుంది. ఇదే సమయంలో బాధిత బాలిక కుటుంబానికి నాలుగు లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాల్సి వుంటుంది.

ఈ కేసును నాటి సైఫాబాద్ ఎసిపి వేణు గోపాల్ రెడ్డి విచారించగా పిపిగా రాంరెడ్డి వ్యవహరించారు. కాగా రేపిస్టుకు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించడంలో విశేషంగా కృషి చేసిన సైఫాబాద్ పోలీసులను కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

## ఆంగ్లభాష ప్రాబల్యంతో దేశంలోని మాతృభాషలకు ముప్పు

### హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి




కీర్తి పురస్కారగ్రహీతలతో ఎన్వీఎస్ రెడ్డి, తంగెడ కిషన్‌రావు, భట్టురమేష్, రింగురామమూర్తి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 20 ప్రభాతవార్త :** ప్రపంచీకరణతో ఆంగ్లభాషను మాత్రమే ఉన్నతభాషగా పరిగణించడం వల్ల భారతీయ మాతృభాషలు 40శాతం అంతరించే ప్రమాద పుంటుచుల్లో ఉన్నాయని హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022 సంవత్సరానికిగాను బుధవారం 23మందికి అందిస్తున్న కీర్తి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై దేశంలోని మాతృభాషలను చిన్న చూపు చూడడం వల్ల ఆయా జాతుల భాషా, సాహిత్యం, సంస్కృతి కునారిల్లు తున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. విశ్వవిద్యాల యం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో తెలుగుభాషా, సంస్కృతి, లలితకళల సమాహారంగా సర్వదా వాటి మహో న్నతికోసం అహర్నిశలు పనిచేస్తున్న తెలుగు విశ్వ విద్యాలయం ప్రతీయేడాది సాహిత్య ప్రక్రియలలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నిష్ణాతులను సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. ముం దుగా సభకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ స్వాగతం పలుకగా, విస్తరణ విభాగం ఇన్‌చార్జ్ రింగురామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు. తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 46మందిని కీర్తి పురస్కారాల గ్రహీ తలుగా ఎంపిక చేయగా బుధవారం 23మంది సాహితీ ప్రముఖులు పి. శ్రీహరిదాసు-ఆధ్యాత్మిక సాహిత్యం; ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి-ప్రాచీన సాహిత్యం; దాట్ల దేవదానంరాజు-సృజనాత్మక సాహిత్యం; జాలాది రత్నసుధీర్-కాల్పనిక సాహిత్యం; డా. జి.వి.రత్నాకర్-అనువాద సాహిత్యం; డా. గుర్రం సీతారాములు-అనువాదం; షేక్ మహబూబ్‌జాన్- బాలసాహిత్యం; డా. పెరుగు రామకృష్ణ-వచన కవిత; తగుళ్ళ గోపాల్-వచన కవిత... యువకవి; ఎన్వీ రఘువీర్ ప్రతాప్-తెలుగు గజల్; మేడిచర్ల ప్రభాకర్‌రావు-పద్యరచన; డా. కె.బాలస్వామి-పద్యరచన; చొప్పదండి సుధాకర్-కథ; దురికి మోహనరావు-హాస్యరచన; కల్వకోట వెంకట సంతోష్‌బాబు-జీవితచరిత్ర; దాస్యం సేనాధిపతి-వివిధ ప్రక్రియలు; ఆకెళ్ళ శివప్రసాద్-ఉత్తమ నాటకరచయిత; డా. పాటిబండ్ల రామమోహనరావు- జనరంజక విజ్ఞానం; డా. సి.శ్రీనివాస రాజు-పరిశోధన; డా. బుర్రా మధుసూదన్‌రెడ్డి (పత్రికారచన); ఆచార్య ఎం.గోనానాయక్-భాష; ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు- సాహిత్య విమర్శ; డా. జి.రఘురామశర్మ-అవధానంలకు పలువురు పేర్లమీద నెలకొల్పిన స్మారక కీర్తిపురస్కారాలను, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు, శాలువతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## తెలంగాణలో పర్యటించిన యూరోపియన్ మీడియా

### ప్రపంచానికి చోదక శక్తిగా తెలంగాణ ఎదుగుతున్నట్లు ప్రశంసలు



**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :** ఐటీ, ఫార్మా, పర్యాటక, అంతరిక్ష పరిశోధనల్లో ప్రపంచానికి దిక్సూచిగా భారతదేశం నిలుస్తున్నదని సెంట్రల్ యూరోపియన్ యూనియన్ దేశాలకు చెందిన ప్రతినిధులు ప్రశంసించారు. ఈనెల 17 నుంచి నాలుగు రోజుల పాటు 12 సెంట్రల్ యూరోపియన్ దేశాలకు చెందిన 22 మంది మీడియా ప్రతినిధులు హైదరాబాద్‌లోని పలు ప్రముఖ సంస్థలను సందర్శించారు. వివిధ దేశాల సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేసి పరస్పర అవగాహనతో ప్రజల మద్య సామరస్య వాతావరణాన్ని పెంపొందించడానికి విద్య, వర్తక, వాణిజ్య రంగాలలో సహకారానికి మీడియా కీలక పాత్ర పోషిస్తున్నదనీ, అందులో భాగంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియా, యూరోప్, ఆఫ్రికా, అమెరికా దేశాల మీడియా దేశాల ప్రతినిధులు భారత్‌లో పర్యటించడానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో షెడ్యూల్‌ను రూపొందిస్తున్నది. ఇందులో భాగంగా ఆయా దేశాల ప్రతినిధులు న్యూఢిల్లీలో పలు సంస్థలు, విదేశీ వ్యవహారాల శాఖను సందర్శించింది. అనంతరం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో పర్యటించింది. రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రతిబింబించే ఆయా సంస్థలతో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హన్మంత రావుతో చర్చించి రూపొందించిన షెడ్యూల్‌ను రాష్ట్ర మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు యాసా వెంకటేశ్వర్లు మీడియా బృందం పర్యటనను సమన్వయం చేశారు. వీరి వెంటన న్యూఢిల్లీ నుంచి విదేశీ వ్యవహారాలల మంత్రిత్వ శాఖ అధికారి చంద్రేశ్ సింగ్, సెంట్రల్ యూరోప్‌లోని అల్బేనియా, క్రొయేషియా, సైప్రస్, చెక్ రిపబ్లిక్, ఈస్తోనియా, ఫిన్లాండ్, లాట్వియా, లిథుయేనియా, పోలాండ్, రొమేనియా, సెర్బియా, స్లోవేకియా దేశాలలోని పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన 22 మంది ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. కాగా, ఈ బృందం తెలంగాణ పర్యటనలో భాగంగా గోల్కొండ కోట, శిల్పారామం, భారత్ బయోటెక్, టి హబ్, టి వర్క్స్, స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, రామోజీ ఫిల్మ్ సిటీలను సందర్శించింది. ప్రపంచానికి చోదక శక్తిగా తెలంగాణలోని సంస్థలు ఎదుగుతున్నట్లు మీడియా ప్రతినిధి బృందం ఈ సందర్భంగా అభిప్రాయపడింది.

## మానవ తప్పిదం, అవినీతీ వల్లే

# మేడిగడ్డ కుంగుబాటు

### ధవళ్వేరం ప్లాన్‌ను పరిశీలించిన నిపుణులు

### అంతా పెద్దలకు తెలిసే జరిగిందని ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటీ ముందు చెప్పిన ఇఎన్‌సి మురళీధరరావు

**హైదరాబాద్,మార్చి 20,ప్రభాతవార్త:** మానవ తప్పిదం, అవినీతి,అధికారుల నిర్లక్ష్యం కారణంగా మేడిగడ్డ ప్రాజెక్టు శిథిలమైందని జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ పేర్కొంది. బుధవారం ఎన్‌డిఎస్‌ఏ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ చంద్రశేఖర్ అయ్యర్ నాయకత్వంలో హైదరబాద్‌లోని జలసౌధలో ఇంజనీరు అధికారులతో సమావేశమైనారు.మేడిగడ్డ డిజైన్, ఎగ్జికూషన్, నాణ్యత, నిర్వహణ నియంత్ర అంశాలో పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని నిపుణులు అభిప్రాయం పడ్డారు. బ్రిటిషు కాలంలో కట్టిన ధవళేశ్వరం ప్రాజెక్టు ప్లాన్‌ను చైన్నె నుంచి తెప్పించుకొని పరిశీలించారు. మాజీ ఇఎన్‌సి మురళీధర్‌రావు కూడా చంద్రశేఖర్ అయ్యర్ నిపుణుల ముందు హాజరైనారు. పలు అంశాలకు మురళీధర్‌రావు కొంత మంది పెద్దల ప్రమేయం కారణంగానే జరిగాయని తెలిపారని తెలిసింది. మురళీధరరావు నిపుణులతో మాట్లాడుతూ పెద్దల ప్రమేయంతో తనకు తెలియకుండానే ఫైళ్ళు కదిలాయని ఆయన వివరించినట్లు తెలిసింది. 2019లోనే ఎందుకు ప్రాజెక్టు పూర్తికాపోయినా పూర్తి అయినట్లు సర్టిఫికెట్ ఇచ్చారని ప్రశ్నించగా ముఖ్యమైన ఇద్దరు నిజామాబాద్, మెదక్ ప్రాంతానికి చెందిన ఇద్దరు ముఖ్యమైన యువ నాయకుల పేరు చెప్పారని తెలిసింది. సెంట్రల్‌అండ్‌రిసెర్చ్‌స్టేషన్ యుసివిద్యార్థి, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రిసెర్చ్ స్టేషఫన్‌శాస్త్రవేత్త ఆర్‌పాటిల్ కేంద్రజల సంఘం డైరెక్టర్లు శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్‌సింగ్ ఎన్‌డిఎస్‌ఏ టెన్నికల్ డైరెక్టర్ అమితాబ్ మీనా.... మురళీధర్‌రావును అనేక అంశాలపై ప్రశ్నించినా ఆయన కొంత మంది పెద్దలకు మాత్రమే తెలుసునని తన ప్రమేయం లేకుండానే ఆనాటి సంఘటనలు జరిగినట్లు వివరించాడని తెలిసింది. అన్నారం సుందిళ్ళఆనకట్టల డిజైన్లు ప్లానింగ్ క్వాల్టీ కంట్రోల్ నిర్వహణ పై కూడా మరో రెండు రోజులు పరిశీలనచేయనున్నారు. బుధవారం గైర్హజరైన అధికారులను రావాలని కోరారు.

# బీజేపీకి 270 సీట్లు రావడమే కష్టం

### ప్రధాని మోడీ ముఖంలో ఆందోళన వ్యక్తం అవుతోంది

### సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** దేశంలో బీజేపీ 270 సీట్లు రావడమే కష్టమని.. కానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాత్రం అబ్ కి బార్ 400 పార్ అని గొప్పగా ప్రచారం చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష విమర్శించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు రెండు రోజులపాటు జరగనుండగా.. బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముగ్ధూమ్ భవన్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అజీజ్ పాష మాట్లాడుతూ అబ్ కి బార్ 400 పార్ అని బీజేపీ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ ప్రధాని మోడీ ముఖంలో ఆందోళన కనిపిస్తుందన్నారు. దేశంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 270 లోక్‌సభ స్థానాలను గెలవడమే కష్టమన్నారు. ఇండియా కూటమి దేశంలో బలపడుతుందని.. మరోవైపు బీజేపీకి ఉన్న సిట్టింగ్ స్థానాలు కోల్పోయే పరిస్థితులు కనిపిస్తుంటే.. 400కి పైగా ఎంపీ స్థానాలు ఎలా వస్తాయని అజీజ్ పాష ప్రశ్నించారు. దేశంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, పౌరహక్కులను రద్దు చేస్తుందని, ఫాసిజాన్ని అమలు చేస్తుందని మండిపడ్డారు. సమావేశంలో తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్ రాష్ట్రంలోని మొత్తం 26 స్థానాలను బీజేపీ గెలుచుకున్నదని, ఈసారి ఇండియా కూటమి బలపడిందని, తద్వారా బీజేపీకి చెందిన సిట్టింగ్ స్థానాలు కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. రాజస్థాన్‌లో నాలుగైదు స్థానాలు, బీహార్లఓ 10 స్థానాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి సమయంలో బీజేపీకి 400 పైగా ఎంపీ స్థానాలు ఎలా సాధ్యమని అజీజ్ పాష ప్రశ్నించారు. సీఏఏను అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం, ఆ తరువాత ముస్లిమ్ పౌరసత్వాన్ని తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా సీపీఐ 25 నుంచి 30 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుందని.. దీనికి సంబంధించి ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెసన సంప్రదింపులు జరుగుతున్నాయని అజీజ్ పాష స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపైన స్పష్టత వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి, నల్గొండ, భువనగిరి, కమ్మం, వరంగల్ లోక్‌సభ స్థానాల్లో ఒక స్థానంలో సీట్ల సర్దుబాటు ఉండాలని..ఈ విషయమై ఇదివరకే తాము కాంగ్రెస్‌కి ప్రతిపాదనలు పంపించామని.. కానీ కాంగ్రెస్ ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదన్నారు.

## శ్రీలంకలో లెజెండ్స్ క్రికెటర్ల లీగ్...హైదరాబాద్‌లో బెట్టింగ్

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ముగ్గురు పందెంరాయుళ్లు




టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ముగ్గురు పందెంరాయుళ్లు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ప్రపంచంలో ఏ మూలన క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నా పందెంరాయుళ్లు బెట్టింగ్ కాస్తూనే వున్నారు. ఆఖరుకు విశ్రాంత క్రికెట ర్లు ఆడే లెజెండ్స్ టోర్నమెంట్‌ను కూడా వదలడం లేదు. ఈ క్రమంలో ముగ్గురు బెట్టింగ్ రాయుళ్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి లక్షా 50 వేల రూపాయల నగదుతో పాటు బెట్టింగ్ కాసేందుకు వాడే సామాగ్రిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని దిల్‌సుక్‌నగర్‌కు చెందిన ఉదయ్‌సింహా రెడ్డి (27), మహమ్మద్ ఫహీముద్దీన్ (27), భాను ప్రసాద్ (29)లు చిన్నా చితక ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అయితే ఇందులో ఆశించినంతగా జీతాలు లేకపోవడంతో ముగ్గురు పక్కదారి పట్టి పందెంరాయుళ్లుగా మారారు. గతంలో వీరు బెట్టింగ్ చేసిన దా ఖలాలు వుండడంతో మరోసారి ఇందులో దిగారు. శ్రీలంకలో లెజెండ్స్ (విశ్రాంత క్రికెటర్లు ఆడే మ్యాచ్‌లు) క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌ను ఈ ముగ్గురు హైదరాబాద్‌లో తమకు తెలిసిన వారి చేత పందెం కాయిస్తున్నారు. ఇందుకోసం కొన్ని యాప్‌లను వాడుతున్నారు. శ్రీలంకలోని పల్లెకెలె స్టేడియంలో మంగళవారం నాడు న్యూయార్క్ సూపర్ స్టార్ స్ట్రైకర్స్ రాజస్తాన్ కింగ్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను వీరు హైదరాబాద్‌లో పందెం కాశారు. సుల్తాన్‌బజార్‌లో ఓ అడ్డాను ఏర్పాటు చేసుకున్న ఈ ము గ్గురు తమ గోల్‌మాల్ కార్యకలాపాలను సాగించగా దీనిపై మంగళవారం రాత్రి సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ముగ్గురిని అరె స్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 50 వేల రూపాయల నగదుతో పాటు రెండు లాప్‌టాప్‌లు, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను, సామాగ్రిని విచారణ కోసం సుల్తాన్‌బజార్ పోలీసులకు అప్పగించారు.

# గెలిపిస్తే అందరికి ఉచిత వైఫై

### పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌ధరల తగ్గింపు

### తమిళనాట డిఎంకె మేనిఫెస్టో వరాలు




చెన్నై, మార్చి 20: వన్‌నేషన్ వన్ ఎలక్షన్, పౌరసత్వ సవరణ చట్టం వంటి వాటిని లోక్‌సభ ఎన్నికల అనంతరం ఎన్నటికీ అంగీకరించబోమని, అలాగేఉ శ్రీలంక నుంచి తచ్చిన తమిళులకు భారతీయ పౌరసత్వం వంటివాటిని డిఎంకె తన మెనిఫెస్టోలో ప్రకటించింది. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న డిఎంకె నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి రాకుండా కట్టడిచేసే పార్టీల భాగస్వామిగాఉ న్న సంగతి తెలిసిందే. అలాగే నీట్‌ను రద్దుచేస్తామని, అధికారంలోకి రాగానే జాతీయ స్థాయి ప్రవేశపరీక్ష విధానం రద్దుచేస్తామని ప్రకటించింది. ముందునుంచి కూడా డిఎంకె నీట్‌కు వ్యతిరేకంగానే ప్రకటనలిస్తున్న సంగతి తెలిసిందే. లౌకిక వ్యవస్థ ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకంగా సింగిల్‌విండక్ష కామన్ పరీక్ష ఉన్నదని, వెంటనే రద్దుచేయాలనికోరుతోంది. విద్యాపరంగా రాష్ట్రాలకే అధికారం ఉందని అందువల్ల కేంద్రం లోపభూయిష్ట పరీక్షా వ్యవస్థను రద్దుచేయాలని తమిళనాడు డిఎంకె డిమాండ్‌చేస్తోంది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్;సీనియర్ నాయకులు తూత్తుకుడిఎంపి కణిమోజి తదితర నేతలతో కలిసి ఎన్నికల అజెండాను విడుదలచేసారు. పెట్రోలు డీజిల్, ఎల్పీజీలపై రూ.75 నుంచి 65, 500 సిలిండర్‌లోను తగ్గిస్తామని ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత వైఫై సేవలిస్తామని, పుదుచ్చేరికి రాష్ట్రహోదా ప్రకటిస్తామని, యుసిసిని రద్దుచేస్తామని, పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని ప్రకటించింది. ఇక విద్యార్థులు, మహిళా సాధికారతకు మేనిఫెస్టోలో పెద్దపీటవేసింది. విద్యార్థులకు నాలుగు లక్షలవరకూ వడ్డీలేని రుణాలందిస్తామని, మహిళా స్వయంసహాయక బృందాలకు పదిలక్షలవరకూ వడ్డీలేని రుణాలు ఇస్తామని వెల్లడించింది. ఇక కేంద్ర ప్రభుత్వపరిధిలోని రీసెర్చి ఇతర ఉన్నత విద్యాసంస్థలు ఐఐఎంలు, ఐఐటిలను కూడారాష్ట్రంలో ఏర్పాటుచేస్తామని, కళాశాల విద్యార్థులకు 1జిబి మొబైల్‌డేటా ఉచితంగా ఇస్తామని డిఎంకె ప్రకటించింది. అలాగే గవర్నర్ల నియామకాలు, తొలగింపు, కొనసాగింపు వంటి వ్యవస్థలపై సమీక్షచేస్తామని ప్రకటించింది. తమిళనాడుప్రభుత్వం గవర్నర్ వ్యవస్థ రానురాను కేంద్రం ప్రతినిధిగా వ్యవహరిస్తూ రాష్ట్రవ్యవహారాల్లో మితిమీరిన జోక్యంచేసుకుంటున్నారని గత కొన్నేళ్లుగా వాదిస్తున్న సంగతి తెలిసిందే.

## రోహింగ్యాలకు భారత్‌లో స్థిరపడే హక్కులేదు

### సుప్రీంకు నివేదించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 20:** భారత దేశంలోని రోహింగ్యా ముస్లింలకు శరణార్థుల హోదా కల్పించాలనే డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకు స్పష్టమైన నివేదిక ఇచ్చింది. శరణార్థులహోదా సిఎఎ చట్టపరిధిలో కల్పించలేమని తెలిపింది. వారికి భారత్‌లో స్థిరపడే హక్కులేదని వెల్లడించింది. భారత్‌లోని రోహింగ్యా ముస్లింలకు శరణార్థుల హోదా కల్పించాలనే డిమాండ్‌పై కేంద్రం అసలు వీలుకాదని వెల్లడించింది. వారికి ఇండియాలో స్థిరపడే హక్కులు లేవని, అక్రమంగా నివసిస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సుప్రీంకు నివేదిక ఇచ్చింది. రోహింగ్యాల అక్రమ వలసలు భారత్‌కుఅంతర్గత భద్రత దృష్ట్యా ఆందోళన కలిగిస్తుందని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్ శరణార్థికార్డుతో రోహిం గ్యా ముస్లింలువస్తున్నారని, భారత్ ఇప్పటికే పొరుగుదేశమైన బంగ్లాదేశ్‌నుంచి అక్రమ వలసలను ఎదుర్కొంటోందని,ఈపరిణామం అస్సాం, పశ్చిమ బెంగాల్‌రాష్ట్రాల జనాభా పరిస్థితిని మార్చిందని, ఆరాష్ట్రాల్లో జనాభా పెరిగిపోయిందని, ఫలితంగా అంతర్గత భద్రత సమస్యలు ఎదురవుతున్నట్లు కూడా ఆందోళన వ్యక్తంచేసింది. మరోవైపు నిర్బంధంలో ఉన్న రోహింగ్యాలను విడుదలచేయాలంటూ ప్రియాలీ సుర్‌వేసిన పిటిషన్‌పైనా ప్రభుత్వం స్పందించింది.

## కాంగ్రెస్‌లో చేరి సిట్టింగ్ స్థానం నిలుపుకున్న బిఎస్పీ ఎంపి

**న్యూఢిల్లీ, మార్చి 20:** బహుజన్‌షమాజ్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎంపి డేనిష్ ఆలీ లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలోని 10 జనపథ్ నివాసంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీని ఆయన కలుసుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా నియోజకవర్గానికిప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తుండగా ఇదే అమ్రోహానుంచి ఆయన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. ఈస్థానం నుంచి రెండోసారి పోటీచేసేందుకు త్యాగానికి మారుపేరయిన సోనియా ఆశీస్సులను తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలోని పేద ప్రజలకోసం సోనియా గాంధీ ఎంతగానో తపిస్తున్నారని అన్నారు. యుపిలో సీట్ల పంపకాల్లో భాగంగా అమ్రోహా నియోజకవర్గాన్ని సమాజ్‌వాది పార్టీనుంచి కాంగ్రెస్ దక్కించుకుంది. అదే నియోజకవర్గంనుంచి డేనిష్ ఆలీని తమ అభ్యర్థిగా నిలబెట్టనుంది. డేనిష్ ఆలీ గతంలో రాహుల్‌గాంధీమణిపూర్‌నుంచి చేపట్టిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర అమ్రోహామీదుగా వెళుతుండగా పాల్గొన్నారు. ఐక్యత, న్యాయంకోసం చేపట్టిన అతిపెద్దడ్రైవ్‌గా రాహుల్‌యాత్రను పేర్కొనడంతోపాటు రాహుల్‌తో బస్‌యాత్రలో పాల్గొన్నారు.

## ఎన్నికల పెండింగ్ బిల్లులను విడుదల చేయండి

### సీఈవోకు డిప్యూటీ కలెక్టర్స్, తహశీల్దార్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :** గత అసెంబ్లీ ఎన్నికల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్. రాములు, రమేష్ కోరారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర సీఈవో వికాస్‌రాజ్‌ను అసోసియేషన్ల ప్రతినిధులు సంయుక్తంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన బడ్జెట్ మంజూరైనప్పటికీ నేటికీ అందలేదని గుర్తు చేశారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికలకు సంబంధిచిన నోటిఫికేషన్ సైతం వచ్చిందనీ, పాత బడ్జెట్‌ను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఈవోకు విజ్ఞప్తి చేశారు.

## బిఆర్‌ఎస్‌కు షాక్... పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి20:** బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. తాజాగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ పార్టీని వీడారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకరరావుకు పంపించారు. తన వ్యక్తిగత కారణాల వల్ల బిఆర్‌ఎస్‌ను వీడుతున్నట్లు పేర్కొన్నారు. 17 ఏళ్లుగా బిఆర్‌ఎస్‌లో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఆ సమయంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆయన రాజీనామా లేఖను కూడా సోషల్ మీడియాలో విడుదల చేశారు. తాను త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ పేరుతో ఉన్న టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చి తప్పు చేశారన్నారు. ఇలా పేరు మార్చడం వల్లే గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందన్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు పార్టీలు మారుతున్న సంగతి తెలిసిందే. ఆ పరిణామాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బిఆర్‌ఎస్ ఖాళీ అవుతున్నట్లు తెలుస్తోంది.

## నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు పరిహారం ఇవ్వాలి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 20:** రాష్ట్రంలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.10వేలు నష్ట పరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.2500 రూ.3000 మధ్య ఇస్తే సరిపోతాయని నిర్ణయించామని, కానీ కెసిఆర్ రైతు పక్షపాతి కాబట్టి... రైతులకు మించి ఏం ఉండదని ఎకరానికి రూ.10వేల నష్టం పరిహారం ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ రోజు ఇదే రేవంత్‌రెడ్డి... మిగతా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు రూ.10వేలు దేనికి సరిపోతాయి. రైతులకు ఏమైనా భిక్షం వేస్తున్నారా? అని మాట్లాడారు. ఇప్పుడు ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి,పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.10వేలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వాలని బిఆర్‌ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండున్నర కోట్ల మంది సేద్యాన్ని నమ్ముకొని బతుకుతున్నారని, వారందరినీ అదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు.



యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్ సిపి రాధాకృష్ణన్

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న తెలంగాణ కొత్త గవర్నర్ సిపి రాధాకృష్ణన్

### పాల్గొన్న సిఎస్ శాంతి కుమారి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని బుధవారం సాయంత్రం తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ముందుగా కొండపైకి చేరుకున్న గవర్నర్‌కు, సిఎస్ శాంతి కుమారిలకు ఆలయ ఈవో భాస్కర రావు స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మి నరసింహ చార్యులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతంపలికారు. స్వామివారి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖమండపంలో ఆలయ అర్చకులు గవర్నర్‌కు వేద ఆశీర్వచనం చేశారు. స్వామివారి ప్రసాదాలను సిఎస్ శాంతికుమారి, ఆలయ ఈవో భాస్కరరావు గవ ర్నర్‌కి అందజేశారు. ఈసందర్భంగా గవర్నర్‌మీడియాతో మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పురాతనగుడిని పూర్తిగా కృష్ణ శిల లతో అద్భుతంగా పునర్‌నిర్మించారని, ఈఆలయం కొన్నివేల సంవత్సరాలవరకు నిలిచి ఉండేలా నిర్మించారని కొనియాడారు.స్వామివారి గుడిలోకి అడుగుపెట్టగానే నాహృదయం భక్తితో నిండిపోయింది అని అన్నారు.

## తెలంగాణ సచివాలయంలో పబ్లిక్‌కు నో ఎంట్రీ!

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. తెలంగాణలో మే 13న లోక్‌సభ ఎన్నికలు జరుగనుండటంతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో తెలంగాణ సచివాలయంలోకి మంత్రులకు కలిసేందుకు వచ్చే ప్రజలకు నో ఎంట్రీ బోర్డు పెట్టారు. కోడ్ అమలులో ఉన్నందున మంత్రుల చాంబర్‌కు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. శాఖల వారీగా పనులు ఉంటే తప్ప సెక్రటేరియట్‌లోకి అనుమతిపై ఆంక్షలు విధించారు. ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమంను ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసింది. ప్రజలను ప్రలోభాలకు గురి చేసే ఏ కార్యక్రమాలనూ అమలు చేయొద్దంటూ ఈసీ నిర్ణయం తీసుకుంది. కోడ్ రాక ముందు నిత్యం వివిధ సమస్యలపై ప్రజలు సెక్రటేరియట్‌కు క్యూ కట్టేవారు. అయితే, కోడ్ అమలలోకి రావడంతో సచివాలయంలోకి వెళ్లే పబ్లిక్‌కు తెలంగాణ సర్కార్ ఆంక్షలు విధించింది.

# నా ఫోన్‌కాల్ రికార్డు చేశారు

### హన్మకొండ ఆర్డీవోపై మంత్రి పొన్నం ఆరోపణ

### చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారికి ఫిర్యాదు

### గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :** తన ఫోన్‌కాల్‌ను రికార్డింగ్ చేసి ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేకు పంపించారని హన్మకొండ ఆర్డీవోపై మంత్రి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎస్ శాంతికుమారికి ఫిర్యాదు చేశారు. వెంటనే ఆర్డీవోపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన మంత్రి పొన్నం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కరువు వచ్చిందంటూ ప్రతిపక్ష నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. పంట నష్టంపై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అవినీతిపరుడనీ, బీజేపీలో యాత్రల పేరిట కార్పొరేట్ కంపెనీల నుంచి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఎంపీగా కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ అసెంబ్లీ నుంచి మూడుసార్లు ఓడిపోయాడనీ, ఎంపీగా ఉండి కూడా ఓడిపోయిన సంజయ్‌కు మళ్లీ పోటీ చేసే అర్హత లేదన్నారు. తన కన్నతల్లిని అవమానించిన దుర్మార్గుడు బండి సంజయ్ అనీ, కిషన్‌రెడ్డిని కేసీఆర్ అపాయింట్ చేయించాడన్న ప్రచారం జరుగుతోందనీ, దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గంగుల కమలాకర్, బండి సంజయ్ ఇద్దరూ లోపాయికారి మిత్రులని ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.

## పశుపతి పరాస్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం..

### కిరణ్ రిజిజుకు అదనపు బాధ్యతలు

**న్యూఢిల్లీ, మార్చి 20:** బీహార్‌లో సీట్ల పంపకాల్లో తమ పార్టీకి బిజెపి అన్యాయం చేసిందని ఆరోపిస్తూ కేంద్రమంత్రి పదవికి రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు పశుపతి కుమార్ పరాస్ చేసిన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపతిముర్ము ఆమోదించారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనల విడుదల చేసింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు పరాస్ నిర్వహించిన మంత్రిత్వ శాఖ అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. బీహార్‌లో పొత్తులో భాగంగా చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్జేపి (రాంవిలాస్) పార్టీకి ఎన్డీయే ఐదు సీట్లు కేటాయించింది. దీనిపై పశుపతి పరాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ప్రధాని మోడీ గొప్ప నేత. ఆయనకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటా. కానీ బీహార్‌లో ఎన్డీయే భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో మాకు అన్యాయం జరిగింది. మా పార్టీకి ఐదుగురు ఎంపీలు ఉన్నా, పొత్తులో మాకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు. అందుకే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నా' అని పేర్కొన్నారు.

## ఐసిస్ ఇండియా చీఫ్ హరీష్ ఫారూఖీ అరెస్ట్

**గువాహతి, మార్చి 20:** ఇస్లామిక్‌స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐసిస్)ఉగ్రవాద సంస్థ ఇండియా చీఫ్ హారీస్ ఫారూఖీ అరెస్టు అయ్యాడు. ఆతనితోపాటు ఐసిస్‌కు చెందిన సహాయకుడును అదుపులోకి తీసుకన్నట్లు అస్సాం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బుధవారం వెల్లడించింది. ఎన్ఐఎ జాబితా మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న హారీస్ ఫరూకీ బంగ్లాదేశ్‌నుంచి అస్సాంలోని దుబ్రీలోప్రవేశించి విధ్వంస కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఎస్‌టిఎఫ్‌కు సమాచారం అందింది. భారీ అపరేషన్‌లో హరీష్ షరూకీ పట్టుబడ్డాడు. బంగ్లాదేశ్‌లో ఉంటూ భారత్‌లోని అస్సాం దుబ్రీ ప్రాంతంలో విధ్వంస కార్యకలాపాలకు పాల్పడేందుకు ప్రణాలికలు వేస్తున్నట్లు ఎస్టీఎఫ్ గుర్తించింది. హరీష్ ఫారూకీ అలియాస్ హరీష్ అజ్మల్ ఫారూకీ భారత ఐసిస్‌ఛీఫ్‌గా ఉన్నారు.ఆయనతోపాటు మరో వ్యక్తి రెహమాన్‌ను భారీ ఆపరేషన్‌చేపట్టి అరెస్టు చేసామని తెలిపారు. మాబృందానికి విశ్వసనీయమైన సమాచారం ఉందని, ఇండియా బంగ్లాదేశ్ సరి హద్దులో ఐసిస్‌ఉగ్రవాదులు ఉన్నారనిమేంకూడా నిర్ధారించుకున్నామని వారుసరిహద్దును దాటే సమ యంలో మా టీమ్ వారిని పట్టుకుని అరెస్టుచేసిందని స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఐజి పార్థసారధి మహంతా వెల్లడించారు.

# యాదాద్రిలో చక్రతీర్థ మహోత్సవం

### కొండపైన విష్ణు పుష్కరిణిలో స్వామివారి చక్రతీర్థంలో పాల్గొన్న భక్తులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** విష్ణు పుష్కరిణిలో జరిగే చక్రతీర్థం కార్యక్రమంలో భక్తులకు అవకాశం కల్పించడంతో ఆనందోత్సాహాలతో స్నానం ఆచరించారు. స్వామివారితో స్నానం ఆచరించిన భక్తులు కొన్ని సంవత్సరాల తర్వాత స్వామివారితో చక్రతీర్థంలో పాల్గొనే అవకాశం కల్పించిన ఆలయ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం కొండపైన గల విష్ణు పుష్కరణిలో చక్ర తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనల అనంతరం ఉదయం మహా పూర్ణాహుతి చక్రతీర్థం కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు అర్షకుల బృందం వేద పండితులు పారాయణికులు అత్యంత వైభవంగా పూర్ణాహుతి వేడుకను నిర్వహించారు. అనంతరం స్వామివారి సేవ ఆలయ పురవీధులలో తిరుగుతూ తాళమేళాలతో సన్నాయి నాదాలతో భక్తుల కోలాహలాలతో భజనలు చేస్తూ లక్ష్మీనరసింహ గోవిందా అంటూ జయ జయ నాదాలు చేస్తూ కొండపైన గల విష్ను పుష్కరణకి చేరుకున్నారు. అనంతరం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి విష్ణు పుష్కరిణి సంప్రోక్షణ చేసిన అనంతరం అర్చక స్వాములు విష్ణు పుష్కరణలో చక్రస్నానం ఆచరించే ఆ మహోత్సవ ఘట్టంలో లక్ష్మి నరసిహ గోవిందా అంటూ స్వామివారి గోవింద



నామాలు స్మరిస్తూ భక్తులు స్వామివారితో సహా పుణ్య స్థానాలను ఆచరించారు. ఈ చక్రతీర్థంలో పాల్గొన్న వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.. సాయంకాలం పుష్పయాగము దేవతో ద్వాసన దోపు ఉత్సవము కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన నల్లందిగల్ లక్ష్మి నరసింహ చార్యులు అర్చకులు ఉప ప్రధానార్చకులు అర్చకబృందం వేద పండితులు పారాయనికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కరరావు, డిఈవో భాస్కర్, ఏఈఓ రఘు, ఏఈఓ శ్రవణ్‌లతో పాటు ఆలయ అధికారలు ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోహన్‌బాబు బర్త్‌డే సందర్భంగా 'కన్నప్ప' కామిక్ బుక్ రిలీజ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప... రెండో షెడ్యూల్ ఇటీవల పూర్తయిన సంగతి తెలిసిందే.. తదుపరి షెడ్యూల్ త్వరలో ప్రారంభంకానుంది. కాగా తండ్రి మోహన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా విష్ణు మంచు మార్చి 19న కన్నప్ప స్టోరీ డుక్ వాల్యూమ్1ను లాంచ్ చేశారు.. ఇది భక్తకన్నప్ప పురాణకథను కామిక్ రూపంలో చూపిస్తుంది.. ఈవినూత్న ప్రాజెక్టు కన్నప్ప కథను తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది. ఇందులో కన్నప్ప సాహసం,భావోద్వేగం,




ఆధానయత్మిక భావనలను చూపించనున్నారు. ఈ కామిక్ పుస్తకంతో విష్ణు భక్తకన్నప్ప చరిత్రను ఈ తరానికి అందుబాటులో ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో డిఎం చేసిన వారికి, వారి చిరునామాకు మెసేజ్ చేసిన వారికి ఉచితంగా పుస్తకాలు అందుతాయని తెలిపారు. విష్ణు మంచు మాట్లాడుతూ, ఈ కథ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. కామిక్ పుస్తకం సినిమాలానే ఉంటుందన్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

# 'కలియుగం పట్టణంలో' ట్రైలర్ లాంచ్

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వరనయంలో విశ్వకార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో... డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది.. ఈమూవీ కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకునాననరు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, టి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు నిర్మిస్తున్నారు. మార్చి 29న ఈచిత్రం రాబోతోంది.. తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు.




నిర్మాతలు మాట్లాడుతూ, మా కలియుగం పట్టణంలో.. సినిమా అంతా కూడ కడపలోనే తీశామన్నారు. దర్శకుడు రమాకాంత్‌రెడ్డి చెప్పిన కథ నచ్చటంతో ఈప్రాజెక్టును స్టార్ట్‌చేశామని, సినిమా చాలా బాగా వచ్చిందని తెలిపారు.. హీరో విశ్వకార్తికేయ మాకు ఎంతో సపోర్ట్‌చేశారని తెలిపారు. ఈచిత్రాన్నిప్రేక్షకులు సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, సినిమాలో క్రైమ్ ఉంటుందని, అలా అని స్టూడెంట్స్ దాన్ని ఫాలో అవ్వొద్దని అన్నారు. విశ్వకార్తికేయ మాట్లాడుతూ, ఈచిత్రంలో ప్రతిపాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. కచ్చితంగా యూనిక్ పాయింట్ అని అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయుషి పటేల్ తదితరులు మాట్లాడారు.

# 'టిల్లు స్క్వేర్' నుంచి సాంగ్ రిలీజ్

స్టార్‌బాయ్ సిద్ధ జొన్నలగడ్డ 'డీజే టిల్లు' చిత్రంతో సంచలన బ్లాక్‌బస్టర్‌ను అందుకున్నారు ఆ సినిమాలోఆయన పోషించిన టల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. టిల్లుగా సిద్ధు పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మర్చిపోలేరు. .ఇపుడు డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ ' వస్తోంది.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రానికి మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.. ఈసినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి టిల్లుని అతని చేష్టలను మళ్లీ వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈచిత్రం నుంచి తాజాగా ఓ మై లిల్లీ అనే పాట విడుదలైంది..తాజాగా హైదరాబాద్ ఏఎంబి మాల్‌లో అభిమానుల కోలాహలం మధ్య ఈ



వేడుక జరిగింది.. అచ్చు రాజమణి సంగీతం అందించారు.. దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ, ఈ పాట అందరికీ నచ్చిందని భావిస్తున్నానని అన్నారు. మాకు మంచి టీం దొరికిందని చెప్పారు.. అందరం కలిసి మంచి అవుట్‌పుట్‌ను తీసుకొచ్చా మన్నా రు. ఈచిత్రం మార్చి 29న థియేటర్లలో విడుదలకానుందని తెలిపారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ఈచిత్రంపై ప్రేక్షకుల్లో చాలా అంచనాలున్నాయని, అందుకే చాలా జాగ్రత్తగా మొదటి భాగాన్ని మించేలా సినిమాను రూపొందించటం జరిగిందన్నారు.. టిల్లు పాత్ర అలాగే ఉంటుందని కానీ, కథ మాత్రం వేరేలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అనుపరమ పరమేశ్వరన్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుం దని తెలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. రామ్ మిరియాల, అచ్చు రాజమణి నేపథ్య

# షాహిద్ కపూర్ 'అశ్వత్థామ ది సాగా కంటిన్యూస్'

పురాణాల్లో అద్భుతమైన పాత్రను ఆ ఆధునిక యుగానికి పరిచయంచేసేందుకు , థ్రిల్లింగ్ జర్నీని ప్రేక్షకులను ఇచ్చేందుకు పూజా ఎంటర్‌టైన్‌మెంట్ సిద్ధమవుతోంది.. షాహిద్ కపూర్ హీరోగా, ఈమాగ్నమ్ ఓవస్‌ను సచిన్‌రవి తెరకెక్కిస్తున్నారు. ఊహకు, వాస్తవాలకు మధ్యఉండే అద్భుతమైన కథను, గాథను అశ్వద్థామ ది సాగా కంటిన్యూస్' ద్వారా చూపించబోతున్నారు. ఈ అత్యంత



ప్రతిష్టాత్మక చిత్రం హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రానుంది.. మహాభారతంలోని చిరంజీవి అయిన ఓ యోధుడు (అశ్వత్థామ) కథను చెప్పబోతోంది.. ఈప్రస్తుత యుగంలో అశ్వత్థామ ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటాడు. అనేది చూపించబోతున్నారు. ఆయన అమరజీవిగా ఇన్నివేల సంవత్సరాలుఎలా బతికి ఉన్నారు అనే పాయింట్‌ను కూడ చూపించబోతున్నామని నిర్మాత జాకీ భగ్నాని తెలిపారు. మేం చేపట్టే ప్రతి ప్రాజెక్టు వినోదం మాత్రమే కాదు.. ప్రేక్షకులను మర్చిపోలేని ఓ అద్భుతమైన అనుభవాన్ని ఇవ్వాలని ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సచిన్ రవి తదితరులు మాట్లాడారు. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వాసు భగ్నానీ, జాకీ భగ్నానీ, దీప్షికా దేశ్‌ముఖ్ నిర్మించారు. త్వరలో ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

# మెగాస్టార్ చిరంజీవి క్లాప్‌తో ఆర్‌సి16..చిత్రం ప్రారంభం

ప్రపంచ వ్యాప్తంగా సుపరిచితుడైన గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఆర్‌ఆర్‌ఆర్ ఘన విజయం తర్వాత ప్రేక్షకులను ఆకట్టుకునే కథలను ఎంచుకుంటున్నారు. రామ్‌చరణ్ తన 16వ సినిమా కోసం ఉప్పెన బ్లాక్‌బస్టర్‌తో సంచలనం సృష్టించిన దర్శకుడు బుచ్చిబాబు సానతో కలిసి పనిచేస్తునానని అన్నారు. పాన్‌ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సగర్వ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై మెగా బడ్జెట్ హై క్లాస్ ప్రొడక్షన్, సాంకేతిక విలువలతో భారీ కాన్వాయ్‌పై నిర్మిస్తున్న ఆర్‌సి16..తోనిర్మాత వెంకట సతీష్ కిలారు గ్రాండ్‌గా చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు. బుధవారం ఈ చిత్రం టీం, ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో అద్భుతంగా లాంచ్ అయ్యింది.. మెగాస్టార్ చిరంజీవి








హాజరయ్యారు. గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్, జాన్వీకపూర్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి మెగాస్టార్ క్లాప్ ఇచ్చారు.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ స్క్రిప్టు అందించారు. బోనీ కపూర్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. ప్రముఖ దర్శకుడు శంకర్ తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు.ఏఆర్ రెహమాన్ కూడ పాల్గొన్నారు. దర్శకుడు బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవిగారికి, నా గురువు సుకుమార్‌గారికి థాంక్స్ అని అన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. ఏఆర్ రెహమాన్‌గారితో కలిసి పనిచేయాలనే నా కోరిక నాకు రెండో చిత్రంతోనే లభిస్తుందని ఊహించలేదన్నారు. సుకుమార్ మాట్లాడుతూ, బుచ్చికి సబ్జెక్టు మీద నమ్మకం ఉందని, కష్టపడి పనిచేస్తాడని అన్నారు. కథ విన్న తర్వాత చరణ్ ఓకే చెప్పారని అన్నారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ, రెహమాన్ సార్ చెప్పినట్టు బుచ్చి నిజంగా క్రేజీ మాన్ అని అన్నారు. స్క్రిప్టును సొంతం చేసుకుని కథలో లీనం చేస్తారన్నారు. ఇంత పెద్ద టీంను పొందటం అంత సులభం కాదని అన్నారు. సుకుమార్‌గారి బెస్ట్ ప్రొటీజ్ బుచ్చిబాబుతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. జాన్వీకపూర్ మాట్లాడుతూ, నా కెరీర్ ప్రారంభం దశలో నేను ఇష్టపడే, ఆరాధించే చాలా మంది వ్యకుతలతో స్టేజ్‌పై ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. దీన్ని ఆశీర్వాదంగా భావిస్తానని తెలిపారు. బుచ్చి కళ్లలో క్రేజీ, ప్యాషన్ కన్పించాయని, టీంలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, నేను మీ అందరిరనీ గర్వపడేలా చేస్తానని ఆశిస్తున్నానని తెలిపారు. బోనీకపూర్ మాట్లాడుతూ, హైదరాబాద్ నాకు రెండో ఇల్లు అని, ఇక్కడే దాదాపు 10-12 సినిమాలు చేశానని అనాననరు. తెలుగులోకూడా 3,4 సినిమాలు చేశానని గుర్తుచేశారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. బుచ్చిబాబు అద్భుతమైన సినిమా తీస్తాడని నమ్ముతున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత నవీన్‌యెర్నేని తదితరులు మాట్లాడారు.

# అరుణ్ ఆదిత్య-అప్సర రాణి జంటగా కొత్త సినిమా

అరుణ్ ఆదిత్య, అప్సర రాణి జంటగా సెల్యూలాయిడ్ ఇండియా ప్రై.లి బ్యానర్‌పై కృష్ణబాబు దర్శకత్వంలో కొత్త సినిమా ప్రొడక్షన్ నెం1 ప్రారంభోత్సవం ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో జరిగింది. జస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు వి.సముద్ర తొలిషాట్‌కు గౌరవదర్శకత్వం వహించారు.. ప్రముఖ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్‌పై క్లాప్ ఇచ్చారు. తొలిషాట్‌కు సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖ కెమెరా స్విచ్చాన్ చేశారు..



తెలంగాణ ర్టా బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం ,కృష్ణమోహన్‌రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ కార్యక్రమంలో కార్యక్రమంలో దర్శకుడు కృష్ణబాబు మాట్లాడుతూ, ఏప్రిల్ 20 నుంచి 10 రోజులపాటు షెడ్యూల్ చేస్తామని అన్నారు. కథ బాగా వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో అప్సరరాణి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వెంకటేష్, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి సిఎన్ గోపీనాధ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# సుహాస్ హీరోగా దిల్‌రాజు ప్రొడక్షన్స్ మూవీ

ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్‌రాజు ప్రొడక్షన్స్ ఇపుడు క్రేజీ చిత్రాలను నిర్మిస్తోంది.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమానురూపొందిస్తున్న ఈ నిర్మాణ సంస్థలో సుహాస్ హీరోగా ఓ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం4గా గత ఏడాది ఈచిత్రం ప్రారంభమైంది.. ఇందులోసంకీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. నిర్మాత శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్సితారెడ్డి సమర్పిస్తున్నారు. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. మే 24న ఈచిత్రం విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. సుహాస్ మాట్లాడుతూ, మేం ఈచిత్రంలో అద్భుతమైన కామెడీతో వేడి పుట్టించ టానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీనికి సంబం ధించిన పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది. పోస్టర్ ఆకట్టుకుంటోంది. త్వరలోనే టైటిల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.



**హీరో శ్రీవిష్ణుప, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. వి.సెల్యూలాయిడ్, సునీల్ బలుసు కలిసి నిర్మిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. ఈచిత్రం మార్చి 22న విడుదల కానుంది. ఈనేపథ్యంలోహీరో శ్రీవిష్ణు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## హిలేరియస్ ఎంటర్‌టైనర్: హీరో శ్రీవిష్ణు



ఇందులో కొత్తపాయింట్, ఐడియాచెప్పటం జరిగింది.. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని పాయింట్.. చాలా సార్లు కొత్త పాయింట్ దొరికినపుడు ఒకే జోనర్‌కి కట్టుబడి ఉండిపోతాం.. మేంచెప్పే కొత్త పాయింట్ రివీల్ అయినపుడు ఆడియెన్స్ తప్పకుండా ఎంటర్‌టైన్ అవుతారు. ఆ సమయానికి కథలో మా పాత్రల పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ సినిమా చూస్తున్న ఆడియెన్స్ మాత్రం హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తారు. మొదట్లో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం.. నేను మాత్రం ఓం భీం బుష్ వైపే ఉన్నాను.. ఇది చాలా క్యాచీ టైటిల్. అందరూ కూడ దీనికి ఫిక్స్ అయ్యారు.. ఈచిత్రం పాయింట్ ఇప్పటి వరకు ఎక్కడా రాలేదు. ఇందులోమిస్టరీ, థ్రిల్, ఇలా అన్నీ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇవన్నీఎలా వర్కవుట్ అవుతాయో ప్రేక్షకులు చూస్తున్నపుడు తెలుస్తుంది. అయితే ఎంటర్‌టైన్‌మెంట్ పక్కాగా ఉంటుంది. సమయం ఉంది కాబట్టి ప్రీమియర్స్ చేయాలనే ఆలోచన ఉంది.. కొత్తగా 'శ్వాగ్' దాదాపు పూర్తయింది.. దీంతో పాటు ఓ థ్రిల్లర్ మూవీ చేస్తునానను. అలాగే గీతా ఆర్ట్స్‌లో ఒక సినిమా ,కోనగారితో ఒక సినిమా చేస్తున్నాను.

# 'ఆయ్' నుంచి తొలిపాట రిలీజ్



జిఎ2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం9గా రూపొందుతున్నచిత్రం ఆయ్... నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తునానని. అంజి కంచిపల్లి ఈచిత్రంతో దర్శకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బన్నీ, విద్యా కొప్పినీడి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఆయ్ సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌కు మంచిస్పందన వచ్చింది.. ఈచిత్రం నుంచి ఆకట్టుకునేలా మెలోడీ ఆఫ్ ది సీజన్ అన్పించేలా సూఫియానా.. అనే పాటను మేకర్స్ విడుదలచేశారు.. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు. అందమైన లొకేషన్స్, బ్యాగ్రౌండ్‌తో అలరించే గోదావరి అందాలు, నార్నేనితిన్, నయన్ సారిక మధ్య కెమిస్ట్రీ మైమరపించేలా ఉంది.. ఈచిత్రం ప్రారంభం నుంచి వైవిధ్యంగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ఈచిత్రం రాబోతోంది.

# 'మెర్సి కిల్లింగ్' ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్

సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కిన సినిమా మెర్సి కిల్లింగ్.. సాయికుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రలోన్ల సిద్ధార్థ్ హారియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్నారు. ఈసినిమాను వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వం వహిస్తున్నారు. ఎంఎల్ రాజా సంగీతం అందిస్తున్నారు. తాజాగా



ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ, కాన్సెప్ట్ బాగుందన్నారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రమని మేకర్స్ తెలిపారు. స్వేచ్ఛ అనే అనాధ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుందని దర్శకుడు తెలిపారు.

# ప్రభుదేవా 'ప్రేమికుడు' రీరిలీజ్

కేటి కుంజుమోహన్ నిరానమతగా, ఎన్.శంకర్ దర్శకత్వంలో ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా డాన్సర్ యాక్టర్ ప్రభుదేవా అందాలనటి నగ్మ నటించిన చిత్రం ప్రేమికుడు.. ఇపుడు ఇది రీరిలీజ్‌కు రాబోతోంది.. ఈసినిమా రిలీజ్ నిర్మాతలుగా రమణ, మురళీధర్ వ్యవహరిస్తున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, కోశాధికారి రామసత్యనారాయణ, దర్శకుడు ముప్పలనేని శివ, శివనాగు నర్రా, శోభారాణి, నిర్మాతలు రమణ, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. ముప్పలనేని మాట్లాడుతూ,



30 ఏళ్ల క్రితం వచ్చిన ప్రేమికుడు సినిమా ఇపుడు రీరిలీజ్ అవ్వటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఇపుడు మళ్లీ ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఈసినిమా రీరిలీజ్‌లో కూడా మంచి విజయం అందుకుంటుందని చెప్పారు. శివనాగు, రమణ, మురళీధర్ తదితరులు మాట్లాడారు.

# పేద మహిళలు, పిల్లలకు ఉచిత కోర్సులు..



రెనీ జాయ్ ఢిల్లీలో కార్పోరేట్ అడ్వకేట్. రాయల్ బ్యాంక్ ఆఫ్ స్కాట్‌లాండ్‌కు వైస్‌ప్రెసిడెంట్ జీవితం నేర్పిన పాఠాలతో అలేఖ్ ఫౌండేషన్ పేరుతో పేద మహిళలు, పిల్లలకు ఉచితంగా వృత్తి విద్యాకోర్సులు నేర్పించి, వారి కాళ్లపై వారు నిలబడేలా సహాయం చేస్తోంది. అవసరమైనప్పుడు వారి కోసం న్యాయపోరాటాలు చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రచారం చేస్తోంది. ఈ ప్రయాణంలో ఏదీ సవ్యంగా లేదని, ఒడిదొడుకులతో నడిచిన తన జీవితాన్ని, తిరిగి దిద్దుకున్న విధానాన్ని పరిచయం చేస్తోంది.

మా తాతగారు ఆర్మీ ఉద్యోగి, దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసి, చివరకు ఢిల్లీలో స్థిరపడ్డారు. మా అమ్మనాన్నలకు నేను ఒక్కదాన్నే సంతానం, నా చిన్నతనంలో మా అమ్మానాన్నలు విడివిడిగా ఉండేవారు. దీంతో నాన్న నుంచి ఎలాంటి సపోర్ట్, సాయం లభించలేదు. మా అమ్మనాన్నలు అంటే అమ్మమ్మ తాతయ్యలే. దీంతో కుటుంబం అసంపూర్తిగా ఉందని ఎప్పుడూ భావించలేదు. మా అమ్మనాన్నలు విడి విడిగా ఉన్న విషయం ఎవరికీ తెలియలేదు. ఆ రోజుల్లో విడాకులు తీసుకోవడం అనేది సమాజం దృష్ట్యా మంచిది కాదు అనే అభిప్రాయం ఉండేది. అందుకే వాళ్లు చాలా ఏళ్లు విడాకులు తీసుకోలేదు. నేను కాలేజీకి వెళ్లిన తర్వాత వారు చట్టబద్ధంగా విడిపోయారు. సమాజం ఇలా ఆలోచించడం వల్ల ఆ సమయంలో నా తల్లిదండ్రులు విడిపోయారని ఎవరికీ చెప్పుకోలేకపోయాను. ఎందుకంటే ఈ విషయం తెలిస్తే వెంటనే నా పట్ల వారి దృక్పథం మారుపోతుందనే భయం ఉండేది.

**చిన్న వయసులోనే..** నా తల్లిదండ్రులు విడిపోవడానికి గల కారణాలన్నీ చూసిన తర్వాత, ఆడపిల్లలు తమ కాళ్లపై తాము నిలబడాలని నాకు చాలా చిన్న వయసులోనే అర్థమైంది. మా అమ్మమ్మ ఎప్పుడూ ఎంత సంపాదించినా, ఏ పని చేసినా ఫర్వాలేదు. కానీ, నీ కాళ్లమీద నువ్వు నిలబడటమే ముఖ్యం అనేది. కుటుంబంలో ఏ సమస్య వచ్చినా దానిని నివారించే ఉపాయాలను కనుక్కోమనేది. అలాంటి వాతావరణంలో పెరగడం వల్ల పెద్దయ్యాక మహిళల హక్కుల కోసం పోరాడాలని అనుకునేదాన్ని. చదువు తర్వాత బ్యాంకింగ్ రంగంలో సేల్స్ అండ్ మార్కెటింగ్ టీమ్‌లో చేరి, నా కెరీర్‌ను ప్రారంభించాను.

**నష్టం తెచ్చిన కష్టాలు :** మా అమ్మ జాతీయ బ్యాంకులో పనిచేసేది. ఆ ఉద్యోగంలో ఒత్తిడి ఎక్కువ కాబట్టి బ్యాంకులో చేరవద్దని ఎప్పుడూ చెబుతుండేది. కానీ, మార్కెటింగ్ రంగంలో ఏదైనా చేయాలనుకున్నాను కాబట్టి బ్యాంకులో అవకాశం రాగానే వదలలేదు. ప్రతి పనినీ నేర్చుకున్నాను. పదకొండేళ్లపాటు బ్యాంకులో పనిచేశాను అక్కడ పనితీరుతో అతి పిన్నవయసులో బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందాను. ఒకనొక సమయంలో ఉద్యోగంపై విసుగు అనిపించి స్టాక్




మార్కెట్‌లో కన్సల్టింగ్ పనిని ప్రారంభించాను. స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యి, తీవ్ర నష్టం చవిచూశాను. వ్యాపార భాగస్వాములు మోసం చేశారు. ఉద్యోగం మానేసిన ఏడాదిన్నర కాలం చాలా దారుణంగా గడిచింది. తిరిగి తక్కువ జీతం, ఎక్కువ పనిగంటలు చేసేలా బ్యాంక్ ఉద్యోగంలో చేరాల్సి వచ్చింది. అయితే, బ్యాంకింగ్ అనుభవాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సీనియర్ల సలహాతో 'లా' చదివాను. అప్పటికి నా కూతురికి నాలుగేళ్లు. ఓ వైపు ఉద్యోగం, మరో వైపు చదువు, ఇంటిపని.. అంత తేలికయ్యేది కాదు. స్త్రీలపనికి సమాజంలో అంత త్వరగా అంగీకారం లభించదు. ఎందుకంటే స్త్రీ సామర్థ్యాల పట్ల ప్రజల వైపు ఎప్పుడూ చిన్నచూపే ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో క్లయింట్స్‌ను ఒప్పించడానికి, వారిలో విశ్వాసం కలిగించడానికి నేను రెండు రెట్లు ఎక్కువ కష్టపడాల్సి వచ్చింది. నా దృక్పథాన్ని, పని విధానాన్ని మార్చుకున్నాను. నన్ను నేను ఉత్సాహపరచుకుంటూనే ఉన్నాను. మెల్లగా నా గమ్యం వైపు కదిలి ఈ రోజు ఈ స్థితికి చేరుకున్నాను.

**అభిప్రాయ భేదాలు తలెత్తినా..** నా భర్తకు నాకు మధ్య అనేక విషయాల్లో అభిప్రాయ భేదాలు తలెత్తడంతో మేమిద్దరం విడిపోవాలనుకన్నాం. భార్యాభర్తలుగా కాకుండా స్నేహితులుగా మారడం ద్వారా మా సంబంధాన్ని మరింత మెరుగ్గా కొనసాగించవచ్చని భావించాను. నాకూతురికి మంచి పెంపకాన్ని అందించడానికి అన్ని ముఖ్యమైన నిర్ణయాలుకలిసి తీసుకుంటాం. కానీ, మేం విడిగానే ఉంటాం మా కుటుంబంలో 'లా' చదివినవారు ఎవరూ లేరు. నేను చాలా కేసుల్లో మహిళల తరపున నిలబడి న్యాయం చేశాను. ఈ రంగంలో లీగల్ అడ్వైజర్‌గా నాదైన ముద్ర వేయగలిగాను. 2015లో అలేఖ్ ఫౌండేషన్‌ను ప్రారంభించి మహిళల జీవితాలను మెరుగుపరిచే పనిని చేపట్టాను. లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాను. ఫౌండేషన్ ద్వారాబాలికా విద్య, వృత్తి విద్యలలో నైపుణ్యాలకు సంబంధించిన కోర్సులు ఇవ్వడంలో కృషి చేస్తున్నారు. రొమ్ము, క్యాన్సర్, పీరియడ్స్, శానిటేషన్ వంటి ఆరోగ్య సమ్యలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నాను.

**పర్యావరణ పరిరక్షణ...** నిరుపేద బాలికల చదువుకు బాధ్యత తీసుకున్నాను. ఇటీవల నాగాలాండ్‌లో సౌండ్ ఇంజనీరింగ్‌లో శిక్షణ ఇవ్వడానికి ఒక కాలేజీతో టై అప్ అయ్యాం. దీనికి అయ్యే ఖర్చులను ఫౌండేషన్ భరిస్తుంది. పర్యావరణానికి మేలు కలిగేలా అవగాహన ప్రచారం నిర్వహిస్తున్నాను. వాతావరణ మార్పుల నుండి చెట్లను రక్షించడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం పేపర్‌లెస్ జీవనశైలిని ప్రోత్సహించడం చేస్తుంటారు అని తన ప్రస్థానాన్ని వివరించెంది రెనీ.

# ఏ వయసులో మొదలు పెడుతున్నారు..



యుక్త వయసులో తరచూ హార్మోన్లలో మార్పులు, నూనె ఉత్పత్తులు పెరిగి మొటిమలు, మంట ఏర్పడతాయి. ఈ వయసే ప్రధానం కాబట్టి జాగ్రత్తలు తీసుకోకపోతే ముందస్తు వృద్ధాప్య ఛాయలు వచ్చే అవకాశం ఉంది. ఇందుకుగానూ..

- ముందుగా మీ చర్మ తత్వాన్ని తెలుసుకోవాలి. సాధారణంగా యుక్త వయసులో చర్మం పొడిగా, జిడ్డుగా అనిపిస్తుంటే మీ చర్మానికి సరిపడే వాటిని ఎంపిక చేసుకోవాలి.
- ముఖాన్ని రోజుకు రెండుసార్లు శుభ్రపరచుకోవాలి. దీనికి సల్ఫేట్ లేని క్లెన్సర్‌ను ఎంపిక చేసుకోవాలి. ఇవి మన చర్మం పొడిబారడానినన తగ్గించి ముఖంపై పేరుకున్న మురికి, నూనె, ఇతర కాలుష్య కారకాలను తొలగించడానికి సాయపడతాయి. చర్మాన్ని మృదువుగానూ ఉంచుతాయి.
- మాయిశ్చరైజర్‌ను బెస్ట్ ఫ్రెండ్‌గా చేసుకోవాలి. జిడ్డు, చర్మం ఉన్నప్పటికీ మాయిశ్చరైజర్‌ను రోజూ రాయడం అలవాటు చేసుకోవాలి. ఇది చర్మాన్ని బిగుతుగా కాకుండా హైడ్రేట్గా ఉంచుతుంది. అదనపు నూనెల ఉత్పత్తిని అడ్డుకుని చర్మాన్ని జిడ్డు లేకుండా సమతుల్యం చేస్తుంది.
- రసాయనాలు, ఆల్కహాల్, పరిమళాలతో కూడిన సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇవి చర్మాన్ని పొడిగా చేసి చికాకు పెడుతుంటాయి. ఉత్పత్తులను ఎంచుకునే ముందు బిపిఎ, థాలేట్స్, పారాబెన్‌లు, సువాసనలు లేని, గాఢతకునతక్కువ ఉండే సౌందర్య ఉత్పత్తులను ఎంచుకుంటే చర్మంపై వచ్చే మంట, ఎర్రబడటం తగ్గి ముఖానికి నిగారింపునిస్తాయి.

# తరగతిలో తక్కువ మంది ఉంటే..



చాలా స్కూళ్లు మేం తరగతి గదుల్లో ఎక్కువ మంది పిల్లల్ని కూర్చోబెట్టం. మా బోధనే ప్రత్యేకం అంటూ ఢంకా బజాయిస్తూ చెబుతుంటాయి. అయితే వాస్తవానికి తరగతి గదుల్లో తక్కువమంది విద్యార్థులకే బోధించినా, ఆర్థికంగా వెనకబడిన పిల్లల మార్కుల్లో ఎటువంటి పురోగతీ లేదని ఫైజు యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైంది. అంతేకాదు పైగా ఇది పిల్లలు విజయం సాధించే అవకాశాల్నీ తగ్గిస్తుందట. మొత్తం 2700 మంది హైస్కూల్ విద్యార్థులపై ఈ అధ్యయనం చేశారు. వారందరూ ప్రోగ్రామ్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ అసెస్‌మెంట్ అనే సర్వేలో పాల్గొన్నారు. అందులో రీడింగ్, గణితం, సైన్సులలో వారికున్న పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే సామర్థ్యం ఎలా ఉందో అంచనా వేశారు. దాంతోపాటు క్లాస్ రూమ్ పరిస్థితులు, స్కూల్ రిసోర్సులు, సంస్కృతీ వంటి భిన్న అంశాలను పరిగణనలోకి తీసుకున్నారట. మరో ముఖ్య విషయం ఏంటంటే.. పిల్లల సంఖ్యకూ, వాళ్ల మార్కులకీ సంబంధం లేదట. అందుకే క్లాస్ రూముల్లో పిల్లల సంఖ్యను తగ్గించే విధానం కంటే నైపుణ్యాలున్న టీచర్లను నియమించుకోవడం వల్ల మంచి ఫలితాలు అందుకోవచ్చని స్కూలు యాజమాన్యాలకు సూచిస్తున్నారు పరిశోధకులు. అప్పుడే పిల్లల్లోనూ స్థిత ప్రజ్ఞత పెరుగుతుందని చెబుతున్నారు.

# వెండికి టెంపుల్ డిజైన్







నగలంటే మక్కువ లేని మగువ ఉంటుందా? ఎప్పటికప్పుడు వచ్చే ట్రెండ్‌లను ఒడిసి పట్టుకుని మేనుపై మెరిపించనిదే మనసు ఊరుకుంటుందా? అయితే, ఆధునిక వస్త్రధారణ మీదకు ఆదిరే లుక్ కావలంటే.. అనినన సార్లూ పసిడి నగలే అక్కర్లేదు. వెండి మెరుపులా సరిపోతాయంటోంది ఈ తరం, అందుకే వారి ఆలోచనల్ని పసిగట్టిన తయారీ దారులు.. టెంపుల్ స్టైల్ డిజైన్‌లతో, పచ్చలూ, కెంపులూ, ముత్యాలు వంటి మేలు జాతి రత్నాలతో పొదిగిన వెండి నెక్లెస్‌లను తీసుకొచ్చారు. ఇప్పుడు అవి అందరి మనస్సై దోచుకుంటున్నాయి. వాటిపై ఓ లుక్కేయండి.










# మోహం హింసకు దారితీయవచ్చు..



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** నేను ఒక పేరున్న స్వచ్ఛంధ సంస్థలో కుటుంబ సలహా కేంద్రం బాధ్యతలు చూస్తున్నాను. సోషల్‌వర్క్‌లో పిజి పిహెచ్ చేశాను. ఎక్కువగా ప్రేమ సమస్యలు, కుటుంబ కలహాలు చిన్న చిన్న మానసిక సమస్యలకు సలహాలు ఇస్తుంటాను. అయితే మంచి ఎంత చెప్పినా మారడం లేదు. ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు, వివాహేతరబంధాలు ఉన్న వారిని మార్చడం కష్టంగా ఉంది. ఐదారు దఫాలు కౌన్సెలింగ్ చేసినా మారడం లేదు. ఈ మధ్య కాలంలో ఇలాంటి వ్యవహారాలు హత్యలకు దారితీస్తున్న సందర్భాలను చూస్తున్నాము. అన్నమయ్య జిల్లాలోని ఒక గ్రామంలో వారం క్రితం కన్న కూతురు తన ప్రియునితో కలిసి తండ్రిని హత్య చేసింది. మొదట ఎవరోకానివారు ఈ దారుణానికి పాల్పట్టారని భావించారు. అయితే పోలీసుల దర్యాప్తులో కూతురు, ఆమె ప్రియునితో కలిపి హత్య చేశారని వెల్లడయింది. ఇద్దరిని అరెస్టు చేశారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలకు చెందిన 19 ఏళ్ళ ఇంజినీరింగ్ విద్యార్థిని హత్య సంచనంగా మారింది. ఆమెను తల్లికొట్టి చంపినట్లు ఆమె సోదరుడు ఫిర్యాదు చేశారు. అయితే ఆమెకు పెళ్ళి నిర్ణయించడంతో ప్రియుడు హత్య చేశారని ఆమె తండ్రి ఆరోపిస్తున్నారు. రెండు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనికి కారణం మాత్రం ప్రేమ వ్యవహారమే అన్నది గమనించాలి. ఇది పరువు కోసం తల్లి చేసిన హత్యా లేక ప్రియుడే యముడయ్యాడా అన్నది తేలాల్సి ఉంది. ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు పలుఅనుమానాలు సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రేమ మోహం వివాహేతర బంధం కోసం కొందరు కిరాతకులుగా ఎందుకు మారుతున్నారో అర్థం కావడం లేదు. తండ్రిని కూతురు, కూతుర్ని తల్లి లేదా కుటుంబ సభ్యులు ఒకరిని ఒకరు చంపుకోవడానికి ప్రధాన కారణాలు ఏవి? అన్నది అంతు పట్టడం లేదు. ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్తగా కర్తవ్యం బోధపడటం లేదు. కాబట్టి వ్యామోహం తగ్గంచి, వివేకం పెంచే మార్గాలు చూచించండి. - ఒక సోదరి, ఆంధ్రప్రదేశ్.



**జవాబు :** అమ్మా మీ సందేహాలు సహేతుకంగా ఉన్నాయి. ప్రతి వ్యక్తిలో సానుకూల, ప్రతికూల ఉద్వేగాలు ఉంటాయి. అధిక శాతం మంది ఉద్వేగాలను నియంత్రించుకుంటుంటారు. వ్యక్తిత్వం కుటుంబ నేపథ్యం, పరిసరాలు ఇతర అంశాలు ఉద్వేగాల నియంత్రణకు దోహద పడుతుంటాయి. కొందరు ఉద్వేగాల నిర్వహణ తెలిసి ప్రవర్తిస్తుంటారు. ఇలాంటి వారిని ఉద్వేగ ప్రజ్ఞావంతులు అంటాము. అలాంటి వారి స్థిత ప్రజ్ఞలు అని కూడ అనవచ్చు. అవి తక్కువ మంది తమలోని ఉద్వేగాలకు బానిసలుగా మారుతుంటారు. వ్యసన పరుల ప్రవర్తన వీరి ప్రవర్తన ఒకలాగే ఉంటుంది. కొద్దిమందిలో ప్రేమ వ్యామోహం తపన, తాపం తీవ్ర రూపం దాలుస్తాయి. కోపం, ఆవేశం, పగ, ప్రతీకారంతో చెలరేగుతుంటారు. ఇలాంటి వారిలో ప్రవర్తనా లోపాలు ఉద్వేగ లోపాలు, హార్మోన్ల అసమతల్యత ఉంటుంది. అతి కొద్దిమందిలో మానసిక రుగ్మతలు కూడ ఉంటాయి. కాబట్టి కేవలం అందరిని హితోపదేశాలు చెప్పి మార్చడం సాధ్యం కాదు. కౌన్సెలింగ్ అంటే కేవలం మంచి మాటలు చెప్పడమే కాదు. వారిలోని లోపాలను వారే గుర్తించి వారంతకు వారు బయట పడటానికి తోడ్పాటు అందించడం అన్నది గమనించాలి. ఒక మోస్తరు ప్రవర్తనా లోపాలు లేదా దృక్పథంలో లోపాలను కౌన్సెలింగ్‌తో తగించవచ్చు. అయితే తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు మూలాలు తెలుసుకుని తగిన చికిత్సా పద్ధతులు ఆచరించాలి. అవసరం అయితే మందులు కూడా వాడాలి. కాబట్టి కొంత జటిలమైన వ్యక్తులను సైకాలజిస్టు లేదా సైకియాంనరటిస్టుల వద్దకు పంపండి.

వ్యధ


# వీగన్ గుడ్డు !



ప్రతి ఏడాదీ కొన్ని ఫుడ్ ట్రెండ్స్ మనల్ని పలకరిస్తుంటాయి కదా! అలా ఈ సంవత్సరం వచ్చిన వాటిల్లో వీగన్ గుడ్డు ఒకటి. వంటకాల్లో గుడ్డుకు ప్రత్యామ్నాయంగా ఈ వీగన్ వాటిని వాడుతున్నారు. పోషకాలు కూడా అదే స్థాయిలో అందుతాయి. సాధారణ గుడ్లు తినడానికి ఇష్టపడని వారికి రెస్టరంట్లలో ఈ వీగన్ గుడ్లని ఇప్పటికే ప్రత్యామ్నాయంగాం వాడుతున్నారు. కోళ్లతో గుడ్డు పెట్టించేందుకు హార్మోన్లని వాడటం, యాంటీబయాటిక్‌లు ఉపయోగించడం, ఈకొలి బ్యాక్టీరియా విస్తరాంచడం, పర్యావరణానికి చేటు వంటి కారణాలతో చాటామంది సాధారణ గుడ్లకి దూరమవుతున్న వేళ ఈ వీగన్ గుడ్లకి ప్రాధాన్యం పెరుగుతోంది. జస్ట్ ఎగ్, జీరోఎగ్, వీగన్ ఎగ్ వంటి సంస్థలు ఈ ఉత్పత్తులని అందిస్తు న్నాయి. టోఫు, అవిసె గింజలు వంటివాటితో వీటిని చేస్తున్నారు వినియాఎగించుకోవడమూ తేలిక.

# తప్పులు క్షమింపుము..

**భక్తికి కొలతలు లేవు.** భక్తుడు దైనిందిన జీవనంలో గాని, ప్రత్యేక సమయంలోగాని తన కోసంగాని, ఇతరుల కోసంగాని, దైవ సహాయం అర్థిస్తాడు జరుగుతుంది. ఆ దైవము కారణము ఏదైనా సరే, భక్తుని కోరికనుగాని, అభీష్ణమునుగాని, సంకల్పమునుగాని నెరవేర్చుటకు సిద్ధపడతాడు. ఆహారము లభించక, శిష్యులతోపాటు పస్తులుండిన వ్యాసునకు ఆగ్రహము కలుగుట కూడ తగదన్నవి మన పురాణములు, ఇక ప్రత్యేక్ష దైవమైన సాయి విషయము అందులకు భిన్నముగా ఉండునా? ఉండదా?భాస్కర మగథి, ఆయన భార్య ఇరువురు సాయి భక్తులే. ప్రతి గురువారం ఒక పూలమాలను బాబాకు అర్పించి మరునాడు భార్యాభర్తలు ఇరువురు ఆ పూలమాలను చౌపాతి వద్ద గల సముద్రములో కలిపే వారు. ఆ రోజు మే 7, 1986, భార్యా భర్తలిరువురు మామూలుగా మాట్లాడుకొనుచుండగా ఆ మాటలు భక్తి వైపు మళ్లినవి. ఇక నుండి మీరు సాయిబాబా పూజ మానివేయండి. ఆయన మనకు ఏమి చేసినాడు? మనము ధనికులముగాము అని ఆయన భార్య అన్నది. ఇంకను ఆమెకు కోపము హెచ్చినది. సాయి పటము, ఆరతుల, స్థవనమంజరి పుస్తకములను, పూలమాలను సంచిలో పెట్టుకొని భర్తతో కలిసి చౌపాతి దగ్గరున్న సముద్రములో పారవేసినది. ఇంకను సంచిలో పుస్తకములు, పూవులు ఉన్నవేమోన్న అనుమానముతో సంచిని బోర్లించినది సముద్రములోనికి. ఇక ఆ భార్యాభర్తలు ఇంటికి చేరారు. భాస్కర మగథి మనసులోనే సాయిని ప్రార్థించుకున్నాడు.




తరువాత శుక్రవారము నాడు భాస్కర మగథి ఆ సంచీని ఒకసారి తెమ్మన్నాడు. భార్య తెస్తున్నాను అని జవాబిచ్చింది. వెంటనే ఆమె కెవ్వున కేక వేసింది. ఆమె వద్దకు భర్తపోగా, ఆమె ఆ సంచిని చూపినది. ఆ సంచిలో సముద్రములో పారవేసిన సాయి పటము. ఆరతుల, స్థవనమంజరి పుస్తకములు, పూలమాల మొదలైనవి ఉన్నాయి. ఆమెకు సాయి మహత్తు తెలిసినది. క్షమింపుమని భర్తని కోరినది. క్షమించు వాడు సాయియే అనినాడు భార్యతో. ఆ భార్యాభర్తలు సాయిని క్షమింపుమని కోరిన, ఆ సిద్ధ పురుషుడు అందుకు సిద్ధమే !

- యం.పి.సాయినాథ్



ఆధ్యాత్మికం




## ఐపిఎల్ 17 సీజనులో

# స్మార్ట్ రీప్లేస్ సిస్టమ్

### హాక్ ఐ గ్రాఫిక్స్‌తో స్పష్టమైన పిక్చర్లు

### నిర్ణయాల్లో కచ్చితత్వం, వేగాన్ని పెంచేలా సరికొత్త టెక్నాలజి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులకు పండుగ లాంటిది. ఇదే సమయంలో ఈ మ్యాచ్‌లు నరాలు తెగే ఉత్కంఠను సైతం అందిస్తాయి. ఈ నెల 22 నుండి ప్రారంభం కాబోతున్న ఐపీఎల్-2024కు సంబంధించి 17 సీజన్ కోసం అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తూ టెన్షన్ తట్టుకోలేకపోతున్నారు. అటువంటి క్రికెట్‌లో ఒక్క పరుగు, ఒక్క వికెట్, ఒక్క క్యాచ్ కూడా మొత్తం మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తాయి. ఇలాంటి క్రికెట్ లీగ్‌లో అంపైర్ నిర్ణయం అత్యంత కీలకమవుతుంది. అంపైర్ తీసుకునే ఒక తప్పుడు నిర్ణయం మ్యాచ్‌నే కాదు టైటిల్‌ను కూడా దూరం చేయవచ్చు. ?లాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండేందుకు ఐపీఎల్ 17వ సీజనులో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిబిసి) అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెడుతోంది. అంపైర్‌లు వేగంగా, కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు స్మార్ట్ రీప్లే సిస్టమ్ (ఎస్ఆర్ఎస్)ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఎనిమిది హాక్ హై స్పీడ్ కెమెరాలు గ్రౌండ్ చుట్టూ ఉంటాయి. ఈ కెమెరాలను పెయిర్స్‌గా ఉంచుతారు. గ్రౌండ్ రెండు వైపులా, స్ట్రైట్ బౌండరీల వద్ద రెండు, స్క్వేర్ లెగ్ పొజిషన్ రెండు వైపులా ఉంటాయి. హాక్ ఐ అనేది ప్రధానంగా క్రికెట్, టెన్నిస్ వంటి స్పోర్ట్స్‌లో ఆబ్జెక్ట్స్‌ను ట్రాక్ చేయడానికి ఉపయోగించే కంప్యూటర్ సిస్టమ్. వాస్తవానికి క్రికెట్ కోసం ఈ సిస్టమ్‌ను డెవలపన చేశారు. హాక్ ఐ, బాల్ మూవ్‌మెంట్స్‌ను క్యాప్చర్ చేయడానికి గ్రౌండ్ చుట్టూ ఉంచిన హై స్పీడ్ కెమెరాలను ఉపయోగిస్తుంది. క్రికెట్‌లో హాక్ ఐ ప్రధానంగా రెండు అవసరాలకు ఉపయోగిస్తారు. మొదటిది డెసిషన్ రివ్యూ సిస్టమ్ (డిఆర్ఎస్) ఉంటుంది. డిఆర్ఎస్‌లో హాక్ ఐ చాలా కీలకంగా వ్యహరిస్తుంది. ఎల్‌బీడబ్ల్యూ రివ్యూ సమయంలో బాల్ వికెట్స్ తాకిందా, ప్యాడ్‌లు మిస్ అయిందా వంటివి అంచనా వేయడంలో సహాయపడుతుంది. అలానే బ్రాడ్‌కాస్ట్ అనాలసిస్ కోసం ఉపయోగిస్తారు. వ్యూనర్స్‌కి బాల్ స్వింగ్, స్పిన్ మూవ్‌మెంటన్స్‌ను చూపిస్తుంది. బ్రాడ్‌కాస్టర్‌లు తరచుగా డెలివరీలను అనలైజ్ చేయడానికి హాక్ ఐ గ్రాఫిక్స్ ఉపయోగిస్తారు. కాగా కొత్త సిస్టమ్‌లో టివీ అంపైర్ ఇద్దరు హాక్ ఐ ఆపరేటర్లు ఒకే గతిలో కలిసి పని చేస్తారు. ఇద్దరు ఆపరేటర్లు, గ్రౌండ్‌లోని ఎనిమిది హాక్ ఐ హై స్పీడ్ కెమెరాల ద్వారా క్యాప్చర్ చేసిన ఇమేజ్‌లను టివీ అంపైకి అందచేస్తారు. గతంలో హాక్ ఐ ఆపరేటర్లు, థర్డ్ అంపైర్ మధ్య మధ్యవర్తిగా వ్యవహరించిన టివీ బ్రాడ్‌కాస్ట్ డైరక్టర్ రోల్ కొత్త సిస్థమ్‌లో అవసరం లేదు. అలాగే అంపైర్‌కి మరిన్ని ఆప్షన్లు ఉంటాయి. టివీ అంపైర్ ఇప్పుడు మునుపటి కంటే స్లిట్ స్క్రీన్ ఇమేజ్‌లు సహా మరిన్నొ విజువల్స్‌కు యాక్సెస్ పొందుతాడు. బౌండరీ రోప్‌పై ఉన్న ఫిల్డర్ మిడ్ ఎయిర్‌లో ఓవర్ హెడ్ క్యాచ్ అందుకోవడం వంటి విజువల్స్ గతంలో పొందడం కష్టంగా ఉండేది. అయితే క్యాచ్ సమయంలో ఫిల్డర్ పాదాలు, చేతుల స్లిట్ స్క్రీన్ వ్యూస్, సింక్రనైజ్డ్ వీడియో పుటేజ్‌తో, బౌండరీ క్యాచ్‌లకు సంబంధించిన నిర్ణయాలు మరింత కచ్చితమైనవిగా, వేగంగా మారనున్నాయి. అదేవిధంగా ఓవర్ త్రో ద్వారా ఫోర్ వచ్చినప్పుడు త్రో సమయంలో బ్యాటర్‌లు క్రాస్ అవుతున్నారో లేదో స్లిట్ స్క్రీన్ డిస్‌ప్లే చేస్తుంది. ఆ నిర్థిష్ట సమయంలో మూమెంట్‌లో క్యాప్చర్ చేసిన సింక్రనైజ్డ్ వీడియో, ఇమేజ్‌లతో హాక్ ఐ ఆపరేటర్లు టివీ అంపైర్‌కు స్పష్టమైన చిత్రాలను అందించగలరు. గత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల్లో ఇటువంటి అవకాశం ఉండేది కాదు. ?ఇండియన్ ప్రీమియర్ లీగ్-2023 వరకు, హాక్ ఐ కెమెరాలు బాల్ ట్రాకింగ్, అల్ట్రా ఎడ్జ్ కోసం మాత్రమే ఉపయోగించారు. ఇటీవల ఎంపిక చేసిన అంపైర్లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు రెండు రోఉల వర్క్‌షాప్‌ను నిర్వహించింది. వారిలో దాదాపు 15 మంది భారత్, విదేశీ అంపైర్లు ఐపీఎల్-2024లో స్మార్ట్ రీప్లే సిస్టమ్‌తో పని చేస్తారు. ది హండ్రెడ్ కాంపిటేషన్‌లో ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డ్ ఇదే విధమన రిఫరల్ సిస్టమ్‌ని టెస్ట్ చేసింది.


## కొత్త యాంథమ్‌ను విడుదల చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్

### ఐపిఎల్‌లో వివిధ జట్లతో నాలుగు సార్లు ఢీ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి మరి కొద్ది గంటల ముందు మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) కొత్త ఆంథెమ్‌ను విడుదల చేసింది. 'సన్ రైజర్ మేము బ్రో..పక్కా ఇంకో రేంజ్ బ్రో..' అంటూ సాగే ఈ పాట మాస్ బీట్‌తో ఆరెంజ్ ఆర్మీ అభిమానులను అలరిస్తోంది. సన్ రైజర్స్ హెదరాబాద్ బుధవారం దీన్ని విడుదల చేసింది. క్యాచీ లిరిక్స్‌తో పాటు, మాస్ బీట్స్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి. ఈ వీడియోలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సారథి పాట్




కమిన్స్, ఎయిడెన్ మార్క్‌రమ్, భువనేశ్వర్ కుమార్, ట్రావిస్ హెచ్, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ వర్మ, ఉమ్రాన్ మాలిక్, రాహుల్ త్రిపాఠిలతో పాటు, ఇతర క్రికెటర్లు కనిపించారు. పాటల తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా హైదరాబాద్‌లోని చారిత్రాత్మక ప్రదేశాలైన చార్మినార్, మొజంజాహీ మార్కెట్, దుర్గం చెరువులను చూపించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17లో భాగంగా ఈ నెల 23న సన్ రైజర్స్ హైదరాబాద్ టైటిల్ వేట మొదలుపెట్టనుంది. ఫస్ట్ షెడ్యూల్ ఈ నెల 22 నుండి ఏప్రియల్ 7వ తేదీ వరకూ జరగనుండగా, సన్ రైజర్స్ హైదరాబాద్ నాలుగు సార్లు వివిధ జట్లతో పోటీ పడనుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ తొలి మ్యాచ్ ఈ నెల 23న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈడెన్ గార్డెన్ వేదికగా ఆడనుంది. ఆ తర్వాత ఈ నెల 27వ తేదీన సొంత గ్రౌండ్ ఉప్పల్‌లో ముంబై ఇండియన్స్‌తో రెండో మ్యాచ్ ఆడాల్సి ఉండగా, గుజరాత్ టైటాన్స్‌తో ఈ నెల 31వ తేదీన అహ్మదాబాద్‌లో మ్యాచ్ ఆడుతుంది. ఇక ఏప్రిల్ 5వ తేదీన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.



# గ్రాండ్‌గా ఐపిఎల్ ఓపెనింగ్

### ఏర్పాట్లలో తలమునకలై ఉన్న ఐపిఎల్‌బి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు (ఐపీఎల్) సంబంధించిన 17వ సీజను మరి కొన్ని గంటల వ్యవధిలో ప్రారంభం కానుండి. ఈ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు (ఐపీఎల్‌బి) సన్నాహాలు చేస్తోంది. ప్రతీ ఏడాది కంటే ఈ సీజన్‌ను మరింత ఘనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయడంలో తలమునకలై ఉంది. అందు కోసం సీజన్ ప్రారంభం రోజు ఈ నెల 22వ తేదీన చెన్నై చిదంబరం స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సిర్మనీ నిర్వహించనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంటే మార్చి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈ వెంట్ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌లో భారీ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అలాగే ఈ ఐపీఎల్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సింగర్, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ పాల్గొననున్నారు. ఇక వీరితో పాటు, బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ జాకీ ఫ్రాఫ్ కూడా ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేయనున్నారు. ప్రోగ్రామ్‌లో సింగర్ సోనూ నిగమ్ ముందుగా ఆట పాటలతో ప్రేక్షలను అలరించనున్నారు. తదుపరి సింగర్ రెహమాన్ గ్రూప్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఉంటుంది. ఇక చివరి 30 నిముషాల్లో బాలీవుడ్ హీరోలు అక్షయ్, టైగర్ కలసి సూపర్ హిట్ పాటలకు డ్యాన్స్ వేయనున్నారు. చివర్లో రెహమాన్, సోనూ వీరితో కలిసి స్టేజీపై స్టెప్పులేయనున్నారు. కాగా అసలే హై వోల్టేజ్‌గా భావిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య మ్యాచ్, మామూలుగానే చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మ్యాచ్‌కు ఫ్యాన్స్ ఫీవర్ ఎక్కువ. అందులో సోనూ నిగమ్, రెహమాన్, అక్షయ్ కుమార్, టైగర్ ఫెర్ఫార్మెన్స్ అంటే సీజన్‌కు ఈవెంట్‌కు ప్రత్యేకం కానుట్టే అవుతుంది. ఈవెంట్ అనంతరం సిఎస్‌కెకు, ఆర్సీబీకి మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. అయితే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు తొలుత 21 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసింది. రెండో విడత షెడ్యూల్ త్వరలోనే విడుదల చేయనుంది.

### ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై

## శ్రీలంక క్రికెటర్ హసరంగపై వేటు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** టెస్టు క్రికెట్ మ్యాచ్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి మళ్లీ దాన్ని వెనక్కి తీసుకున్న శ్రీలంక లెగ్ స్పిన్నర్, స్టార్ ఆల్ రౌండర్ వానిందు హసరంగపై వేటు పడింది. బంగ్లాదేశ్‌తో రాబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో పాల్గొనకుండా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సస్పెండ్ చేసింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను ఐసీసీ సీరియర్‌గా తీసుకుంది. రెండు రోజుల క్రితం బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై హసరంగ అసహనం వ్యక్తం చేశారు. అలాగే అంపైర్ చేతిలో ఉన్న తన క్యాప్‌ను బలంగా లాక్కొని వెళ్లిపోయాడు. దీనిపై జరిపిన విచారణలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నియమ, నిబంధనలను ఉల్లంఘించినట్లు ఐసీసీ నిర్థారణ చేసిన తదుపరి అతన్ని రెండు మ్యాచ్‌ల్లో ఆడకుండా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా సుదీర్ఘ



ఫార్మాట్‌లో ఆతిథ్య బ్యాటర్‌లను ఇబ్బంది పెట్టడానికి అనుభవజ్ఞుడైన హసరంగ పై వేటు పడటం శ్రీలంక జట్టుకు ఇబ్బందిగా మారింది. కాగా ఇటీవల టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన వనిందు హసరంగ తమ జట్టు సూచన మేరకు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అనంతరం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పాల్గొన్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో అంపైర్ వివాదం చోటు చేసుకోవడంతో వేటుకు గురికావాల్సి వచ్చింది.

# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ ర్యాలీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** దాదాపు రెండువారాల్లో 10 గ్రాముల పసిడి ధరలు రూ.2వేల వరకు పెరిగాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 70వేల మార్క్ దిశగా పరిగెడుతోంది. బుధవారం బులియన్ మార్కెట్ తాజా ధరల ప్రకారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.65,795 వద్ద ఆల్ టైమ్ గరిష్టం వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. మార్చిలో బంగారం కొత్త శిఖరాలను తాకడం ఇది నాలుగోసారి కావడం విశేషం. బుధవారం ఢిల్లీ, ముంబై, లక్నో, జైపూర్, కోల్‌కతా సహా అన్ని నగరాల్లో బంగారం సరికొత్త ఆల్-టైమ్ గరిష్టమైన రూ.66వేల మార్కుకు సమీపించింది. ఇదే క్రమంలో వెండి ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. కేజీ ధర దాదాపుగా రూ.80 వేల మార్కును అధిగమించడం కొనుగోలుదారులకు నిరాశకు గురిచేస్తోంది. బంగారం ధర పెరుగుదల వెనుక మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని కేడియా కమోడిటీస్ పేర్కొన్నారు. ఆయన అంచనాల ప్రకారం, ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఆర్థిక మాంద్యం గోల్డ్ రేట్ల పెరుగుదలకు అతిపెద్ద కారణంగా ఉంది. దీనికి తోడు పెళ్లిళ్ల సీజన్, షాపింగ్ సమయంలోనూ ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు తమ పసిడి నిల్వలను పెంచుకోవడం డిమాండ్ పెరుగుదలకు తద్వారా రేట్ల పెంపుకు కారణంగా నిలిచినట్లు కేడియా అభిప్రాయ పడ్డారు. ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ ప్రకారం, బుధవారం కొత్త ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకుంది. ఈ నెలలో బంగారం కొత్త శిఖరాన్ని తాకడం ఇది నాలుగో సారి. దీనికి ముందు మార్చి 11న కొత్త ఆల్‌టైమ్ గరిష్టస్థాయిని నమోదు చేసింది. అయితే అందరిచూపులు ప్రస్తుతం ఫెడ్‌వడ్డీరేట్ల ప్రకటనవైపు ఉన్నందున రేట్లు తగ్గే అవకాశాలు కూడా ఉన్నట్లు నిపుణులు అభిప్రాయం.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల నుంచి బుధవారం కోలుకున్నాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ స్వల్ప లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో ఏకంగా 700 పాయింట్ల మేర పెరిగింది. మరోవైపు వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనున్న క్రమంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఫెడ్ నిర్ణయాలు గురువారం మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉదయం 72,036.86 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,674.42-72,402.67 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి 89.64 పాయింట్లు లాభపడి 72,101.69 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 21.65 పాయింట్లు పెరిగి 21,839.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.17గా ఉంది. మారుతి సుజుకి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.




టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 86.79 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,156 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## తప్పుడు ధ్రువీకరణలున్న 21 లక్షల సిమ్‌కార్డులు రద్దు!


**ముంబై, మార్చి 20:** దేశ వ్యాప్తంగా తప్పుడు ప్రూఫ్‌ల ఆధారంగా సుమారు 21 లక్షల సిమ్ కార్డులు జారీ అయినట్లు తమ విశ్లేషణలో తేలిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ తెలిపింది. ఈ మేరకు ఎయిర్‌టెల్, ఎంటిఎన్ఎల్, బిఎస్ఎన్ఎల్, జియో, వొడాఫోన్ సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. కొన్ని అను మానాస్పద నంబర్ల జాబితాను విడుదల చేసి వాటి పత్రాలను తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు చెబుతోంది. ఒకవేళ అవి బోగస్ ప్రూఫ్‌లని తేలితే సిమ్‌లను రద్దు చేయాలని పేర్కొంది. సంచార్ సాతీ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 114 కోట్ల మొబైల్ కనెక్షన్లను డివోటికి చెందిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ విభాగం విశ్లేషించింది. వీటిల్లో 21 లక్షల సిమ్‌కార్డులను యాక్టివేట్ చేసుకోవడానికి తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించినట్లు గుర్తించింది. వీటిలో చాలా సిమ్ కార్డులను సైబర్‌నేరాలకు వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఇవి నిరూపితమైతే ఆ సిమ్‌కార్డును రద్దు చేయడంతో పాటు దానిని వినియోగించిన ఫోన్‌ను కూడా పనిచేయకుండా చేస్తామని ఏఐ అండ్ డిఐయూ డైరెక్టర్ జనరల్ ముఖేశ్ మంగళ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1.92 కోట్ల మంది తొమ్మిది సిమ్ కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకొన్నారు. వీరిలో చాలా మంది సర్వీసు ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో చాలా తప్పులున్నాయి. ప్రజలకు తెలియకుండా వారిపేరిట తీసుకొనే సిమ్‌కార్డులను గుర్తించి వాటిని రద్దు చేయించడానికి సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



ఈ నంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు డివోటి ఇప్పటికే సర్వీసు ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తిచేసే క్రమంలో భారీ సంఖ్యలో సిమ్‌కార్డులు డిస్‌కనెక్ట్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఈ మొత్తం ఆపరేషన్‌లో ఏఐ అండ్ డిఐయూ సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఇప్పటివరకు 1.8 లక్షల మొబైల్ హ్యాండ్‌సెట్లను పనిచేయకుండా చేశామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు డిజిపి శంకర్ జివాల్ మాట్లాడుతూ 90శాతం సైబర్ నేరాలకు తప్పుడు సిమ్ కార్డులనే వాడుతున్నట్లు పేర్కొన్నారు.

## భారతీ హెక్సాకామ్ ఐపిఒ

**ముంబై, మార్చి 20:** భారతీ హెక్సాకామ్ కంపెనీ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ యూనిట్. ఐపిఒ ద్వారా నిధులను సేకరించేందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి తాజాగా అనుమతి పొందడంతో పెట్టుబడిదారుల్లో కోలాహలం నెలకొంది. ఐపిఒలో కొత్త ఈక్విటీ షేర్ల ఇష్యూ ఉండదు. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో కొనసాగనుంది. ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ కింద 10 కోట్ల షేర్లను టెలికం కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ విక్రయించనుంది. భారతీ హెక్సాకామ్ జనవరిలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ఐపిఒ కోసం పత్రాలను దాఖలు చేసింది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్‌లోని వినియోగదారులకు ఎయిర్‌టెల్ బ్రాండ్ కింద వినియోగదారు మొబైల్ సేవలు, ఫిక్స్‌డ్ లైన్ టెలిఫోన్ అండ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.549.2 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత యేడాదితో పోలిస్తే 67.2 శాతం తక్కువ. ఐపిఒకి ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, యాక్సిస్ కేపిటల్, బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




## అనిల్ అంబానీ రుణాల రీపేమెంట్ ..షేర్ల ర్యాలీ

**ముంబై, మార్చి 20:** అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీసిన అనిల్ అంబానీకి ప్రస్తుతం మంచి రోజులు వస్తున్నాయి. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లు తిరిగి పుంజుకున్నాయి. బుధవారం కంపెనీషేర్లు 5శాతం పెరిగి రూ.23.83 స్థాయికి చేరు కున్నాయి. గడచిన 5 రోజుల్లో కంపెనీ షేర్లు ఏకంగా 20శాతానికిపైగా పెరుగుదలను నమోదు చేశాయి. దీనికి కారణం రిలయన్స్ పవర్ గత వారం ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డిబిఎస్ బ్యాంక్‌లకు చెల్లించాల్సిన రుణాన్ని సెటిల్ చేశారు. ఇక కంపెనీ పుస్తకాల ప్రకారం ఇక చెల్లించాల్సింది కేవలం ఐడిబిఐ బ్యాంకు నుంచి తీసుకున్న వర్కింగ్ కేపిటల్ లోన్ మాత్రమేనని, ఈ యేడాది చివరి నాటికి కంపెనీ పూర్తిగా రుణ విముక్తిని పొందాలను కుంటున్నట్లు తెలుస్తోంది. పవర్ షేర్లు గత 4 యేళ్లలో విపరీతమైన పెరుగుదలను చూశాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లు దాదాపు 2000శాతం మేర పెరిగాయి. రిలయన్స్ పవర్ షేర్లు మార్చి 27, 2020న కేవలం 1.13 రేటు వద్ద ట్రేడయ్యాయి. అనిల్ అంబానీకి చెందిన కంపెనీ షేర్లు బుధవారం రూ.23.83కి చేరుకున్నాయి. గత యేడాది కాలంలో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 130శాతం పెరిగాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట స్థాయి ధర రూ.33.10 వద్ద ఉండగా, యేడాది కనిష్ట స్థాయి ధర రూ.9.05గా ఉంది. రిలయన్స్ పవర్ మాతృసంస్థ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా జెసి పవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన రూ.2,100 కోట్ల బకాయిలను చెల్లించేందుకు సిద్ధమవుతోంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు కూడా బుధవారం 2శాతం పెరిగి రూ.248.10కి చేరాయి. గత 4 యేళ్ల కాలంలో రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు దాదాపు 2,550శాతం పెరిగాయి. మార్చి 27, 2020న కంపెనీ షేర్లు రూ.9.20 వద్ద ఉండగా, బుధవారం ఇంట్రాడేలో ఒక్కో షేరు ధర రూ.248.10కి చేరుకుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు యేడాది గరిష్టస్థాయి 264 రూపాయల వద్ద ఉంది.



## జెఎస్‌డబ్ల్యూ-ఎంజి మోటార్స్ జాయింట్ వెంచర్ షురూ

**ముంబై, మార్చి 20:** జెఎస్‌డబ్ల్యూ గ్రూప్-ఎంజి మోటార్స్ మధ్య ఏర్పడినటువంటి జాయింట్ వెంచర్ 2030 నాటికి భారతదేశంలో 10 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుందని జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ బుధవారం తెలిపారు. ఈ వెంచర్ ప్రీమియం ప్యాసింజర్ వాహన విభాగంలోకి ప్రవేశించాలని చూస్తుందని కంపెనీలు సంయుక్త ప్రకటనలో తెలిపాయి. ప్రస్తుతం ఎంజి మోటార్స్ రెండు ఎలక్ట్రిక్ కార్లను విక్రయిస్తుంది. అవి కామెంట్ ఈవీ, మరో ఎస్‌యువి మోడల్ జెడ్ఎస్ ఈవీ. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వారసుడు పార్థ్ జిందాల్ మాట్లాడుతూ దశాబ్దం చివరి నాటికి కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో 33శాతం దృష్టి పెట్టిందని చెప్పారు. భారత్ చమురు దిగుమతి చేసుకునే దేశం, దీంతో అధిక కరెంట్ ఖాతాలోటు ఉంది. దేశం నిజమైన ఆత్మనిర్భర్‌గా మారడానికి ఎలక్ట్రిక్‌వాహనాలకు మారడం ఉత్తమమైన మార్గం అని అన్నారు. రాబోయే 10సంవత్సరాలలో ప్రభుత్వ మద్దతుతో భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భారీగా వృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త ఎలక్ట్రిక్ వాహనాల పాలసీకి ఆమోదం తెలపడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి దిగ్గజ ఎలక్ట్రిక్ వాహనాలు తమ పెట్టుబడులను భారత్‌లో పెట్టడానికి ముందుకు వస్తాయని పేర్కొన్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.